హైదరాబాద్
12-10-2024 శనివారం సంపుటి: 30
సంచిక: 255 పేజీలు: 10+4 వెల: 6.50
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com
WWW.VAARTHA.COM
fb.com/vaartha



**శుభాకాంక్షలు**

విజయదశమి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా. గిరీశ్ కుమార్ సంఘీ
'వార్త' ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు** పండుగ సందర్భంగా శనివారం 'వార్త' కార్యాలయానికి సెలవు. ఆదివారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 14వ తేదీ సోమవారం

## ఇక ఇంటింటికి సమగ్ర కుటుంబ సర్వే



■ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన ■ 60 రోజుల్లో పూర్తికి కసరత్తు ■ ప్లానింగ్ శాఖ ద్వారా నిర్వహణ ■ ఉత్తర్వులిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని ఇంటింటికి వెళ్లి పూర్తి సమాచారాన్ని సేకరించనున్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల గణనపై సమగ్రంగా సర్వే నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జారీ చేశారు. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ఈ సమగ్ర ఇంటింటి సర్వే బాధ్యతలను చేపట్టనుంది. 60 రోజుల్లో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సర్వే నిర్వహించి వివరాలను సమర్పించాలని ఉత్తర్వులో స్పష్టంచేశారు. ఇందుకు సంబంధించిన జీవో ఎంఎస్ నంబర్ 18ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జారీ చేశారు. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ శాసన సభలో తీసుకున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు. రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి సర్వేను నిర్వహించాలని .. ఆ సర్వేలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణనకి సంబంధించిన పూర్తి వివరాలను సేకరించాలని రాష్ట్ర మంత్రివర్గం ఫిబ్రవరి 4న జరిగిన మంత్రిమండలిలో నిర్ణయించినట్టు తెలిపారు. రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధితోపాటు రాజకీయాల్లో మెరుగైన అవకాశాలను బీసీ,ఎస్సీ, ఎస్టీలకి కల్పించాలనే ఉద్దేశంతో ఈ సమగ్ర ఇంటింటి >>2

# పేదలకు నాణ్యమైన విద్య



శుక్రవారం కొందుర్గు బహిరంగ సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

● వారికి అంతర్జాతీయ స్థాయి చదువులు చెప్పాలన్నదే లక్ష్యం ●కుల, మత భేదాలు లేని సమాజ నిర్మాణానికే 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్' స్కూళ్లు ●28 నియోజకవర్గాల్లో, ఒక్కొక్కటి రూ.150 కోట్లతో నిర్మాణం ● పెద్ద సంఖ్యలో టీచర్ పోస్టుల భర్తీ ● కొందుర్గులో స్కూలు నిర్మాణానికి భూమి పూజ చేసిన సిఎం రేవంత్

**షాద్‌నగర్, అక్టోబరు 11, ప్రభాతవార్త :** తెలంగాణలో నిర్వీర్యమైన విద్యారంగాన్ని ప్రక్షాళన గావించి.. పునర్మిర్మాణం చేపట్టి పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతోనే సమీకృత గురుకులాల నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, కుల, మత బేధాలు లేకుండా అందరు కలిసి మెలిసి చదువుకుంటూ నవసమాజ నిర్మాణానికి నాంది పలకాలనే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయబోతున్నామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు, పార్టీ శ్రేణులను ఉద్దేశించి సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 28 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని, ఒక్కో పాఠశాలకు సుమారు 150 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయనిఅన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో విద్యారంగానికి చేసింది ఏమీ లేదని విమర్శించారు. నిర్వీర్యమైన విద్యారంగంపై విశ్వాసం పెంచేందుకు, కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు 10,006పోస్టులు డిఎస్సీ ద్వారా ఇచ్చామని చెప్పారు. 34 వేల మంది ఉపాధ్యాయుల బదలీలతోపాటు 21 వేల మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇచ్చి వారి విశ్వాసాన్ని >>7

## నేడే 'ఇందిరమ్మ కమిటీ'లు ఏర్పాటు

చైర్మన్‌గా గ్రామాల్లో సర్పంచ్, మునిసిపాలిటీల్లో కౌన్సిలర్

ఒక్కో కమిటీలో ఏడుగురు సభ్యులు

లబ్దిదారుల ఎంపికలో వాళ్లే కీలకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు11:** తెలంగాణ సర్కార్ మరో ఎన్నికల హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోంది. కాంగ్రెస్ ఎన్నికల ఆరు గ్యారంటీల హామీల్లో ప్రధానమైనది ఇందిరమ్మ ఇళ్లు. పేదలకు ఇందిరమ్మ ఇళ్ల కటాయింపులపై సిఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుపై తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం జీవో జారీ చేసింది. పంచాయతీ,మున్సిపల్ వార్డు స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో సర్పంచి లేదా ప్రత్యేక అధికారి ఛైర్‌పర్సన్‌గా ఉండగా, కౌన్సిలర్ లేదా కార్పొరేటర్ ఛైర్‌పర్సన్‌గా మున్సిపాలిటీ స్థాయిలో కమిటీని ఏర్పాటు చేయనున్నారు. పంచాయతీ కార్యదర్శిలేదా వార్డు ఆఫీసర్ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ కన్వీనర్‌గా >>2

## జిఎస్‌టి స్కాం: ఇసిఐఆర్ నమోదు

నిందితుడిగా మాజీ సిఎస్ సోమేష్ కుమార్ 6లో

# కొండా సురేఖ పదవి భద్రం..



ఆమెను కేబినెట్ నుంచి తప్పించడం లేదన్న పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

త్వరలో బిఆర్ఎస్ నుంచి మరిన్ని చేరికలు

మజ్లీస్‌తో సంబంధం వేరు, శాంతి భద్రతలు వేరు

మీడియాతో చిట్‌చాట్‌లో పిసిసి చీఫ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు11:** మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తప్పిస్తారని ప్రత్యర్థులు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పష్టంచేశారు. మంత్రి సురేఖ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నారని ఆ రోజు ఆ ఇష్యూ ముగిసిందన్నారు. ఈ విషయంపై హైకమాండ్ కూడా ఎటువంటి వివరణ అడగలేదని వివరించారు. శుక్రవారం గాంధీ భవన్‌లో మీడియాతో ఆయన చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా పలు అంశాలను ప్రస్తావించారు. సురేఖ,సీతక్కలు బలమైన మహిళా నాయకులు అయినందువల్లే సోషల్ మీడియాతో టార్గెట్ చేస్తున్నారని పిపిసి చీఫ్ ఆరోపించారు. సోషల్ మీడియాను బిఆర్ఎస్ దుర్వినియోగం చేస్తోందని ధ్వజమెత్తారు. విపక్షంలో ఉన్నప్పుడు తాము తమ పార్టీ గొంతు మాత్రమే వినిపించామని వివరించారు. కానీ, బిఆర్ఎస్ మాత్రం ఫోటోలు మార్ఫింగ్ చేసి కొండా సురేఖపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఇలా పోస్ట్ చేసిన వారిపై కేసులు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు.


బీసీల విషయంలో పార్టీ సానుకూలంగానే ఉందన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీల పక్షాన మాట్లాడారని, అప్పుడే పార్టీ లైన్ తప్పారని అనడానికి వీలు లేదన్నారు. ఎఐఎంతో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి పొత్తులేదని, ఎంఐఎంతో కేవలం స్నేహం మాత్రమేనని, అయితే శాంతిభద్రతల అంశం వేరని, లా అండ్ ఆర్డర్ విషయంలో ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఫిరోజ్‌ఖాన్ వ్యవహారంలో చట్టప్రకారం చర్యలు తీసోకావాలని సిఎంను కోరామని, తప్పు మా వాళ్ల చేసినా, వేరే వాళ్ల చేసినా చట్టప్రకారమే చర్యలు ఉంటాయని వివరించారు. దసరా లోపు నామినేటెడ్ పోస్టులు ప్రకటిద్దామని అనుకున్నామని, అయితే హర్యానా, జమ్ము కశ్మీర్ ఎన్నికల వల్ల సాధ్యం కాలేదన్నారు. నెలలోపు పిసిసి కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోబోతున్నట్లు వెల్లడించారు. పూర్తి స్థాయిలో జిల్లా పర్యటన తర్వాతే పిసిసి కమిటీలు వేస్తామన్నారు. ఈనెల 15వ తేదీ రెండు జిల్లాలు,16వ తేదీ రెండు జిల్లాలు పర్యటన చేస్తానన్నారు.

బిజెపి,బిఆర్ఎస్ రెండు ఒకటేనని చెప్పడానికి లిక్కర్ కేసులో కవితకు బెయిల్ రావడమేనని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. అదే కేసులో అరెస్ట్ అయిన మనీష్ సిసోడియాకు బెయిల్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. బిఆర్ఎస్,బిజెపి మధ్య లోపాయికారి ఒప్పందం ఉండడంతోనే ఇరువురుకలిసి తమకాంగ్రెస్ పార్టీని >>2

## ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు11:** రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. హైకోర్టు విశ్రాంత జడ్జి జస్టిస్ షమీమ్ అక్తర్‌ను కమిషన్ ఛైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా ఎస్సీ కులాల వర్గీకరణ అమలుకు నియమించిన ఏకసభ్య కమిషన్ 60 రోజుల్లోనే నివేదిక ఇవ్వాలని,ఆ తర్వాతే ఉద్యోగ నియామకాలకు సంబంధించి కొత్త నోటిఫికేషన్లు వేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం ఎకసభ్య కమిషన్‌ను నియ >>2




## జపాన్ సంస్థ 'హిడాంక్యో'కు నోబెల్ 'శాంతి'

**స్టాక్‌హోం, అక్టోబరు 11:** ప్రపంచ ప్రఖ్యాత నోబెల్ శాంతి బహుమతి-2024 జపాన్‌కు చెందిన నిహాన్ హిడాంక్యో సంస్థకు దక్కింది. ఆ దేశంలోని హిరోషిమా, నాగసాకిల్లో అణుదాడి నుంచి బయటపడిన బాధితుల పక్షాన ఈ సంస్థ పోరాడుతోంది. ప్రపంచాన్ని అణ్వాయుధ రహితంగామార్చేందుకు కృషిచేస్తుండడంతోపాటు బాధితులజీవితగాథల్ని >>2




## నవంబరు 17, 18న గ్రూప్-3 పరీక్షలు

**షెడ్యూల్ ప్రకటించిన టిజిపిఎస్సీ**

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని గ్రూప్-3 పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం గ్రూప్-3 నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రూప్-3 పరీక్షల తేదీలను ఇప్పటికే ప్రకటించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిజిపిఎస్సీ) పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసింది. నవంబర్ 17న పేపర్-1, పేపర్-2 పరీక్షలను నిర్వహించనుండగా.. పేపర్-3ని నవంబర్ 18న నిర్వహించనున్నట్టు ప్రకటించింది. ఇందుకు సంబంధించిన హాల్ టికెట్లను అభ్యర్థులు పరీక్షలకు వారం రోజుల ముందు నుంచే డౌన్‌లోడ్ చేసుకోవడానికి >>2

## తుమ్మడిహట్టికి దిగువన రబ్బర్ డ్యామ్!

మేడిగడ్డకు ప్రత్యామ్నాయం!

వార్ధానది బరాజ్‌పై సర్కార్ సమాలోచనలు

**హైదరాబాద్, అక్టోబరు 11,ప్రభాతవార్త:** మేడిగడ్డ శాశ్వత మరమ్మతులపై నెలకొన్న అనిశ్చితిని అధిగమించేందుకు తెలంగాణ ప్రభుత్వం గోదావరి ఉపనది వార్ధాపై బరాజ్, తుమ్మడిహట్టికి దిగువన ప్రాణహితపై రబ్బర్ డ్యామ్ వంటి ప్రత్యామ్నుయ ఏర్పాటు చేయడానికి కసరత్తు ప్రారంభించింది. వార్ధాపై నిర్మించే బరాజ్, తుమ్మడిహట్టి దిగువన నిర్మించనున్న రబ్బర్ డామ్ నుంచి నీటిని గ్రావిటి ద్వారా తలించేందుకు సుందిళ్ళ బరాజ్ నుంచి >>2





శుక్రవారం వియెటియాన్‌లో లావోస్ ప్రధాని సొనెక్స్ సిఫాన్‌డోన్‌తో భేటీ అయిన ప్రధాని మోడీ

# సురేఖ పదవి భద్రం..

>> దెబ్బతీసే లక్ష్యంగా పని చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌పై ప్రేమతోనే పలువురు బిఆర్‌ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని పిసిసి అధ్యక్షుడు తెలిపారు. త్వరలో మరికొన్ని చేరికలు ఉంటాయని ప్రకటించారు. కొన్ని చోట్ల కొంత ఇబ్బంది ఎదురవుతోందని అందుకే ఇప్పటి వరకు చేరికలకు బ్రేక్ వేశామన్నారు. భావితరాల భవిష్యత్ కోసమే హైడ్రా, మూసీ అభివృద్ధి అని మహేశ్‌కుమార్‌గౌడ్ స్పష్టంచేశారు. మూసీ అభి వృద్ధికి లక్షా50వేల కోట్లు ఖర్చవుతాయని తామె క్కడా చెప్పలేదన్నారు. భవిష్యత్తు తరాల కోసం హైదరాబాద్ తీర్చి దిద్దాలా వద్దా బిఆర్‌ఎస్ బిజెపి నేతలు చెప్పాలన్నారు. హైడ్రా టార్గెట్ పేదలు ప్రజలు కాదు, ప్రభుత్వ భూములను అక్రమించిన బడా బాబులే టార్గెట్ అని వివరించారు. కేంద్ర మంత్రి హోదాలో ఉండి కిషన్‌రెడ్డి బాధ్యత రహితంగా మాట్లాడటం కరెక్ట్ కాదని ఆయన వ్యాఖ్యానించారు. వాయినాడ్ లాంటి పరిస్థితి మనకు కాకూడదనే అనుకోని సంఘటన జరిగితే... ఎవ్వరు ఇబ్బంది పడొద్దనే మూసీ నిర్ణయమన్నారు.



శుక్రవారం కుందుర్గులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన స్థానిక విద్యార్థులు

# 'ఇందిరమ్మ కమిటీ'లు ఏర్పాటు

>> ఉంటారని జీవోలో ప్రభుత్వం పేర్కొంది. ఇద్దరు ఎస్‌హెచ్‌జీ గ్రూప్ సభ్యులు, ముగ్గురు స్థానికులు కమిటీలో సభ్యులుగా ఉంటారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ కొనసాగ నున్న ఈ కమిటీలు... లబ్దిదారులకు అవగాహన కల్పిస్తాయి. అనుమానాలు నివృత్తి చేస్తారు. శనివారం సాయంత్రంలోగా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ అయ్యాయి. కమిటీల కోసం పేర్లు పంపాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ప్రభుత్వం ఆదేశించింది. ఒక్కో కమిటీలో ఏడుగురు సభ్యులు ఉంటారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో వాళ్లే కీలకంకానున్నారు. స్వయం సహాయక సంఘా లకు చెందిన ఇద్దరు మహిళలు, ముగ్గురు పురుషులు సభ్యులుగా ఉంటారు. ఆ ముగ్గురిలో బిసి సామాజిక వర్గానికి చెందిన వారు ఒకరు. ఎస్సీ లేదా ఎస్టీ సామాజికవర్గానికి చెందిన వారు ఒకరు తప్పక సభ్యులుగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. ఈ కమిటీకి పంచాయతీ కార్యదర్శి కన్వీనర్‌గా ఉంటారు.

మున్సిపాలిటీల్లో వార్డుల, డివిజన్లవారీగా కమిటీలు ఉండనున్నాయి. స్వయం సహాయక సంఘాలకు చెందిన ఇద్దరు మహిళలు, ముగ్గురు పురుషులు సభ్యులుగా ఉంటారు. ఈ ముగ్గురిలో బిసి సామా జిక వర్గానికి చెందిన వారు ఒకరు, ఎస్సీ లేదా ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వారు ఒకరు తప్పక సభ్యులుగా ఉండాలని ప్రభుత్వం సూచిం చింది. వార్డు ఆఫీసర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఈ కమిటీలు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేస్తుందని ప్రభుత్వం తెలిపింది. సామాజిక తనిఖీలుచేసే అధికారం కూడా ఈ కమిటీలకు ఉంటుంది.

# తుమ్మడిహట్టికి దిగువన రబ్బర్ డ్యామ్!

>> తరలించి అక్కడ నుంచి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు పంపింగ్ చేయాలనే సంకల్పంతో ప్రతిపాదనలు చేస్తున్నది. ప్రాణహిత చేవెళ్ల ఎత్తిపోతల పథకంలో 2014 పూర్వం కాంగ్రెస్ ప్రభుత్వం 639 కోట్ల రూపాయలతో నాలుగు ప్యాకేజిలలో 71 కిమి నిడివితో మైలారం వరకు కాలువ నిర్మాణపనులు చేపట్టారు. మైలారం వద్ద చిన్న లిఫ్ట్‌ఏర్పాటు ఎల్లంపల్లికి నీరు ఎత్తి పోసే అవకాశం ఉంది. దీనివల్ల విద్యుత్ భారం కూడా తక్కువ అతుంది. నాలుగు ప్యాకేజిలలో సుమారు 30కి.మి నిడివితో కాలువలు తవ్వారు. 2014 తరువాత తెలంగాణలో అధికారంలోకి వచ్చిన బిఆర్‌ఎస్ పార్టీ ప్రాణహిత-చేవెళ్ల పథకం అర్ధాంత రంగా నిలిపివేసింది. ప్రాణహితపై తుమ్మిడిహట్టి వద్దకట్టే బ్యారేజి ఎత్తు 148 మీటర్లకు కుదించ డంతో దానికి ప్రత్యామ్నయంగా ప్రస్తుతం రబ్బర్ డ్యామ్‌ను తెరపైకి తెచ్చారు. మేడిగడ్డ బరాజ్ కుంగిపోవడంతో ఎన్‌డిఎస్‌ఎ అధికారులు దాని పునరుద్ధరణపై మధ్యంతర నివేదిక ఇస్తూ కాళే శ్వరం ప్రాజెక్టులో అంతర్భా గమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బరాజ్ గేట్లు ఎత్తిపెట్టి గోదావరి ప్రవాహం దిగువకు వెళ్లేలా తెరిచి ఉంచాలని పేర్కొంది. శాశ్వత పునరుద్ధరణ పనులు నిర్వహించే వరకు నీళ్లను నిల్వ చేయరాదని ఎన్‌డిఎస్‌ఎ అధికారులు సూచించారు. బరేజ్‌లో ప్రస్తుతం నీళ్ళులేవు. అంతేకాదు ఎన్‌డిఎస్‌ఎ సూచించిన విధంగా జియోటెక్నికల్ ఫిజికల్ టెస్ట్‌లు, ఎలక్ట్రో ట్ రెస్టివిటి టెస్ట్‌లు కూడా చేశారు. గోదావరి వరద ఉధృతి కారణంగా కొన్ని పరీక్షలు నిర్వహించలేదు,. ప్రభుత్వం ఎన్‌డిఎస్‌ఎ సూచిం చిన పరీక్షలు నిర్వహించాకే వాటి ఫలితాలను బట్టి పూర్తి నివేదిక ఇచ్చే అవకాశం ఉంది. ఎన్‌డిఎస్‌ఎ అధికారులు మాత్రం పునరుద్ధరణకు సిఫార్సులు చేస్తూ తుది నివేదిక ఇవ్వడం జాప్యం చేస్తున్నది. దీనితో గోదావరి జలాలు ఉపయోగించుకోవడానికి ప్రత్యామ్నయ ఆలోచనలు చేస్తున్నారు.

# నల్లగొండ జిల్లాలో జాతీయ రహదారిపై లారీ దగ్ధం

## గంటల తరబడి నిలిచిపోయిన వాహనాలు

**నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి (చిట్యాల) :** నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ శివారులోని జాతీయ రహ దారిపై లోడుతో వెళ్తున్న సిమెంట్ లారీ ప్రమాద వశాత్తు జాతీయ రహదారిపై గల కల్వర్టును ఢీకొట్టి పల్టీ కొట్టడంతో డీజిల్ ట్యాంకుకు మంటలు అంటుకుని పూర్తిగా దగ్ధమైన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నార్కట్‌పల్లి వైపు నుండి చిట్యాల మీదుగా హైదరాబాద్ వైపుకు సిమెంట్ లోడుతో వెళ్తున్న లారీ శుక్రవారం ఉదయం చిట్యాల పట్టణ శివారులో జాతీయ రహదారిపై రైల్వే స్టేషన్‌కు వెళ్లే సర్కిల్ రోడ్డులోని కల్వర్టును ఢీకొట్టింది. దీంతో లారీ డీజిల్ ట్యాంకర్ కల్వర్టును ఢీకొట్టడంతో పగిలిపోయి ఒకసారిగా మంటలు అంటుకున్నాయి. దీంతో లారీ పూర్తిగా దగ్ధమైంది. కాగా సిమెంట్ లోడుతో వెళ్తున్న లారీ దగ్ధమైన ప్రమాద సంఘటనకు సమీపం లోనే గురువారం రాత్రి ఇసుక లోడుతో వెళ్తున్న మరోలారీ ప్రమాదవశాత్తు అదుపు తప్పి పల్టీ కొట్టింది. దీంతో ఈ పల్టీ కొట్టిన ఇసుకలోడు లారీ జాతీయ రహదారి ప్రక్కనే పడి ఉండ డంతో ఈ లారీని తప్పించబోయి సిమెంటు లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టి ప్రమాదానికి గురై దగ్ధమైనట్లు తెలు స్తోంది. కాగా ఈ వేర్వేరు ఘటనలో లారీల చోదకులు వెంటనే లారీల నుండి దిగిపోవడంతో ప్రాణపాయస్థితి నుండి బయటపడ్డారు.

**జాతీయ రహదారిపై నిలిచిన వాహనాలు**

జాతీయ రహదారిపై లారీ పల్టీ కొట్టి దగ్ధమైన ఓ లారీ జాతీయనిలిచిపోవడంతో రహదారిపై వాహ నాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. అంతే కాకుండా దసరా పండుగ సందర్భంగా హైదరా బాద్ నుండి విజయవాడ వైపుకు వెళ్లే వాహనాల సంఖ్య పెరిగిపోవడంతో కొద్దిసేపు వాహనాలు కిలోమీటర్ల మేర ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దీంతో వాహనాలను ఒకవైపు నుండి మళ్లిం చడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ఈ క్రమంలో వాహనాలు పూర్తిగా ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఇదే సమయంలో హైదరాబాద్ నుండి నల్గొండలో జరిగే ప్రభుత్వ కార్యక్ర మంలో పాల్గొనేందుకు వెళ్తున్న రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాన్వాయ్ కూడా ట్రాఫిక్‌లో నిలిచిపోయింది. దీంతో పోలీసులు వెంటనే వాహనాలను ఒకవైపుకే పంపించడంతో కొన్ని వాహనాలు ముందుకుసాగాయి. మధ్యాహ్నం వరకు ట్రాఫిక్ ఇబ్బందులను వాహనదారులు ఎదుర్కొన్నారు. జాతీయ రహదారిపై పడిపోయిన లారీలను పోలీసులు జెసిబిల సహాయంతో పక్కకు తొలగించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్గొండనుండి హైదరాబాద్‌కు తిరుగు ప్రయా ణంలో వెళ్తున్న సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఉండేందుకు గాను రహదారిపై ట్రాఫిక్‌ను సుమారుగా ఇరవై నిమిషాల పాటు నిలిపివేశారు. దీంతోరహదారిపై మరింత ట్రాఫిక్ నిలిచిపోయింది. అంతేకాకుండా రహదారిపై ట్రాఫిక్ పెరిగిపోవడంతో పలు వాహనాలు కదిలేసమయంలో ఒకదానితో మరొకటి పలు వాహనాలు ధ్వంసమయ్యాయి.

కాగా నార్కట్‌పల్లి సిఐ నాగరాజు, చిట్యాల ఎస్ఐ నకిరేకంటి ధర్మాతో పాటు నల్గొండ సిఐ రాజు, పలువురు ఎస్ఐలు పోలీసులు చిట్యాలకు చేరుకోని రహదారిపై నిలిచిన ట్రాఫిక్‌ను క్రమ బద్ధికరించారు. అనంతరం నల్గొండడిఎస్పీ శివరాంరెడ్డి చిట్యాలకు వచ్చి పరిస్థితిని సమీక్షిం చారు. కాగాజరిగిన సంఘటనపై ఏలాంటి ఫిర్యా దులు రాలేదని కేసులు నమోదు చేయలేదని చిట్యాల ఎస్ఐ నకిరేకంటి ధర్మా తెలిపారు.

# సమగ్ర కుటుంబ సర్వే

>> సర్వేను నిర్వహించాలని నిర్ణయించిందని పేర్కొంది. మంత్రి మండలి నిర్ణయం మేరకు రాష్ట్రంలోని బిసి, ఎస్సీ, ఎస్టీల కులగణను పూర్తి చేసి వారికి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో మెరుగైన పథకాలను అమలు చేయడంతోపాటు.. మంచి అవకాశాలను కల్పించాలని భావిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌ను ఇందుకు నోడల్ డిపార్ట్‌మెంట్‌గా నిర్ణయించినట్టు ప్రభుత్వం ఉత్తర్వులోపేర్కొంది. 60రోజుల్లో సమగ్ర ఇంటింటి సర్వేను నిర్వహించి నివేదికను సమర్పించాలని ఉత్తర్వులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు.

**కులగణన కోసం జీవో 18 జారీ చేయడం హర్షణీయం: జాజుల శ్రీనివాస్ గౌడ్**

తెలంగాణ రాష్ట్రంలో 60 రోజుల్లో సమగ్ర కులగణనను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నంబర్‌ని జారీ చేయడం పట్ల బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసిలకి ఇచ్చిన మాటకు కట్టుబడి 60 రోజుల్లోనే కులగణనను చేపట్టడానికి ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌ను ఎంచుకోవ డాన్ని శ్రీనివాస్ గౌడ్ స్వాగతిస్తున్నట్టు తెలిపారు. ఇది బిసిల పోరాట విజయంగా భావిస్తు న్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విన్నవించిన 24 గంటల్లోనే సమగ్ర కుల గణనకు జీవో విడుదల చేయడం పట్ల సిఎం రేవంత్ రెడ్డికి సమస్త బిసి సమాజం తరపున దన్యవాదాలు తెలుపుతున్నట్టు ప్రకటించారు.

జీవో జారీ చేయడం బిసిలకి దసరా పండుగ కానుకగా భావిస్తున్నట్టు చెప్పారు. ఇక కుల గణనపై రాజకీయ కుట్రలు చేయకుండా కుల గణనను సాఫీగా జరిగేలా అఖిలపక్ష రాజకీయ పార్టీలు, రాష్ట్రంలోని ప్రజా సంఘాలు, మేధావు లకు విజ్ఞప్తిచేస్తున్నామన్నారు.

# రాష్ట్ర ప్రజలకు సిఎం దసరా శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు11:** దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో దేశ వ్యాప్తంగా జరుపుకుంటారని తెలిపారు. దసరా రోజున కుటుంబంలోని సభ్యులందరూ ఒకేచోట చేరి సామూహికంగా సంబురాలు జరుపుకోవడం తెలంగాణ సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శ నంగా నిలుస్తుందన్నారు.

శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలాయ్ బలాయ్ తీసుకోవడం... పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకమని సిఎం గుర్తుచేశారు. తెలంగాణకు నిత్యవిజయాలుకలగాలని, ప్రజలం దరికీ సుఖసంతోషా లను ప్రసాదించాలని సిఎం దుర్గామాతను ప్రార్థించారు.

# అసెంబ్లీ స్పీకర్ దసరా శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, అక్టోబరు11:** రాష్ట్ర ప్రజలకు అసెంబ్లీ స్పీకర్ గడ్డంప్రసాద్‌కుమార్ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు దేవినవరా త్రు లను పవిత్రంగా నిర్వహించి 9 రూపాలలో కొలువైన అమ్మవారికి భక్తితో పూజలు చేసుకు న్నారని, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అనిపేర్కొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి దసరా పండుగను ఆనందంగా జరుపుకోవాలని స్పీకర్ ఆకాంక్షించారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 11/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 077228
2nd Prize Rs.7000/- 16687
3rd Prize Rs.3500/-
26524 37456 53760 58045 64226
75448 76656 85368 86469 97758
4th Prize Rs.200/-
0607 1293 1697 1953 2640
3159 6476 8206 9417 9826
5th Prize Rs.100/-
0454 1123 2140 2988 3399
5278 5616 7643 8943 9523
6th Prize Rs.50/-
0038 1526 3537 5400 7293 8864
0046 1578 3857 5414 7328 8937
0113 1640 3909 5450 7350 8941
0123 1649 4138 5759 7488 8988
0292 1655 4253 5815 7522 9116
0361 1929 4255 5896 7575 9159
0464 1997 4562 6030 7775 9195
0635 2018 4645 6143 8117 9212
0694 2120 4694 6336 8293 9562
0698 2144 4727 6544 8557 9600
0701 2145 4823 6600 8581 9636
0951 2328 4897 6865 8624 9648
1129 2448 5143 7052 8661 9699
1162 2485 5238 7068 8731 9829
1191 2837 5286 7185 8773 9968
1279 3093 5300 7193 8791
1453 3416 5351 7252 8799

SINGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 915257
2nd Prize Rs.7000/- 39189
3rd Prize Rs.3500/-
02783 23539 27688 37930 54420
54656 68649 83523 92238 97924
4th Prize Rs.200/-
2703 3114 3319 3618 4776
5074 6529 7187 8250 9713
5th Prize Rs.100/-
0432 0972 3898 5184 5531
8818 9238 9324 9732 9971
6th Prize Rs.50/-
0207 1405 3832 5320 7053 8410
0210 1479 4015 5367 7058 8659
0269 1632 4066 5451 7209 8692
0285 1769 4071 5635 7234 8793
0344 1865 4127 5718 7347 8795
0356 2179 4308 5765 7689 8807
0468 2361 4316 5779 7691 8915
0640 2408 4486 5907 7698 8948
0691 2813 4494 6131 7798 9017
0904 2885 4526 6254 7820 9336
0927 2995 4619 6478 7827 9474
0963 3289 4624 6597 8012 9543
1019 3424 4649 6622 8016 9562
1043 3614 4727 6675 8162 9575
1305 3645 4884 6765 8251 9947
1307 3767 4947 6862 8314
1357 3813 5003 7040 8320

KUIL SERIES Dr No:15
1st Prize Rs.100000/- 567581
2nd Prize Rs.7000/- 27598
3rd Prize Rs.3500/-
04617 15066 23516 29765 32713
47605 49289 49946 68264 78681
4th Prize Rs.200/-
0021 0704 2598 4757 4967
7735 9093 9383 9728 9745
5th Prize Rs.100/-
2331 3215 3498 4127 4555
6264 7359 8008 8206 9834
6th Prize Rs.50/-
0087 1791 3123 4864 7259 8795
0264 1818 3234 5077 7627 8857
0276 1969 3411 5494 7666 8879
0343 2128 3444 5651 7751 8965
0393 2165 3511 5687 7774 9091
0566 2400 3524 5740 7803 9145
0728 2416 3710 5782 7942 9443
0762 2434 4099 6035 7998 9451
0798 2467 4138 6057 8221 9519
0845 2501 4213 6063 8360 9631
0927 2547 4322 6081 8457 9646
1008 2567 4335 6166 8604 9668
1235 2701 4421 6326 8629 9685
1262 2934 4456 6345 8672 9793
1403 2940 4501 6675 8708 9846
1506 2960 4573 6818 8712
1770 3102 4799 7229 8756

ROSA SERIES Dr No:15
1st Prize Rs.100000/- 796345
2nd Prize Rs.7000/- 56691
3rd Prize Rs.3500/-
06910 20331 26364 28040 47736
64484 75830 86530 91294 91306
4th Prize Rs.200/-
0595 0922 1368 1451 2072
3149 3954 4955 5403 8202
5th Prize Rs.100/-
0042 0369 0472 2374 2582
4170 5114 5252 7460 9775
6th Prize Rs.50/-
0182 2231 3136 4755 6439 8566
0216 2233 3148 5006 6490 8689
0221 2267 3151 5137 6634 8718
0484 2273 3235 5211 6757 8728
0508 2300 3357 5224 6834 8870
0695 2304 3365 5285 6844 9045
0741 2309 3400 5346 6996 9082
0773 2389 3428 5361 7206 9138
0807 2647 3523 5487 7350 9179
0860 2716 3600 5500 7391 9381
1157 2759 3952 5648 7514 9523
1269 2770 3979 5783 7620 9639
1454 2814 4145 5798 7789 9758
1752 2821 4408 5966 7798 9888
1956 2911 4599 6033 7927 9997
1969 2953 4704 6157 8096
1975 3099 4707 6326 8295

DEAR SERIES Dr No:15
1st Prize Rs.100000/- 329989
2nd Prize Rs.7000/- 44951
3rd Prize Rs.3500/-
06437 13702 40055 45974 59199
62948 67136 70400 95813 96110
4th Prize Rs.200/-
0530 1577 2026 2474 2885
4032 5161 5574 5737 6879
5th Prize Rs.100/-
1032 2499 3589 4108 4247
4869 6834 7301 7445 8844
6th Prize Rs.50/-
0184 2014 4691 5780 7152 8590
0193 2171 4760 5808 7209 8640
0320 2210 4919 5925 7237 8802
0607 2295 4990 5946 7267 8839
0752 2427 5087 5999 7281 8888
0761 2644 5152 6083 7288 8911
0845 3061 5155 6137 7401 8923
0951 3213 5210 6165 7500 9193
0964 3285 5259 6387 7684 9231
1118 3549 5532 6449 7829 9269
1377 3621 5538 6482 7868 9506
1431 3989 5599 6525 8016 9585
1463 4219 5610 6582 8031 9678
1551 4253 5660 6894 8184 9693
1701 4459 5713 6895 8285 9780
1916 4539 5728 6904 8287
1957 4550 5746 7071 8465

THANGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 141187
2nd Prize Rs.7000/- 06721
3rd Prize Rs.3500/-
03691 10236 11913 14515 23585
24279 27256 38063 75694 80921
4th Prize Rs.200/-
0202 1068 1738 2258 2648
4464 5808 6860 8010 8670
5th Prize Rs.100/-
0187 1818 5854 6070 6180
6515 6564 8148 8732 9387
6th Prize Rs.50/-
0003 1410 2838 5094 6457 8557
0035 1424 2990 5176 6616 8756
0048 1603 3255 5227 6723 8910
0056 1654 3272 5246 6751 9004
0080 1690 3352 5263 6879 9107
0201 1782 3480 5286 6966 9209
0504 1819 3553 5399 6986 9411
0510 1836 3611 5416 7142 9608
0726 1922 3810 5488 7163 9614
0758 2001 4107 5671 7321 9734
0795 2089 4274 5692 7537 9795
0935 2108 4345 5746 7640 9873
0954 2130 4347 5898 7710 9941
1139 2145 4743 5913 7711 9962
1148 2154 4849 6079 7809 9977
1190 2229 4935 6164 8335
1280 2657 4951 6260 8492

THE GOVERNMENT OF BODOLAND
Results of 11/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 913427
2nd Prize Rs.7000/- 44289
3rd Prize Rs.3500/-
27834 37868 45731 49625 55472
60100 65226 74400 84421 97509
4th Prize Rs.200/-
0164 0212 1168 1331 2611
2807 4695 7423 7684 9777
5th Prize Rs.100/-
0503 1766 2366 3407 4252
6920 7097 7259 7771 9333
6th Prize Rs.50/-
0178 2458 3782 4954 6691 8421
0190 2665 3794 4985 6876 8482
0214 2721 3874 5162 6981 8508
0451 2817 3964 5283 7103 8635
0542 2839 4050 5530 7116 8693
0723 3015 4168 5832 7194 8783
0767 3106 4220 6010 7250 8917
0838 3168 4363 6019 7377 9158
1092 3289 4388 6070 7389 9253
1113 3305 4512 6103 7435 9256
1155 3361 4598 6228 7525 9389
1176 3386 4619 6265 7847 9431
1290 3423 4698 6270 7929 9456
1802 3450 4721 6406 7972 9504
1859 3481 4754 6424 8239 9730
2115 3582 4844 6427 8315
2403 3661 4876 6677 8393

NALLANERAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 691536
2nd Prize Rs.7000/- 30064
3rd Prize Rs.3500/-
02222 06828 17002 30821 45352
45467 63319 75823 90856 99649
4th Prize Rs.200/-
1121 1142 3463 3749 4261
4481 4501 4532 7084 8660
5th Prize Rs.100/-
0517 1311 1628 3645 3831
4793 4901 5300 6810 9137
6th Prize Rs.50/-
0076 1859 2727 3880 5831 8144
0376 1934 2764 3956 5834 8266
0412 1939 2813 4170 6124 8274
0455 1962 2938 4177 6359 8610
0601 1973 3295 4273 6453 8769
0640 1986 3349 4360 6538 8782
0766 2029 3359 4485 6570 8784
0777 2076 3435 4869 6718 8811
0819 2095 3522 4968 6832 9178
0937 2101 3679 5188 6869 9332
1122 2109 3701 5265 7059 9387
1348 2221 3767 5289 7370 9478
1445 2237 3809 5395 7669 9496
1667 2268 3828 5401 7718 9851
1707 2411 3836 5442 7774 9905
1737 2510 3840 5478 7930
1791 2549 3854 5794 8077

KUMARAN SERIES Dr No:15
1st Prize Rs.100000/- 256440
2nd Prize Rs.7000/- 01816
3rd Prize Rs.3500/-
08758 12770 13025 30793 41440
64103 69155 75250 82182 98151
4th Prize Rs.200/-
0451 1342 1891 2120 2615
4149 4334 5433 9063 9772
5th Prize Rs.100/-
0006 0717 0898 3121 4810
6416 7027 7355 7543 9323
6th Prize Rs.50/-
0005 1724 3204 5561 6779 8716
0082 1875 3368 5716 6826 8748
0180 2019 3484 5750 6855 8915
0218 2192 3565 5785 7238 8918
0393 2221 3824 5979 7323 8951
0440 2268 3862 5995 7338 9094
0458 2340 4089 6005 7368 9205
0590 2465 4194 6153 7464 9214
0657 2608 4330 6210 7566 9274
0707 2641 4358 6285 7673 9304
0936 2686 4551 6337 7788 9583
1164 2822 4793 6451 7872 9806
1175 2879 4985 6502 8114 9821
1319 2891 5037 6650 8289 9867
1409 2979 5243 6672 8317 9969
1421 2982 5251 6691 8427
1621 3156 5442 6708 8515

VISHNU SERIES Dr No:15
1st Prize Rs.100000/- 573251
2nd Prize Rs.7000/- 46869
3rd Prize Rs.3500/-
00127 00870 08527 18390 32133
39542 40597 53493 63455 79602
4th Prize Rs.200/-
1562 1611 2146 4297 4370
5839 5862 7459 9369 9911
5th Prize Rs.100/-
2478 3573 4060 4354 4444
4597 5142 5399 5926 8098
6th Prize Rs.50/-
0068 2291 3785 5104 6486 8363
0103 2326 3921 5200 6544 8399
0107 2378 3981 5406 6674 8413
0201 2396 3989 5473 6819 8581
0326 2791 4150 5592 6836 8715
0655 2841 4211 5760 6981 8718
0859 2859 4243 5826 7038 8813
0879 2889 4267 5859 7068 8836
0950 2894 4330 5912 7269 8846
0995 2970 4381 5972 7434 9205
1085 3097 4408 5975 7505 9235
1204 3174 4535 6111 7594 9424
1279 3425 4694 6154 7608 9721
1643 3596 4893 6244 7726 9722
1801 3650 4943 6292 7919 9857
2033 3763 4957 6374 8008
2192 3770 5069 6479 8106

SWARNALAXMI SERIES Dr No:15
1st Prize Rs.100000/- 494319
2nd Prize Rs.7000/- 53293
3rd Prize Rs.3500/-
14545 25854 35989 41085 55781
61232 76903 91562 93250 99334
4th Prize Rs.200/-
0712 1601 2116 2286 4655
4881 5242 6828 9793 9876
5th Prize Rs.100/-
0084 0377 0567 4025 5901
7489 8272 8324 9450 9588
6th Prize Rs.50/-
0026 2280 4111 5777 7398 9010
0181 2341 4149 5782 7511 9239
0423 2401 4240 5807 7675 9308
0593 2491 4449 5916 7735 9320
0772 2626 4455 5927 8017 9328
1039 2649 4461 6160 8092 9422
1225 2797 4636 6193 8170 9430
1278 2859 4726 6216 8183 9568
1325 3112 4994 6282 8223 9713
1424 3144 5104 6353 8378 9759
1845 3277 5238 6402 8394 9822
1980 3385 5480 6523 8433 9856
2012 3465 5482 6570 8503 9903
2137 3568 5538 6728 8609 9957
2176 3593 5658 7039 8619 9987
2178 3684 5741 7205 8714
2229 3746 5771 7209 8848

LION SERIES Dr No:15
1st Prize Rs.100000/- 836754
2nd Prize Rs.7000/- 87351
3rd Prize Rs.3500/-
14168 29606 31165 54281 57863
63920 68894 73516 79063 94556
4th Prize Rs.200/-
1775 6708 7956 8312 8828
8855 8959 8990 9206 9645
5th Prize Rs.100/-
0428 0937 0964 1216 1489
2336 4718 5282 7899 9057
6th Prize Rs.50/-
0015 1837 3334 4677 6606 8123
0280 1939 3340 4825 6740 8643
0443 1970 3436 4887 6875 8714
0537 1979 3467 4933 6941 8730
0587 2111 3510 5281 7022 8735
0604 2139 3518 5515 7053 8787
0650 2195 3537 5564 7280 8972
0855 2208 3582 5623 7326 9189
0921 2244 3756 5739 7401 9300
0944 2264 3832 5860 7403 9461
1139 2367 3887 6052 7515 9504
1184 2560 3970 6060 7623 9595
1362 2765 4010 6134 7627 9639
1636 2854 4055 6216 7703 9881
1689 2964 4160 6342 7843 9903
1794 3172 4192 6351 8018
1808 3195 4487 6582 8076


# నోబెల్ 'శాంతి'

>> ఉదహరిస్తూ మరోసారి అణ్వాయుధాలను వాడకుండా ప్రయత్నాలు చేస్తున్నందుకు ఈ ప్రతిష్టాత్మక పురస్కారం వరించింది. 'హిరోషిమా, నాగ సాకి అణుబాంబు నుంచి ప్రాణాలతో బయటపడిన వారు శారీరక సమస్యలు, విషాద జ్ఞాపకాలతో జీవిస్తున్నప్పటికీ వారిని గౌరవించాలని భావి స్తున్నాం. శాంతి, విశ్వాసం పెంపొందించడానికి వారి విలువైన అనుభవాలను ఉపయోగించు కునేందుకు శాంతి బహుమతిని ఇవ్వాలని నిర్ణ యించాం' అని నోబెల్ బృందం పేర్కొంది. జపాన్ నగరాల్లో అణ్వాయుధాల బారిన పడిన బాధితుల ఉద్యమాన్ని హిబాకుషాగా పేర్కొంటారు. దీనిలో జపాన్‌కు చెందిన 47 రాష్ట్రాల్లో పోరాడుతున్న సంస్థల ప్రతినిధులు ఉన్నారు. మరోవైపు, వైద్య విభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం ఈ నెల 14వరకు కొనసాగనుంది. వైద్య, భౌతిక, రసాయన శాస్త్రాలతోపాటు సాహిత్యంలో నోబెల్ గ్రహీతల పేర్లను ఇప్పటికే వెల్లడించగా.. శుక్రవారం నోబెల్ బహుమతిని ప్రకటించారు. ఈ నెల 14న అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్లడిస్తారు.

# కమిషన్

>> మించింది. ఉపకులాలవారీగా ఎస్సీల వెనుక బాటుతనాన్ని కమిషన్ అధ్యయనం చేయనుంది. ఎస్సీ వర్గీకరణ కోసం 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకొని, ఏకసభ్య కమిషన్ 60 రోజుల్లో నివేదికసమర్పించాలని గడువు నిర్దేశిం చారు. కమిషన్‌కు ఆవసరమైన సమాచా రాన్ని అన్ని విభాగాలనుంచి అందేలా చూడాలని సిఎస్‌కు సూచించారు. మంత్రివర్గ ఉపసంఘానికి అందిన వినతులపైనా సమావేశంలో చర్చించ డంతో పాటు వాటన్నింటినీ ఏకసభ్య కమిషన్‌కు అందించాలని నిర్ణయించారు. క్షేత్రస్థాయి నుంచి విజ్ఞప్తులు, ఫిర్యాదుల స్వీకరణకు ఉమ్మడి పదిజిల్లాల్లో ఒకో రోజు పర్యటించేందుకు ఏర్పాట్లు చేయాలని సిఎం ఆదేశించారు. కాగా, 2023లో తెలంగాణ హైకోర్టు జడ్జిగా జస్టిస్ షమీమ్ అక్తర్ రిటైర్ అయ్యారు.

# గ్రూప్-3 పరీక్షలు

>> అవకాశం కల్పించినట్లు కమిషన్ తెలిపింది. పరీక్షలను నవంబర్ 17న ఉదయం 10 గంటల నుంచి 12.30గం. వరకు.. జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్‌కి సంబంధించిన పేపర్-1ను.. హిస్టరీ, పాలిటీ అండ్ సొసైటీకి సంబంధించిన పేపర్-2ని మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ఇక ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్‌కి సంబంధించిన పేపర్-3ని నవంబర్ 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించ నున్నట్టు కమిషన్ ప్రకటించింది. ప్రశ్నాపత్రాలను తెలుగు, ఇంగ్లీష్‌తోపాటు ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ఇవ్వనున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 13-10-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
దశమి ఉ.9.09
ధనిష్ఠ రా.2.51
వర్జ్యం : ఉ.8.11-9.40
దు.సా.4.18-5.05
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.6.00-7.00
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** జీవిత భాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకొంటారు. వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

**వృషభం :** ప్రముఖ వ్యక్తులతో పరిచయాలు ఏర్పడి కొన్ని ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మిథునం:** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటుపోట్లు కొంతవరకు తీరుతాయి.

**కర్కాటకం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు.

**సింహం:** స్థిరాస్తి వివాదాలు పరిష్కార దశకు చేరుకొంటాయి. కీలక నిర్ణయా లలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**కన్య :** విద్యార్థి విద్యార్థులకు నూతన విద్యావకాశాలు పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో నిదానం చాలా అవసరం.

**తుల :** కీలక నిర్ణయాలలో ఆచితూచి మసలుకోండి. సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం:** కొత్త కార్యక్రమాలు చేపట్టినా ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. సన్నిహితుల సాయంతో పూర్తిచేస్తారు.

**ధనుస్సు:** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. తలచినదొకటి జరిగేది మరొకటిగా ఉంటుంది.

**మకరం:** పట్టుదలతో ముందుకు సాగుతారు. తొందరపాటు నిర్ణయాలు తగదు.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలు డబ్బు అందుతుంది. సోదరుల నుండి శుభవార్తలు.

**మీనం :** సంఘంలో ఆదరణ పొందుతారు. ఉద్యోగాలలో స్వల్ప స్థానచలనం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వారం - వర్జ్యం

తేది : 12-10-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
నవమి, ఉ.10.59
శ్రవణం తె.4.27
వర్జ్యం : ఉ.9.15-10.47,
దు.ఉ.6.08-7.43
శుభసమయం : ఉ.10.59-11.32
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** ఆర్థికంగా చికాకులు ఎదుర్కొంటారు. ముఖ్యమైన పనులు శ్రమానంతరం పూర్తిచేస్తారు.

**వృషభం:** ఇంటిలో కొంత సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. శక్తి సామర్థ్యాలకు, ప్రతిభా పాటవాలకు తగిన గుర్తింపు పొందుతారు.

**మిథునం:** బంధువుల నుండి ముఖ్య సమాచారం అందుతుంది. కాంట్రాక్టులు చివరిలో దక్కించుకొంటారు.

**కర్కాటకం :** కొత్తమిత్రులు పరిచయమై సాయం అందిస్తారు. ఆరోగ్యంపట్ల చాలా జాగ్రత్త అవసరం.

**సింహం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారు విదేశీ పర్యటనలు పొందుతారు. సోదరుల నుండి శుభవార్తలు వింటారు.

**కన్య :** ఉద్యోగులు ప్రమోషన్లు పొందు తారు. కళారంగాలవారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు.

**తుల :** అరుదైన ఆహ్వానాలు అందుతాయి. జీవిత భాగస్వామ్య నుండి ఆస్తి లాభం పొందుతారు.

**వృశ్చికం:** ఎంతో కాలంగా వేధిస్తున్న సమస్యలు తీరి ఊరట చెందుతారు. ఉద్యోగా లలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వ హిస్తారు.

**ధనుస్సు:** ఓర్పు, పట్టుదలతో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించు కోగలరు. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**మకరం:** ఆకస్మికంగా డబ్బు చేతి కందు తుంది. జీవితభాగస్వామి సలహాతో గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**కుంభం:** కుటుంబంలో ఏర్పడిన చిక్కులు తొలగిపోతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**మీనం :** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైనా పట్టుదలతో పూర్తిచేస్తారు. రుణవత్తిడులు పెరిగి చికాకులుపెడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



నాసిక్ డియోలి ఆర్టిలరీ స్కూల్‌లో జరిగిన ప్రమాదంలో మరణించిన అగ్నివీర్ సైనికులు

# మహారాష్ట్ర నాసిక్ మిలటరీ శిక్షణాకేంద్రంలో ప్రమాదం

## హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు అగ్నివీర్ సైనికులు మృతి

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** రక్షణ బలగాల్లో యువతను పెంచేందుకు కొత్తగా తీసుకువచ్చిన అగ్నివీర్ సైనికుల శిక్షణ శిబిరంలో శుక్రవారంనాడు విషాదం చోటుచేసుకుంది. మహారాష్ట్రలోని నాసిక్‌లో గల డియోలాలి ఆర్టిలెరి స్కూల్‌లో హైదరాబాద్ నుంచి అగ్నివీర్‌కు ఎంపికై శిక్షణ కోసం వచ్చిన గన్నర్ గోహిల్ విశ్వరాజ్ సింహ్ (20), గన్నర్ సైకత్ (21)లు తుపాకి పేల్చడంలో శిక్షణ పొందుతుండగా షెల్ ఒక్కసారిగా మిస్ ఫైర్ అవడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని వెంటనే సమీపంలోని మిలటరీ ఆసుపత్రికి తరలించగా అప్పటికే వారు చనపోయారు. కాగా ఈ ఘటనపై మిలటరీ అధికారులు విచారణకు ఆదేశించారు. తుపాకి పేల్చడంలో శిక్షణ పొందే సమయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది. అయితే షెల్ మిస్‌ఫైర్ అవడంపై అధికారులు ఆశ్చర్యం చెందుతున్నారు.



పోలీసు శాఖలో డిఎస్‌పిగా నియమించబడిన క్రికెటర్ మహమ్మద్ సిరాజుద్దీన్‌ను అభినందిస్తున్న డిజిపి జితేందర్. చిత్రంలో రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్, శాంతిభద్రతల అదనపుడిజి మహేష్‌భగవత్, ఐజి రమేష్ తదితరులు

## డిఎస్‌పిగా క్రికెటర్ సిరాజుద్దీన్ నియామకం

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** టీం ఇండియా క్రికెటర్ మహమ్మద్ సిరాజుద్దీన్‌కు ప్రభుత్వం మాట ఇచ్చినట్లుగానే గ్రూప్ వన్ ఉద్యోగం ఇచ్చింది. సిరాజుద్దీన్ ను పోలీసు శాఖలో స్పెషల్ పోలీసు విభాగం డిఎస్‌పిగా నియమిస్తూ సర్కారు ఆదేశాలు ఇచ్చింది. ఈ సందర్భంగా సిరాజుద్దీన్ శుక్రవారం డిజిపి కార్యాలయంలో డిజిపి జితేందర్ మర్యాద పూర్వ కంగా కలవగా డిజిపి సిరాజ్‌ను అభినందించి పోలీసు శాఖలో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కు మార్, శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్, ఐజి రమేష్ తదితరులు వున్నారు. ఇటీవలే మహిళా బాక్సర్, ప్రపంచ ఛాంపియన్ నిఖత్ జరీన్‌కు కూడా పో లీసు శాఖలో స్పెషల్ పోలీసు విభాగంలో డిఎస్‌పిగా సర్కారు నియమించడం తెలిసిందే. ఆమె ఉద్యోగంలో చేరి విధులు కూడా నిర్వహించసాగారు. ఇప్పుడు వెస్టిండీస్ లో జరిగిన టి.20 వరల్డ్ కప్ సాధించిన భారత జట్టు సభ్యుడు సిరాజుద్దీన్‌ను కూడా డిఎస్‌పిగా సర్కారు నియమించింది. పంజాబ్, హరియాణా రాష్ట్రాలలో అంత ర్జాతీయ క్రీడాకారులకు డిఎస్‌పిగా నియమించడం ఎప్పటి నుంచో కొనసాగుతోంది. తెలంగాణలో ఇద్దరు అంతర్జాతీయ క్రీడాకారులు తొలిసారిగా డిఎస్‌పిగా ఉద్యోగాలు పొందారు.

## ఇటీవలి విలీన గ్రామాల్లో రిజిస్ట్రేషన్‌లకు సర్కార్ బ్రేక్

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త :** హెచ్‌ఎండిఎ పరిధిలో ఇటీవల విలీనం అయిన గ్రామాలలో రిజిస్ట్రేషన్‌లకు సర్కార్ బ్రేక్ వేసింది. హెచ్‌ఎండిఎ పరిధిలోని ఇటీవల పలు గ్రామాలు విలీనం అయ్యాయి. అయితే ఈ గ్రామాల పరిధిలో లేఔట్‌లకు రిజిస్ట్రేషన్‌లు చేయవద్దని ఆదేశాలు జారీ చేసింది. చాలా గ్రామాలలో ఫాంహౌజ్‌లు, పలు రకాల భారీ నిర్మాణాలు చేపడుతున్నారు. గ్రామపంచాయతీల అనుమతులు తీసుకుని భారీగా నిర్మాణాలు జరుగుతున్నాయి. ప్రధానంగా జన్వాడలో మాజీ మంత్రి కెటిఆర్ ఫాంహౌజ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి ఫాంహౌజ్‌లకు గ్రామపంచాతీలు అనుమతులు ఇచ్చాయి. ఈక్రమంలో చాలా ప్రాంతాలలో గ్రామపంచాయతీల అనుమతులు తీసుకుని నిర్మాణాలు చేస్తున్నా క్రమంలో హైడ్రా ఈ విషయపై దృష్టి సారించి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ నేపథ్యంలో విలీన గ్రామపంచాయతీలలో నిర్మాణాలకు అనుమతులు ఇవ్వవద్దని అధికారులకు సూచించింది.

## ఐజి అకున్ సబర్వాల్ కేంద్ర సర్వీసుల నుంచి రాష్ట్రానికి

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** నాలు గేళ్లపాటు కేంద్ర సర్వీ సులో ఉన్న తెలం గాణ కేడర్ సీనియర్ ఐపిఎస్ అధికారి అకున్ సబర్వాల్ తిరిగి రాష్ట్ర సర్వీసులోకి రానున్నా రు. 2001 బ్యాచ్‌కు చెందిన అకున్ సబర్వాల్ ప్రస్తుతం పారా మిలటరీ బలగం ఇండో టిబెటన్ బార్డర్ పోలీసు (ఐటిబిబి)లో ఐజిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనను ప్రీమ్యాచ్యూర్ రిపాట్రియేషన్ ద్వారా సొంత రాష్ట్ర కేడర్ తెలంగాణకు పంపుతూ కేంద్రం శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. ఇంతకుముందు ఆయన దక్షిణ మండల, మధ్య మండల డిసిపిగానూ, అబ్కారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గానూ పనిచేశారు. సీనియర్ ఐఎఎస్ అధికారిణి స్మితసబర్వాల్ అకున్ సబర్వాల్ సతీమణి.



అకున్ సబర్వాల్

## వైద్యారోగ్య శాఖలో మరో 371 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

### 272 నర్సింగ్ ఆఫీసర్లు, 99 ఫార్మసిస్ట్ పోస్టులు

### నవంబర్ 17న ఆన్‌లైన్‌లో రాతపరీక్ష

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త :** తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖలో మరో 371 పోస్టులు భర్తీ కానున్నాయి. వీటిలో 272 నర్సింగ్ ఆఫీసర్లు, 99 ఫార్మసిస్ట్ పోస్టులు ఉన్నాయి. ఇందుకు సంబంధించి శుక్రవారం తెలంగాణ మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. గత నెలలో విడుదల చేసిన ఫార్మసిస్ట్, నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌కు అనుబంధంగా ఈ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు బోర్డు పేర్కొంది. గత నెలలో 2050 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా ఇప్పుడు అదనంగా మరో 272 పోస్టులను జత చేసింది. దీంతో మొత్తం భర్తీ చేయనున్న నర్సింగ్ ఆఫీసర్ పోస్టులు 2322కు చేరాయి. ఈనెల 14లోగా నర్సింగ్ ఆఫీసర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని నోటిఫికేషన్‌లో బోర్డు సూచించింది. నవంబర్ 17న కంప్యూటర్ విధానంలో పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. అదే విధంగా గతంలో ప్రకటించిన 633 ఫార్మసిస్ట్ పోస్టులకు అదనంగా మరో 99 పోస్టులను కలుపుతూ తాజాగా మరో నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో మొత్తం ఫార్మాసిస్ట్ పోస్టుల సంఖ్య 732కు చేరింది. కాగా, ఫార్మసిస్ట్ పోస్టులకు సంబంధించి ఈనెల 21 వరకు దరఖాస్తులు స్వీకరించి నవంబర్ 30న పరీక్ష నిర్వహిస్తామని బోర్డు ప్రకటించింది. గత నెలలో విడుదల చేసిన ఫార్మసిస్ట్, నర్సింగ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌కు అనుబంధంగా తాజాగా శుక్రవారం మరో నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.

# బస్, రైల్వే స్టేషన్లలో మరింత పెరిగిన రద్దీ

## దసరా సెలవులతో నగర జనం పల్లెబాట

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలలో దసరా పండగ సందడి మొదలవడంతో నగర వాసులు పల్లెబాట పట్టారు. హైదరాబాద్‌తో పాటు శివార్లలోని లక్షలాది మంది ప్రజలు సొంత ఊళ్లకు బయలుదేరడంతో బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో ఒక్కసారిగా రద్దీ పెరిగి పోయింది. శనివారం నాడు దసరా పండగ కా వడం, మరుసటి రోజు ఆదివారం సెలవు రోజు వుండడంతో పట్నంవాసులు ఒక రోజు ముందుగానే పల్లెబాట పట్టగా రద్దీ మరింత పెరిగింది. జనం రద్దీ పెరగడంతో బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు ఒక్కసారిగా క్రిక్కిరిసి పోయాయి. ఇదే అదనుగా దూర ప్రాంతాలకు వెళ్లేవారి నుంచి ప్రైవేటు ట్రావెల్స్ అధికంగా ఛార్జీలు వసూలు చేస్తుండ గా ఆర్టీసీ కూడా వడ్డనలో తగ్గక పోవడం గమనార్హం. మరోవైపు వాహనాల రద్దీతో తెలంగాణ నుంచి ఎపికి వెళ్లే టోల్ గేట్ల వద్ద ట్రాఫిక్ జాంలు ఏర్పడ్డాయి.

తెలుగు రాష్ట్రాలలో ముఖ్యమైన పండగల్లో దసరా ఒకటనేది తెలిసిందే. ఈ పండగకు నగరంలో వుండే లక్షలాది మంది ప్రజలు తమ సొంత ఊళ్లకు వెళ్లడం ఆన వాయితీగా వస్తుండడం విదితమే. దసరా పండగ విషయంలో గతంలో వున్న గందరగోళం ఈసారి లేకపోవడంతో ప్రజలు శుక్రవారం నుంచి పల్లె బాట పట్టసాగారు. శనివారం నాడు ఈ రద్దీ మరింత పెరిగే వీలుందని అధికారులు చెబుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్ నుంచే తెలుగు రాష్ట్రాలకు 40లక్షల మందికి పైగా ప్రజలు పల్లెల కు తరలివెళ్లినట్లు అంచనా. ఈ నేపథ్యంలో నగరంలోని అన్ని బస్ స్టేషన్లతో పాటు రైల్వే స్టేషన్లు కూడా రద్దీతో నిండిపోయాయి. ఇదే సమయంలో సొంత వాహనాలు వున్న వారు తమ వాహనాలలో నేరుగా ప్రయాణాలు సాగించడంతో విజయవాడ, బెంగళూరు, ముంబాయి జాతీయ రహదారులు వాహనాలతో క్రిక్కిరిసి పోయాయి. ఈ క్రమంలో టోల్ గేట్ల వద్ద వాహనాల రద్దీ బాగా కనిపించింది. దీంతో టోల్ గేట్ల వద్ద వాహనాల తాకిడి ఒక్కసారిగా పెరిగిపోయి రద్దీ ఏర్పడింది. సాధారణ సమ యంలో హైదరాబాద్ నుంచి విజయవాడకు ఐదు గంటల వ్యవధిలో వెళ్ల గలిగితే టోల్ గేట్ల వద్ద ఒక్కోసారి అంతకు రెండింతల సమయం గడపాల్సి వస్తోంది. గత ఏడాది సంక్రాంతి పండగ సమయంలో కూడా టోల్‌గేట్ల వద్ద ఇటువంటి పరిస్థితులే నెలకొన్నాయి. మరోవైపు పల్లెబాట పట్టిన పట్నం వాసులకు ప్రైవేటు బస్సుల ని ర్వాహకులతో పాటు ఆర్టీసీ కూడా దండిగా వడ్డనలుచేసి సామాన్య ప్రజల జేబులు ఖాళీ చేయడం విశేషం.



### బోసిపోతున్న రహదారులు.. కాలనీల్లో పోలీసుల తనిఖీలు

ఇదిలా ఉండగా దసరా పండగ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి లక్షలాది మంది ప్రజలు సొంత ఊళ్లకు ప్రయాణాలు సాగించిన నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్‌లో అనేకచోట్ల రహదారులు ఒక్కసారిగా బోసిపోయాయి. నిన్నటి వరకు నగర రహదారులు వాహనాలతో కిటకిటలాడిపోగా శుక్రవారం నాడు ఇందులో మార్పు కనిపించిం ది. చాలా మంది సొంత ఊళ్లకు వెళ్లడంతో చాలాచోట్ల రహదారులపై వాహనాల రద్దీ తగ్గింది. నగరంలోని అన్ని ప్రధాన రహదారులతో పాటు ఇతర మార్గాలలో వా హనాల రద్దీ తగ్గడంతో వాహనాల సగటు వేగం ఒక్కసారిగా పెరిగింది. నిన్నటి వరకు నగరంలో వాహనాల సగటు వేగం 15 నుంచి 17 కిలోమీటర్లలోపే వుండగా శనివారం నాడు ఇది 30 కిలోమీటర్లను దాటడం విశేషం. మరోవైపు జంట నగరాలు శివారు ప్రాంతాలలో అనేక కాలనీలలో ప్రజలు సొంత ఊళ్లకు వెళ్లడంతో ఆయా ప్రాంతాలలో పోలీసులు పహారా పెంచారు. పండగల సీజన్‌లో ప్రజలు ఊళ్లకు వెళ్లిన సమయంలో దొంగలు స్వైర విహారం చేసిన ఉదంతాలు వుండడంతో దొంగల భ రతం పట్టేందుకు పోలీసులు పహారా కాయసాగారు. ఇదే సమయంలో కాలనీలకు దారితీసే మార్గాలలో వాహనాలను తనిఖీ చేయసాగారు.

# మళ్లీ మారిన సీటెట్ పరీక్ష తేదీ

### డిసెంబరు 15కు బదులు ఒకరోజు ముందే నిర్వహణ

### ఉదయం పేపర్-2, మధ్యాహ్నం పేపర్-1

### తెలంగాణలో హైదరాబాద్, వరంగల్‌లో పరీక్షా కేంద్రాలు

### ఎపిలో నాలుగుచోట్ల పరీక్షా సెంటర్లు

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** సెంట్రల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(సీ-టెట్)కి సంబంధించిన డిసెంబర్ సెషన్ తేదిలను మారోసారి మార్చారు. సీటెట్-2024 డిసెంబర్ సెషన్ పరీక్షను డిసెంబర్ 14న నిర్వహించనున్నారు. మొదట సెప్టెంబర్ 17న.. సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్‌ఈ) సీటెట్-2024 డిసెంబర్ సెషన్ పరీక్షను డిసెంబర్ 1న నిర్వహించాలని ముందుగా నిర్ణయించినప్పటికీ.. దానిని కాస్త డిసెంబర్ 15న నిర్వహించాలని సీబీఎస్‌ఈ సెప్టెంబర్ 20న ప్రకటించింది. అయితే ఇప్పుడు కాస్త డిసెంబర్ 15న ఇతర పోటీ పరీక్షలు ఉన్నందున.. ఒకరోజు ముందుకి జరిపి డిసెంబర్ 14న నిర్వహించాలని సీబీఎస్‌ఈ నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సెప్టెంబర్ 17 నుంచే స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నెల 16 వరకు దరఖాస్తులను స్వీకరించినున్నట్టు బోర్డు ప్రకటించింది. పరీక్షలను డిసెంబర్ 14న ఉదయం, మధ్యాహ్నం సెషన్‌లలో నిర్వహించనున్నారు. పేపర్-2 పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు.. పేపర్-1 పరీక్షను మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్నారు. దేశ వ్యాప్తంగా పరీక్షను 236 నగరాల్లో నిర్వహించ నున్నారు. తెలంగాణలో హైదరాబాద్‌తోపాటు వరంగల్‌లోనూ సీ-టెట్ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, కర్నూల్ నగరాల్లో పరీక్షను నిర్వహించనున్నట్టు సీబీఎస్‌ఈ ప్రకటించింది. దరఖాస్తులను ఈ నెల 17 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. ఫీజును చెల్లించి ఆన్‌లైన్‌లో అక్టోబర్ 16 అర్ధరాత్రి వరకు సమర్పించడానికి అవకాశం కల్పించారు.

# హైడ్రా తొందరపాటు నిర్ణయాలు తగవు

### ఆర్టికల్ 370 విషయంలో పునరాలోచన లేదు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త :** ఆర్టికల్ 370 విషయంలో పునరాలోచన లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. పది సంవత్సరాల బిజెపి పాలనలో భారత దేశం అంతర్జాతీయంగా బలపడుతోందని అన్నారు. కాంగ్రెస్ హయాం లోనే మూసి పరివాహక ప్రాంతల్లో నిర్మాణాలు వెలిశాయని అన్నారు. 40 సంవత్సరాలుగా అక్కడ నివాసం ఉంటున్న వాళ్లకు రాష్ట్ర ప్రభుత్వమే అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. మూసి పరివాహక ప్రాంతంలో ధనవతులు ఎవరూ లేరని అన్నారు. పేద ప్రజల ఇళ్లను కూల్చేముందుకు వాళ్లతో చర్చించిన తరువాత ప్రభుత్వం ముందుకు వెళ్లాలన్నారు. డ్రైనేజీ వ్యవస్థ అంతా మూసిలోనే కలుస్తున్నది అన్నారు. దానికి ప్రత్యామ్యాయం లేకుండా మూసి సుందరీకరణ ఎలా సాధ్యమవుతుందని అన్నారు. రూ.లక్షన్నరకోట్లతో సుందరీకరణ చేస్తామంటున్న ప్రభుత్వం నిధులను ఎక్కడి నుంచి సమీకరిస్తుందన్నారు. కూల్చివేతల విషయంలో హైడ్రా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం తగదని అన్నారు. సామాన్యుల ఇళ్లను కూల్చివేసేనత బ్యాంకురుణాలు ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో బిఆర్ఎస్‌తో పొత్తు వార్తలను ఖండించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రెండు పార్టీల మధ్య పొత్తు ఉండదని స్పష్టం చేశారు. హర్యానాలో ఈవిఎంల టాంపరింగ్ జరిగిందని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలను కొట్టిపారేశారు. కాంగ్రెస్ మాటలపై ఈసి కూడా స్పందించిందని, ఆ పార్టీని సైతం మందలించిందన్నారు. జమ్ము రీజియన్‌లో కాంగ్రెస్‌కు ఒకే ఒక్క సీటు దక్కిందని, కశ్మీర్ లోయలో బిజెపికి అధిక ఓటింగ్ శాతం నమోదైనా మెజారిటీ సీట్లు రాలేదని అన్నారు. జమ్ముకశ్మీర్‌లో 29 సీట్లలో బిజెపి గెలుపొందిందని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎప్పుడు ఇన్ని సీట్లు రాలేదన్నారు.

## సిఎం సహాయ నిధికి ది హైదరాబాద్ జింఖానా రూ.24,17, 118 విరాళం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 11:** ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు వెల్లువ కొనసాగుతోంది. శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి సహాయ నిధికి ది హైదరాబాద్ జింఖానా రూ.24లక్షల 17 వేల 118 విరాళం ప్రకటించింది. ఈ మేరకు జూబ్లీ హిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి జింఖానా చైర్మన్ రమేష్‌బాబు, సెక్రటరీ సత్య నారాయణ, బోర్డు సభ్యులు చెక్‌ను అందజేశారు.

# రతన్‌టాటాకు భారత్‌రత్న ఇవ్వాలని కేంద్రానికి తీర్మానం

### మహారాష్ట్రలో ప్రతియేటా రతన్‌టాటా పేరిట ఉద్యోగరత్న అవార్డు

**ముంబయి, అక్టోబరు 11:** మహారాష్ట్ర ప్రభుత్వం దివంగత పారిశ్రామిక దిగ్గజం రతన్‌టాటాపేరిట ప్రతి యేటా పారిశ్రామిక ఉద్యోగ్‌రత్న అవార్డు ఇచ్చేం దుకు నిర్ణయించింది. అంతేకాకుండా పారిశ్రామికరంగంలో అవిరళ కృషిచేసి దేశ ఆర్థికవృద్ధికి కీలక బాటలువేసిన టాటాగ్రూప్ దివంగత చైర్మన్ రతన్‌టాటాకు భారతరత్న పురస్కారం ప్రధానంచేయాలని ముఖ్యమంత్రి ఏక్‌నాద్ ్‌షిండే అధ్యక్షతన జరిగిన సమావేశం తీర్మానించింది. అసెంబ్లీ సమావేశంలోనే ఈ తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపించారు. ఇప్పటికే గత ఏడాది రతన్‌టాటాకు ఉద్యోగరత్న అవార్డును మహారాష్ట్ర ప్రభుత్వం ప్రధానంచేసింది. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా టాటాకు పద్మవిభూషణ్ అవార్డు లభించింది. అలాగే పరిశ్రమల కోసం ఏర్పాటు చేసిన ఉద్యోగ్‌భవన్‌ను రతన్‌టాటా పేరుతో ఇకపై ఉద్యోగ్‌భవన్‌గా నామ కరణంచేసేందుకు కూడా కర్ణాటక అసెంబ్లీ తీర్మానించింది. ప్రస్తుతం నారిమన్ పాయింట్‌లో ఈ ఉద్యోగ్‌భవన్ నిర్మాణంలో ఉందని 700 కోట్లతో ఈ భవనం నిర్మాణం జరుగుతున్నట్లు మంత్రి ఉదయ్‌సామంత్ తెలిపారు. ఇకపై ప్రతిఏటా ఇచ్చే ఉద్యోగ్‌రత్న అవార్డును రతన్‌టాటా ఉద్యోగరత్న అవార్డుగా పిలుస్తారు. మహారాష్ట్ర భూషణ్ అవార్డు ప్రాతిపదికన ఈ అవార్డును ఏర్పాటుచేసారు. గత ఏడాది రతన్‌టాటాకే అందచేసారు. నేరుగా రతన్ టాటా నివాసానికే వెళ్లి ఈ అవార్డును అందచేసారు. దివంగతులైన ప్రముఖులకు భారతరత్న పురస్కారాలుఅందచేసిన సంగతి తెలిసిందే. దేశ పారిశ్రామికరంగానికి అవిరళ కృషిచేసిన రతన్‌టాటాకు ఈ భారతరత్న పురస్కార ప్రదానంతో ఆయన్ను సమున్నతంగా గౌరవించిన ట్లవుతుందని మహారాష్ట్ర నేతలు వెల్లడించారు.



# జ్యుయెలరీ షాప్‌లో రూ. 6 కోట్ల విలువైన నగలు మాయం

### మేనేజర్‌పై షాపు యాజమాన్యం అనుమానం

### వేధింపుల వల్లే తన భర్త అదృశ్యం: మేనేజర్ భార్య ఫిర్యాదు

**హైదరాబాద్ (పంజగుట్ట), అక్టోబరు 11, ప్రభాతవార్త:** బంజారా హిల్స్‌లోని శ్రీకృష్ణా జ్యుయెలర్ షాప్‌కు చెందిన యజమాని రోజూలాగానే షాప్‌కు రావడం జరిగింది. అయితే షాప్ ఓపెన్ చేయ గానే అక్కడ పరిస్థితి చిందరవందరగా కనిపించింది. దీంతో యజమానికి అనుమానం వచ్చి మిగతా సిబ్బందితో షాప్‌లో గల ఆభరణాలను లెక్కించారు. షాపులో దాదాపు ఆరుకోట్ల రూపాయల విలువైన ఆభరణాలు కనిపించలేదు. నగలు చోరీకి గురయ్యాయని గమనించి మేనేజర్ సుకేతుషాకి ఫోన్ చేశాడు. అయితే మేనేజర్ ఫోన్ స్విచ్ఛాఫ్ వచ్చింది. మేనేజర్‌పై అనుమానంతో షాప్ యజమాని బంజారాహిల్స్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. జ్యుయెలరీ షాప్‌కు చేరుకున్న పోలీసులు ఆభరణాల వివరాలను సేకరించారు.

నగలు మాయమైనప్పటి నుంచి షాప్‌కు ఎవరెవరు వచ్చారనే విషయంలో పోలీసులు విచారణ చేశారు. మేనేజర్‌కు షాపులోని సిబ్బంది ఎవరైనా సహకరించారా అన్న కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నారు. గ్రూప్‌గానే దొంగతపం చేసే అవకాశం ఉందని పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. మేనేజర్ కోసం గాలింపు చర్యలు చేపడుతూనే షాప్‌లో పనిచేసే అనుమానితులైన ఉదయ్ కుమార్ చింటు, సత్య, అజయ్, టింకు, చంద్ర, శ్రీకాంత్ బబ్బూరిలపై కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్నవారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

ఇదిలా ఉండగా తన భర్త కనిపించడం లేదంటూ మేనేజర్ సుకేత్‌షా భార్య బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శ్రీకృష్ణ జ్యుయెలర్స్ యాజమాన్యం వేధింపులవల్లే తన భర్త అదృశ్యం అయ్యాడని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అందుకు సాక్ష్యంగా లెటర్‌తోపాటు విడియో కూడా ఉందని ఫిర్యాదులో పేర్కొంది. మేనేజర్‌పై కేసు నమోదు చేసిన పోలీసులకు తన భర్త కనిపించకుండా పోవడానికి కారణం జ్యుయెలరీ షాప్ యాజమాన్యమే కారణమంటూ అతని భార్య ఫిర్యాదు చేయడంతో పోలీసులు అయోమయంలో పడ్డారు. అసలు ఏది నిజం అన్న కోణంలో ముందుగా దర్యాప్తు చేస్తున్నారు.

# 18 నుంచి పాఠశాలల్లో కొత్త ఉపాధ్యాయులు హాజరు

### 15 తరువాత పోస్టింగ్ కోసం కౌన్సెలింగ్ నిర్వహించనున్న పాఠశాల విద్యా శాఖ

### ర్యాంక్‌ల ఆధారంగా పోస్టింగ్ ప్రియారిటీ

### డిఇఒ ఆఫీసుల్లో రిపోర్ట్ చేసిన ఉపాధ్యాయులు

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులు ఈ నెల 18 నుంచి పాఠశాలలకి హాజరయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే డీఎస్సీ-2024లో సెలెక్ట్ అయిన ఉపాధ్యాయులు డీఈవో ఆఫీసుల్లో ఈ నెల 10, 11 తేదిల్లో జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చారు. వారందరికీ పోస్టింగ్‌లు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నెల 14 వరకు దసరా సెలవులు ఉన్న కారణంగా 15 తరువాత రెండు రోజులపాటు కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులకి కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్స్ ఇవ్వనున్నారు. జిల్లాల్లో ఎంపికైన వారికి జిల్లాల్లోని వెకెన్సీలను చూపిస్తూ వాటిలో ఆప్షన్ల కోసం కౌన్సెలింగ్‌ను నిర్వహిస్తారు. ఒక రోజు ఎస్‌జీటీలకి.. ఒక రోజు సబ్జెక్టు టీచర్లకి కౌన్సెలింగ్ నిర్వహించడానికి పాఠశాల విద్య శాఖ అధికారులు నిర్ణయించారు. జిల్లాల్లో సెలెక్టెటెడ్ అభ్యర్థులు కౌన్సెలింగ్‌లో భాగంగా వారి ర్యాంకుల ఆధారంగా పోస్టింగ్‌లకి ఎంపిక చేయబడతారు. ఈ ప్రక్రియ పూర్తి కావడానికి 15 తరువాత ఒకటి, రెండు, రోజుల సమయం పట్టే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. కౌన్సెలింగ్ పూర్తయిన తరువాత ఈ నెల 18 నుంచి కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులు పాఠశాలలకు హాజరయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. డీఎస్సీ-2024లో 11,062 పోస్టులకి పరీక్షలను నిర్వహించగా.. వాటిలో 10006 మందికి నియామకా పత్రాలను అందజేశారు. రాష్ట్రంలో 11,062 పోస్టులకి డీఎస్సీ-2024 నిర్వహించగా.. వాటిలో 1:3 మెరిట్‌లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన తరువాత 10వేల 6 మంది అభ్యర్థులు 1:1 జాబితాలో ఎంపిక చేశారు. డీఎస్సీ-2024కి ఎంపికైన వారికి హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఈ నెల 9న బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. నియామక పత్రాలు అందుకున్న వారు ఈ నెల 10, 11 తేదిల్లో డీఈవో .. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లోని డీఈవో ఆఫీసుల్లో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు జాయినింగ్ రిపోర్ట్‌ను ఇచ్చారు.


ఫారం నం.URC-2

XXI ఛాప్టర్ యొక్క పార్ట్ I కింద రిజిస్ట్రేషన్ గురించి నోటీస్ ఇచ్చే ప్రకటన
[కంపెనీల చట్టం, 2013 యొక్క 374(బి)] సెక్షన్‌కు అనుసరించి మరియు కంపెనీల యొక్క నిబంధన 4(1) (రిజిస్ట్రార్‌కు అధికారం) నిబంధనలు, 2014

1. ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా, 2013, కంపెనీల చట్టం యొక్క 366 సెక్షన్ యొక్క సబ్-సెక్షన్(2) అనుసరించి, 2013, కంపెనీల చట్టం యొక్క ఛాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద ఒక భాగస్వామ్య సంస్థగా **M/S. సెంట్రల్ బుక్ షాప్,** హైదరాబాద్ వద్ద రిజిస్ట్రార్‌కు ఇప్పటి నుండి తర్వాత 30 రోజుల కాలపరిమితి ముగియక ముందే ఇప్పటి నుండి 15 రోజుల తర్వాత చేసేటట్టు ఒక దరఖాస్తు ప్రతిపాదించదమైనది (పార్ట్నర్‌షిప్ సంస్థను ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలోనికి మార్పు చేయుట) షేర్స్ చేత లిమిటెడ్ అయిన కంపెనీగా మరియు ప్రస్తుతం కలిగి ఉన్న అన్ని స్పష్టమైన మరియు అస్పష్ట ఆస్తులు గల **సెంట్రల్ బుక్ షాప్,** ఒక పార్ట్నర్‌షిప్ సంస్థగా కలిపి, కానీ భూమితి మరియు బిల్డింగ్‌లకు లిమిటెడ్ కానిదిగా, దానిని ప్రతిపాదిత కంపెనీ అనగా **"CBS HUB PRIVATE LIMITED"**కు బదిలీ చేయబడుతుంది.
2. కంపెనీ యొక్క ముఖ్య లక్ష్యాలు ఈ విధంగా ఉన్నాయి:
1. ప్రస్తుత భాగస్వామ్య సంస్థ అనగా **సెంట్రల్ బుక్ షాప్**ను ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా దాని అన్ని ఆస్తులు, బాధ్యతలు మరియు బ్యాంకు రుణాలు మరియు మేధాపరమైన ఆస్తి హక్కులు స్వాధీనం చేసుకొని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చుట మరియు భాగస్వామ్య సంస్థలోని ప్రస్తుతం ఉన్న పెట్టుబడి, పార్ట్నర్‌లకు షేర్‌లుగా కేటాయించుట కూడా నిర్వర్తించుట.
2. స్కూల్ మరియు కాలేజీ పుస్తకాలు, ఎక్సర్‌సైజ్ పుస్తకాలు, టెక్స్ట్ బుక్స్, రిఫరెన్స్ బుక్స్, నోట్ బుక్స్, జనరల్ బుక్స్, మ్యాగజైన్‌లు, జర్నల్స్, వర్క్ బుక్స్, LMSల యొక్క కొనుగోలు మరియు అమ్మక వ్యాపారం నిర్వర్తించుట.
3. అన్ని రకాల పుస్తకాలు, ప్రచురణలు, భారతీయమైనా లేదా విదేశీయమైనా సాధారణ డీల్ చేయడం మరియు అన్ని స్టేషనరీ ఐటమ్‌లు మరియు అన్ని రకాల ప్రచురణ కర్తలకు C & F ఏజెంట్‌లకు స్టాకిస్ట్‌లు, రీసెల్లర్‌లు, పంపిణీదారులు, డీలర్‌లుగా వ్యవహరించడం. మా స్వంత వెబ్‌సైట్ మరియు ఇతర ఇకామ్ మరియు కామర్స్ ప్లాట్‌ఫారంల ద్వారా చిల్లర వర్తకంగా ఆన్‌లైన్ విక్రయాలు, ఇతర ప్రదేశాలలో పుస్తక ఉత్సవ వేడుకలు, స్టాల్స్ నిర్వర్తించడం.
4. డిజిటల్ మీడియా వ్యాపారం నిర్వర్తించడం, పుస్తకాలను డిజిటల్ మీడియాపై ప్రచురించడం, ఇంటర్నెట్‌పై ఇతర ప్రచురణ కర్తల, పంపిణీదారుల నిర్వహణ, మరియు విద్యారంగంలో ప్రచురణ రంగంలో IT సామర్థ్య సర్వీస్‌లు ఏర్పాటు చేయడం, మరియు సర్వీస్ ప్రొవైడర్‌గా వ్యవహరించడం, పుస్తకాలు మరియు విజ్ఞాన ప్రచురణల రంగంలో IT ఆధారితముగా అమలు చేయగల అప్లికేషన్‌లు లేదా వెబ్ కొరకు డెవలపర్‌గా వ్యవహరించడం. ఇ-బుక్స్ మరియు ఇ-మ్యాగజైన్‌లు నిర్వర్తించడం.
5. విద్యా రంగంలోను మరియు స్కూల్స్‌కు సాఫ్ట్‌వేర్ అప్లికేషన్స్ వర్తింపుతో వ్యవహరించడం, అభివృద్ధి సాధించడం.
3. ప్రతిపాదిత కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమోరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ యొక్క కాపీని కార్యాలయం 5-9-186, చాపెల్ రోడ్, అబిడ్స్, హైదరాబాద్-500001, తెలంగాణ, ఇండియా వద్ద తనిఖీ చేసుకొనవచ్చును.
4. ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఎవరికైనా వ్యక్తికి ఈ దరఖాస్తు పట్ల అభ్యంతరం కలిగి ఉన్నట్లయితే వారి అభ్యంతరాలను రాతపూర్వకంగా రిజిస్ట్రార్, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (CRC), ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ ఎఫైర్స్ (IICA), ప్లాట్ నెం. 6,7,8, సెక్టార్ 5, IMT మనేసర్, గురుగావ్ జిల్లా (హర్యానా), పిన్‌కోడ్-122050 వారికి ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి ఇరవై ఒక్క రోజులలోపుగా, కంపెనీకి దాని నమోదిత కార్యాలయం వద్ద ఒక కాపీతో అందచేయవలెను.

అక్టోబర్ యొక్క 11వ రోజు 2024 ఈ తేదీన

సెంట్రల్ బుక్ షాప్ తరపున

ఎం. అమృత, భాగస్వామి — ఎం. సుధీర్, భాగస్వామి



నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ మరియు ట్రైనింగ్
శ్రీ అరబిందో మార్గ్, న్యూఢిల్లీ-110016
www.ncert.nic.in

ప్రకటన నం:- 5-1/2022-R-II//డిప్యుటేషన్

**ఉద్యోగ ఖాళీ ప్రకటన**

NCERT ఈ క్రింది ఉద్యోగ ఖాళీ భర్తీ నిమిత్తం డిప్యుటేషన్‌పై ముందు ఒక సంవత్సర కాలానికి, ఎప్పటికప్పుడు ఉద్యోగ నిర్వహణ తీరు తెన్నులపై ఆధారపడి 03 మూడు సంవత్సరాల వరకు పొడిగింపుకు తాజా దరఖాస్తులు కోరుతోంది:-

| క్ర.సం. | ఉద్యోగం పేరు | పే బ్యాండ్ | మొత్తం ఉద్యోగ సంఖ్య | అర్హతా నిబంధనలు |
|---|---|---|---|---|
| 1. | చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ | లెవెల్-12 (78800-209200) PB-III, రూ.15600-39100/- రూ.7600/- యొక్క GPతో | 01 | **విద్యా సంబంధిత మరియు ఇతర అర్హతలు:** కేంద్ర ప్రభుత్వ/రాష్ట్ర ప్రభుత్వ/UT/స్వతంత్ర సంస్థ లేదా రూ.6600/- GPతో PB-3లో 5 సంవత్సరాల రెగ్యులర్ సర్వీస్ లేదా అదే పోలిక కలిగిన ఇండియన్ ఆడిట్ మరియు అకౌంట్స్ సర్వీస్, ఇండియన్ డిఫెన్స్ అకౌంట్స్ సర్వీస్‌లు మరియు ఇతర ఆర్గనైజ్డ్ అకౌంట్స్ కేడర్ యొక్క అధికారులు. **వయోపరిమితి:** దరఖాస్తుల స్వీకరణ ముగింపు తేదీ నాటికి 56 సంవత్సరాలు దాటకూడదు. |

**దరఖాస్తు ఎలా పెట్టాలి:** అర్హులైన అభ్యర్థులు, వారి దరఖాస్తును అనుబంధం I & IIలో సక్రమ సంతకంతో అర్హత/అనుభవం/కుల ధృవీకరణ పత్రం వగైరాల స్వయం ధృవీకరణ కాపీలతోసహా, దరఖాస్తు ఫారంపై తాజా పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్ అతికించి, ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ప్రకటన ప్రచురణ తేదీ నుండి 21 రోజులలోపుగా ది అండర్ సెక్రటరీ (R-II), NCERT, శ్రీ అరబిందో మార్గ్, న్యూఢిల్లీ-110016కి పంపవలెను. ప్రభుత్వ/సెమీ ప్రభుత్వ/స్వతంత్ర సంస్థలలోని ఉద్యోగులు వారి దరఖాస్తులను ప్రోపర్ ఛానల్ ద్వారా పంపవలెను. అటువంటి దరఖాస్తు పంపేటప్పుడు సంబంధిత అథారిటీ, గత ఐదు సంవత్సరాలకు విజిలెన్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్ మరియు ఉద్యోగి యొక్క APAR యొక్క ధృవీకరించబడిన కాపీలు పంపవలెను. ఎటువంటి పరిస్థితులలో అసంపూర్తి దరఖాస్తులు, గడువు తేదీ తర్వాత అందిన దరఖాస్తులు పరిగణించబడవు. దరఖాస్తులు స్పీడ్ పోస్ట్ ద్వారా మాత్రమే పంపవచ్చును.
ఇ-మెయిల్ ద్వారా ncertr2@gmail.com వద్దకు ఒక స్కాన్ అడ్వాన్స్ కాపీ కూడా పంపవలెను. కవరుపై దయచేసి "చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ యొక్క ఉద్యోగానికి దరఖాస్తు" అని రాయవలెను. దరఖాస్తులు స్వీకరణ నిమిత్తం న్యూఢిల్లీ, NCERT, జకీర్ హుస్సేన్ బ్లాక్, గ్రౌండ్ ఫ్లోర్ వద్ద ఒక డ్రాప్ బాక్స్ కూడా ఏర్పాటు చేయబడినది. ప్రకటింపబడిన ఉద్యోగం భర్తీ చేయడం లేదా భర్తీ చేయకపోవడానికి సంబంధించిన హక్కు కౌన్సిల్‌కు రిజర్వ్ అయి ఉన్నది. తదుపరి వివరాలకు మరియు నిర్దేశిత నమూనా, అనుబంధం I & II వగైరాల కొరకు NCERT వెబ్‌సైట్ www.ncert.nic.in>announcement>vacancies>non-academic వద్ద వీక్షించండి లేదా పైన ఇవ్వబడిన QR కోడ్ స్కాన్ చేయండి.

CBC 21104/12/0006/2425 — సం/- అండర్ సెక్రటరీ, R-II/నాన్ ఎకడమిక్

వార్త

మనం ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు, వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.

-సెయింట్ అగస్టిన్

# కాలుష్య కాసారంలో ప్రజారోగ్యం

కాలకూట విషంగా మారుతున్న కాలుష్య విషవాయువుల నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాలపై చట్టాలు చేస్తున్నా మరెన్నో చర్యలు తీసుకుంటున్నా కాలుష్యకాటుకు బలైపోతున్న వారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఈ సమస్యను పరిష్కరించడంలో ఇలానే జాప్యం చేస్తే కాలుష్యం కాటుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది బలికాక తప్పదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. జీవించే హక్కు ప్రకటించాల్సిందిగా కోరుతూ ఎందరో కాలుష్య కాసారాల్లో చిక్కుకున్న నిర్భాగ్యుల ఆవేదన అరణ్యరోదనగానే మిగిలిపోతున్నది. కాలుష్య నియంత్రణ మండలిని ఏర్పాటు చేశారు. అనేక చట్టాలు తెచ్చారు. చర్యలు తీసుకుంటున్నారు. ఇవేమీ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నాయి. ముఖ్యంగా నగరాల్లో అటునీటి కాలుష్యం, ఇటు వాయుకాలుష్యం అదుపు తప్పిపోయిందనే చెప్పొచ్చు. ఇప్పుడు నగరాల విస్తరణ ఊహాకందనంతగా పెరిగిపోతున్నది. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా నగరాలు విస్తరిస్తున్నాయి. ప్రపంచ జనాభాలో సగం నగరాల్లోనే నివసిస్తున్నది. మరో మూడు దశాబ్దాల నాటికి నగరాల జనాభా మూడువందల కోట్లకుపైగా చేరుకుంటుందని అంచనాలు వెలువడుతున్నాయి. ప్రపంచ భూభాగంలో నగరాల వైశాల్యం కేవలం రెండు, మూడు శాతానికి మించకపోయినా కాలుష్యం మాత్రం ప్రపంచ జనాభా ఆరోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా స్థూల దేశీయ ఉత్పత్తిలో అరవైశాతం ఆరువందల పట్టణాల్లో కేంద్రీకృతమై ఉందంటే నగరాల ప్రాధాన్యత ఎంతగా ఉందో వేరే చెప్పనవసరం లేదు. ఇందుకు వ్యవసాయరంగంలో ఏర్పడిన సంక్షోభం కూడా ఒక కారణంగా చెప్పొచ్చు. గత మూడు, నాలుగు దశాబ్దాలుగా కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా గ్రామీణ ప్రాంతాన్ని వ్యవసాయరంగం అతలాకుతలం చేస్తున్నది. వలసలు పెరిగిపోయాయి. అందుకే గ్రామీణ జనాభా తగ్గుతుండగా పట్టణాల జనాభా యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. భారతదేశంలో పట్టణీకరణ అందుకోలేనంతగా విస్తరిస్తున్నది. 2001లో పట్టణ ప్రాంతాల్లో జనాభా దాదాపు ఇరవైఎనిమిది కోట్లు ఉంటే ఇప్పుడది నలభై కోట్లకు చేరుకున్నది. 2005లో ప్రారంభించిన జవహర్ లాల్‌నెహ్రూ జాతీయ నవీకరణ కార్యక్రమం కింద పట్టణ ప్రాంతాలకు మరికొన్ని సౌకర్యాలు కల్పించి మెరుగైన జీవనం కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికీ పెరుగుతున్న అవసరాలు జనాభాను అందుకోలేకపోతున్నాయి. మురికివాడల నిర్మూలన ఒకపక్క భారీ ఎత్తున నిధులు వెచ్చించి ప్రయత్నాలు చేస్తున్నా మరొకపక్క అంతకు రెట్టింపుస్థాయిలో కొత్తకొత్త కాలనీలు, మురికివాడలు విస్తరించిపోతున్నాయి. ప్రధానంగా చిన్న నీటి వనరుల ఆక్రమణలు పెరిగి చివరకు అవిమురికినీరు కేంద్రాలుగా మారిపోయాయి. భారత్‌లోని ఆరుమెట్రో నగరాల్లో పర్యావరణ, గాలి, నీటి నాణ్యత, అటవీవిస్తీర్ణం, పచ్చదనం, వాతావరణ మార్పులు, చెత్తనిర్వహణ ప్రాతిపదికపై సర్వే నిర్వహిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. విస్తరణ తదితర అంశాల్లో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా చేపట్టడం వల్ల తీవ్రమైన దుష్ప్రభావం చూపుతున్నది. వాయుకాలుష్యం నగరాలను చుట్టుముడుతున్నది. చలికాలం వస్తున్నదంటే ముఖ్యంగా ఢిల్లీ లాంటి నగరాల్లో పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. వారాల తరబడి పాఠశాలలకు సెలవులు ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. ఢిల్లీయేకాదు కోల్‌కతా, ముంబాయి, చెన్నైలలో కాలుష్య తీవ్రత ప్రమాదకర స్థాయిలో ఉంది. బెంగళూరులో పరిస్థితి మరోరకంగా ఉంది. పరిశ్రమల కారణంగా అక్కడ వాయుకాలుష్యంతారస్థాయికి చేరుకున్నట్లు బయటపడింది. నిర్మాణ రంగంవల్ల పీల్చే గాలిలో అధిక శాతం దుమ్ముధూళి చేరుతుండడంతో ప్రజారోగ్యం ప్రశ్నార్థకంగా మారుతున్నది. హైదరాబాద్ నగరంలో వాయుకాలుష్యానికి నీటికాలుష్యం తోడుకావడంతో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. నగర పరిసరాలలోని పరిశ్రమల నుండి గాలిలో వదులుతున్న కాలుష్యాలకు అడ్డుఅదుపు లేకుండాపోయింది. ముఖ్యంగా విషపూరితమైన రసాయన కలుషిత జలాలను శుద్ధి చేయకుండా మూసీలో కలుపుతున్న పరిశ్రమలపై చర్యలు అంతంత మాత్రంగానే ఉండడంతో మూసీపరివాహకప్రాంతం కాలుష్యకాసారంలో కొట్టుమిట్టాడుతున్నది. దీని నుంచి బయటపడేందుకు తెలంగాణ ప్రభుత్వం మూసీ సుందరీకరణ పేరుతో పెద్దఎత్తున కార్యక్రమం చేపట్టబోతున్నది. వాస్తవంగా చూస్తే ఈ కాలుష్యం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చిందికాదు. ప్రభుత్వ విధానాలు, అధికారుల అవినీతి, అసమర్థత, అంతులేని నిర్లక్ష్యం కారణంగా ఈ సమస్య రోజుకింత జటిలంగా మారుతున్నది. హైదరాబాద్ నగర పరిధిలో అధికశాతం వ్యర్థజలాలను శుద్ధి చేయకుండానే మూసీలోకి వదులుతున్నారు. నగరంలో దాదాపు ముప్పై లక్షల వరకు ఇండ్లు ఉంటే అందులో మూడోవంతు ఇళ్లకు కూడా డ్రైనేజీ సౌకర్యం లేదనే చెప్పొచ్చు. నేరుగా డ్రైనేజీ అంతా మూసీలో కలిసిపోతున్నది. ముఖ్యంగా వర్షాకాలంలో దుర్గంధపూరితమైన వాసన వెదజల్లుతున్నది. నీరు ప్రవహిస్తున్న కాలుష్య నియంత్రణ మండలి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. కేంద్ర పర్యావరణశాఖ ఉత్తర్వులు కూడా కొందరు పారిశ్రామికవేత్తలు ఖాతరు చేయడం లేదు. ఒక్క హైదరాబాద్‌లోనే కాదు దేశంలోని అనేక నగరాలు, పట్టణాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. ముఖ్యంగా ఈ కాలుష్యం మనిషి మనుగడనే ప్రశ్నార్థం చేస్తున్నది. ఇప్పటికైనా పాలకులు కాలుష్యనివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టడంతోపాటు ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది.

> పేరు ప్రఖ్యాతులు పెరుగుతున్న కొద్దీ తలదించుకునే నడవాలి కానీ తలకెక్కించుకోకూడదు.



హరివంశరాయ్ బచన్

> న్యాయం గెలవడానికి ఒక్క కారణం చాలు. అన్యాయం నిలవడానికి సవాలక్ష సాకులు కావాలి.



ఆల్బర్ట్‌కామూ

# రాజకీయ 'చక్ర' బంధంలో దేవాలయ వ్యవస్థ!

**అటు తిరుమలతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, తెలంగాణలోనూ ఎన్నో దేవాలయాలకు పాలక మండళ్లను నియమించేందుకు కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. కనీసం ఇప్పుడైనా ఈ నియామకాలు మాత్రం దేవుడిపట్ల నమ్మకం, విశ్వాసం, గౌరవం ఉండడమేకాకుండా ఆచరణలో చూపేవారికే ప్రాధాన్యత ఇవ్వాలి. కుల, మత, వర్గ, వైషమ్యాలతో విచ్ఛిన్నకర విపరీత ఆలోచనా విధానాలు, కక్షలు, కార్పణ్యాలు, స్వార్థంతో అతలాకుతలమై అట్టుడికిపోతున్న మానవ హృదయకుహరాల నుండి తమస్సును తరిమికొట్టి మనస్సును నిలిపి మనిషిని మనిషిగా మనడానికి మార్గోపదేశం చేసే అత్యంత పవిత్రమైన దేవాలయ వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు త్రికరణశుద్ధిగా రాజకీయాలకు అతీతంగా కృషి చేయాలి.**

దామెర్ల సాయిబాబ

భారతీయ సంస్కృతికి మారుపేరుగా, భక్తి విశ్వాసాలకు నిలయాలుగా ప్రజాదరణ పొంది ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొందిన దేవాలయాలు రానురాను దీనావస్థకు చేరుకుంటున్నాయి. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు ఎంతో విలువైన ఆస్తిపాస్తులున్నా నిత్య పూజలకు నోచుకోక కనీసం దీపంపెట్టే దిక్కులేక తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో దేవాలయాలు కళావిహీనంగా మిగిలిపోతున్నాయి. రాజకీయ అవసరాల కోసం దేవుడిని, దేవాలయాలను, దైవభక్తిని దుర్వినియోగం చేసే దుస్సంప్రదాయం ఆరంభమైనప్పటి నుండి దేవాలయ వ్యవస్థ పతనం మొదలైందని చెప్పొచ్చు. గతంలో ఎన్నో విదేశీదాడులను, మరెన్నో ఆటుపోట్లను తట్టుకొన్న దేవుళ్లు ఇప్పుడు స్వజనుల దోపిడీని నివారించుకోలేకపోతున్నారు. ఆస్తులను స్వాహా చేయడమే కాదు, హుండీలకు కన్నం పెడుతున్నారు. వందలాది సంవత్సరాల చరిత్ర గల అపురూప శిల్పకళాఖండాలున్న దేవాలయ ప్రాంగణాల్లో విగ్రహాలను పెకిలించుకుపోతున్నారు. గుప్తనిధుల కోసం దేవాలయాల్లో తవ్వకాలు జరుగుతున్నాయి. దేవుళ్ల ఆస్తులను పరిరక్షించాల్సిన దేవాదాయ శాఖ అవసరం మేరకు పట్టించుకోలేకపోతున్నది. దేవాలయ భూములెన్ని? అవి ఎవరి ఆధీనంలో ఉన్నాయి? వాటిపై రావాల్సిన ఆదాయం ఎంత? వస్తున్నది ఎంత ? తదితర వివరాల విషయంలో స్పష్టత లేదు. దేవుళ్ల భూముల్లో కొన్ని అన్యాక్రాంతమయ్యాయి. తామే వాటి యజమానులమని కొందరు రికార్డులు సృష్టించుకుంటున్నారు. అయితే ఈ విషయంలో మూడేళ్ల క్రితం దేశ అత్యున్నత న్యాయస్థానం దేవాలయాలకు దాతలు ఇచ్చిన భూములకు దేవుడే యజమాని అంటూ పూజారి కానీ మరెవరికి ఎలాంటి యాజమాన్యపు హక్కులుండవని స్పష్టమైన తీర్పువెల్లడించింది. ఆలయాల ఆస్తులను కొందరు పూజారులు అనధికారికంగా విక్రయించకుండా ఉండేలా మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆ మధ్య ఆదేశాలు ఇచ్చింది. ఆలయ భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డుల నుంచి అన్యుల పేర్లను తొలగించాలని రెండు సర్క్యులర్లను మధ్యప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసింది. దీనిపై కొందరు ఆ రాష్ట్ర హైకోర్టుకు వెళ్లగా ఆ ఆదేశాలను కొట్టివేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ మధ్యప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్ విచారించిన దేశ అత్యున్నత న్యాయస్థానం ఆలయ భూములకు దేవుడే యజమాని అని స్పష్టంగా తీర్పునిచ్చింది. ఆలయ భూములకు సంబంధించి రికార్డుల్లో ఓనర్‌షిప్ కాలం వద్ద దేవుడి పేరుమాత్రమే ఉండాలని, అలాగే అనుభవదారు కాలంలో కూడా దేవుడి పేరే ఉండాలంటూ తీర్పు చెప్పింది. సుప్రీం తీర్పుకు అనుగుణంగా తెలంగాణలోని అప్పటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఆలయ భూములకు దేవుడి పేరిట పట్టాదారు పాసుపుస్తకం రూపొందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చింది. సుప్రీంకోర్టు తీర్పు విషయాన్ని ప్రస్తావిస్తూ ఆలయ భూముల పరిరక్షణ కోసం వాటిని ధరణి వెబ్‌సైట్‌లో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో నిషేధిత జాబితాలో చేర్చాలని అప్పటి గుళ్ల మంత్రి ఆదేశాలు జారీచేశారు. ఆ ఆదేశాలకు అనుగుణంగా అన్యాక్రాంతమైన దేవుళ్ల భూములను స్వాధీనం చేసుకునేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. దాదాపు మూడువేల ఎకరాలవరకు దేవాదాయశాఖ అధికారులు భూమిని స్వాధీనం చేసుకొన్నట్టు సమాచారం. ఆ తరువాత ఎందుకోఏమోకానీ ఆ కార్యక్రమం ఆగిపోయింది. వాస్తవంగా చూసినా దేవుళ్ల ఆస్తులను కాపాడేందుకు భక్తులు సమర్పించుకునే ప్రతిపైసా సద్వినియోగం చేసేందుకు ఎంతో ముందుచూపుతో మన పెద్దలు ధర్మకర్తల వ్యవస్థను ఏనాడో ఏర్పరిచారు. ఎలాంటి జీతభత్యాలు, లాభాపేక్ష ఆశించకుండా దేవుని సేవలో తరించాలనుకునే ఆశయాలున్నవారిని, భూవిరాళాలు సమర్పించుకున్న వారిని ధర్మకర్తలుగా నియమించేవారు. వారు ఎంతో నీతినియమాలు, నియమనిష్టలతో, భక్తివిశ్వాసాలతో సత్ప్రవర్తనతో ప్రజలకు ఎంతో ఆదర్శంగా అనుసరణీయంగా ఉండేవారు. పంచాయతీరాజ్ వ్యవస్థ వచ్చిన తర్వాత గ్రామ రాజకీయాలు చోటు చేసుకోవడంతో ఆ ప్రభావం దేవాదాయ వ్యవస్థపై కూడా పడింది. వ్యక్తిగత గుణాలు, దైవ చింతన వంటి ఉత్తమ గుణాలను పరిగణనలోకి తీసుకోకుండా తమ అనుయాయులను, కార్యకర్తలను ధర్మకర్తల మండలిలో నింపడం ఆరంభమైనప్పటి నుంచి ఆలయవ్యవస్థ భ్రష్టుపట్టిందని చెప్పొచ్చు. చిన్న, పెద్ద దేవాలయాలని తేడా లేకుండా దాదాపు అన్నింటిలోనూ ఈ సంప్రదాయమే కొనసాగుతున్నదని చెప్పొచ్చు. ఈ పదవులను ఉపయోగించుకొని తమ పరపతిని పెంచుకునేవారు కొందరు అయితే మరికొందరు ఆదాయ వనరులుగా మార్చుకున్నారు. దేవుని భూములను ఆక్రమించుకొని స్వాహా చేసిన పెద్దలు ఎందరో ఉన్నారు. సంక్షేమం పేరుతో వివిధ కార్యక్రమాలకు ప్రభుత్వమే దేవుళ్ల భూములను కేటాయిస్తున్నది. నిబంధనల ప్రకారం డబ్బులు చెల్లించడం లేదు. అదే ప్రైవేట్ వ్యక్తులు అయితే కోర్టును ఆశ్రయించి వడ్డీతోసహా వసూలు చేసుకుంటారు. కనీసం ఎప్పుడు చెల్లిస్తారనే ధైర్యం చేసే నాథుడు కూడా లేకుండాపోతున్నాడు. భక్తులు సమర్పించుకునే కోట్లాది రూపాయల కానుకలు కొన్నిచోట్ల పక్కదారిపడుతున్నాయి. హుండీల్లో కూడా చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్న తిరుపతి వెంకన్న కూడా ఈ అవినీతిపరుల నుంచి తప్పించుకోలేకపోతున్నారు. పేరుకు అది స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థకానీ వాస్తవంగా అధికారంలో ఉన్న నాయకులు ఏది ఆదేశిస్తే అది జరగాల్సిందే. ఇప్పుడు తాజాగా అత్యంత పవిత్రమైన తిరుమలేశుని ప్రసాదం 'లడ్డూ'లో కల్తీ జరిగిందనే వార్తలు భక్తుల హృదయాలను కలచివేస్తున్నాయి. దీనిపై చర్చోపచర్చలు జరుగుతున్నాయి. చివరకు సుప్రీంకోర్టు జోక్యంతో విచారణ ఆరంభమైంది. ఇక తిరుమలతోపాటు అనేక దేవాలయాల్లో విఐపిల సంస్కృతి రానురాను పెరిగిపోతున్నది. ఫలితంగా సామాన్యభక్తుల ఇక్కట్లు పెరిగిపోతున్నాయి. 'ఎన్ని ఇబ్బందులు ఎదురైనా భరిస్తాం, మరెన్ని కష్టాలైనాఓర్చుకుంటాం, మేము కోరేది ఒక్కటే క్షణకాలం స్వామి దివ్యమంగళ రూపాన్ని కన్నులారా సందర్శించే భాగ్యాన్ని కల్పించండి, అదే పదివేలు, ఎందుకు వచ్చారన్నట్లు స్వామిని ఆ క్షణం కూడా దర్శించుకోకుండా నెట్టివేయకండి అన్నదే భక్తుల అభ్యర్థన. అది ఎంతవరకు పాటిస్తున్నారో, ఏ భక్తుడిని అడిగినా చెప్తారు. ధర్మకర్తలే కాదు, కొందరు అధికారులు కూడా విఐపిల సేవల్లో తరిస్తున్నారు. ధర్మకర్తలు, సలహాదారులసంఖ్యపెరిగే కొద్దీ విఐపిల సంఖ్య పెరుగుతుందనేది తిరుమలలో కన్పిస్తున్న సత్యం. ఈ పదవులను ఉపయోగించుకొని సొమ్ము చేసుకునే పెద్దలుకూడా లేకపోలేదు. మరొకపక్క రోజురోజుకు భక్తులు పెరిగిపోతున్నారు. అందుకు ఎన్నోకారణాలున్నాయి. మానవుడు నిత్యం జీవనపోరాటంలో ఏదో విధమైన ఒత్తిడి ఎదుర్కొంటున్నాడు. కోరికలు పెరిగేకొద్దీ మనశ్శాంతి కరవుకాక తప్పదు. వారివారి స్థాయినిబట్టి, అవసరాలను బట్టి ఈ కోరికలు పెరుగుతుంటాయి. దీంతో తమ సమస్యలకు కొంతవరకైనా పరిష్కారం లభించి ప్రశాంతత దొరుకుతుందనే ఆశతో ఆధ్యాత్మిక, భక్తివైపుమొగ్గు చూపుతున్నారు. దీనిని సొమ్ము చేసుకునేందుకు దళారులు ఎక్కడికక్కడ పుట్టుకొస్తున్నారు. అంతేకాదు పాలకులు కూడా ఈ ధర్మకర్తల మండలిని నియమించేటప్పుడు వారి గత, ప్రస్తుత చరిత్రలు పరిశీలించి, వారికి దేవునిపై ఉన్న భక్తి శ్రద్ధలను పరిగణనలోకి తీసుకోవాలి. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఎంతో అనుభవం ఉంది. అందులోనూ తిరుమల దేవునిగూర్చి ఆయనకు వేరొకరు చెప్పాల్సిన పని లేదు. ముఖ్యంగా ఆలయ ఆస్తులను, భక్తి శ్రద్ధలతోదేవుళ్లకు ప్రజలు సమర్పించే కానుకలను, కాపాడే శక్తి సామర్థ్యాలతోపాటు, దేవుళ్లపై మన శాస్త్రాలు, ధర్మాలపై విశ్వాసం ఉన్న వ్యక్తులనే ఎంపిక చేయాలి. ఏదిఏమైనా ఆ పార్టీ, ఈపార్టీ అనికాదు. అందరూ కలిసి 'దేవాలయ వ్యవస్థను పతనం అంచునకు తీసుకుపోతున్నారేమోననిపిస్తున్నది. అటు తిరుమలతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇటు తెలంగాణలోనూ ఎన్నో దేవాలయాలకు పాలక మండళ్లను నియమించేందుకు కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. కనీసం ఇప్పుడైనా ఈ నియామకాలు మాత్రం దేవుడి పట్లనమ్మకం, విశ్వాసం, గౌరవం ఉండడమేకాకుండా ఆచరణలో చూపేవారికే ప్రాధాన్యత ఇవ్వాలి. కుల, మత, వర్గ, వైషమ్యాలతో విచ్ఛిన్నర విపరీత ఆలోచనావిధానాలు, కక్షలు, కార్పణ్యాలు స్వార్థంతో అతలాకుతలమై అట్టుడికిపోతున్న మానవ హృదయ కుహరాల నుండి తమస్సును తరిమికొట్టి మనస్సును నిలిపి మనిషిని మనిషిగా మనడానికి మార్గోపదేశం చేసే అత్యంత పవిత్రమైన దేవాలయ వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు త్రికరణశుద్ధిగా రాజకీయాలకు అతీతంగా కృషి చేయాలి. ●

## ఒక్క మాట

# యుద్ధాలతో దేశాల ప్రగతి అసాధ్యం

కనుమ ఎల్లారెడ్డి

గాజాలో జరుగుతున్న మారణకాండ రోజురోజుకు ఉధృతం అవుతోంది. హమాస్, ఇజ్రాయెల్ పట్టు వీడటం లేదు. పది నెలలుగా భీకర సమరం సాగుతోంది. ఇజ్రాయెల్ కనికరం చూపడం లేదు. ఎంత మంది పౌరులు మరణించారో లెక్క లేదు. ముఖ్యంగా పసి పిల్లల ఆక్రందనలు, ఆకలి కేకలు విన్న దేశాలు చర్చలతో ఇజ్రాయెల్ మనసు కరుగుతుందని అందరూ ఆశించారు. అందునిమిత్తం హమాస్, ఇజ్రాయెల్ మధ్య శాంతి విలసిల్లాలని, కాల్పులు విరమించాలని, హమాస్ చెరలోని బందీలు విముక్తి కొరకు మూడు దేశాలు ఈజిప్ట్ రాజధాని కైరోలో సమావేశమై చర్చలు జరిపాయి. అయితే హమాస్, ఇజ్రాయెల్ తమ పట్టు వీడలేదు. ఎటువంటి 'రాజీ' ప్రతిపాదన జరగలేదు. దేశాల నేతలు సమావేశం మొక్కుబడిగా సాగింది. ఈ దిశలో ఈదేశాల ప్రయత్నాలను చివరివరకు కొనసాగిస్తామని బందీల విడుదల, కాల్పుల విరమణ అనే అంశంపై మళ్లీ కైరోలోనే సమావేశం అయి ఒక పరిష్కారం కనుగొంటామని, మా చర్చలు ఇరువురికి ఆమోదయోగ్యంగా ఉంటాయని మూడు దేశాల నేతలు చెప్పారు. గత నెలలో నాలుగు రోజులు ఈ సమావేశాలు జరిగాయి. ఈ చర్చలు చాలా ఆశాభావంగా, నిర్మాణాత్మకంగా సాగాయి. అయితే ఇజ్రాయెల్‌పై లెబనాన్ ప్రతికార్చేతో రగిలిపోతోంది. లెబనాన్‌లోని మిలిటెంట్ దళం హెజ్‌బుల్లా మధ్యపోరు భీకరమైంది. ఇది ఇలాఉంటే ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పై ప్రతికారం తీర్చుకుని తీరుతామని, ఇజ్రాయెల్‌పై మా వైఖరి మారదని, ఇజ్రాయెల్‌ను అస్థిర పరిచే వరకు దాడులతో మా చర్యలు ఉంటాయని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ పేర్కొనడం చూస్తే యుద్ధం ఇంకా ముగియలేదని, అందుకు మేము కూడా సిద్ధంగా ఉన్నామని ఇరాన్‌కు మరోసారి మా బలం చూపిస్తామని ఇజ్రాయెల్ ప్రధాని నెతనాహ్యు ప్రకటించారు. టెహరాన్‌లో ఇజ్రాయెల్ జరిపిన దాడికి మేము కూడా సిద్ధంగా ఉన్నామని ఇరాన్ ప్రకటించింది. ఇప్పుడు ఇజ్రాయెల్‌పై హమాస్, లెబనాన్, ఇరాన్ మూడు కూడా దాడి చేసే యోచనలో ఉన్నాయి. మరి అమెరికా, ఈజిప్ట్, ఖతార్ దేశాల సయోధ్య ఏ మేరకు సఫలీకృతమవుతుందో వేచి చూడాలి. ఇప్పుడు ఇజ్రాయెల్ పరిస్థితి ఏ నిర్ణయం తీసుకుంటుందో దానికే తెలియాలి. ముఖ్యంగా అది ఇరాన్ దాడి తట్టుకుని నిలబడుతుందా అనేది ప్రశ్నగా మిగిలింది. హమాస్ ఊరికినే ఉన్నా ఇజ్రాయెల్ మాత్రం హమాస్‌ను అంతం చేయాలి అనే తలంపుతోనే ఉంది. హమాస్‌కు ఇప్పుడు మంచి సమయం దొరికినట్లు అయింది. లెబనాన్, ఇరాన్ దేశాలు ఇజ్రాయెల్‌పై దాడి చేస్తాయని, గాజాలో ఇక కాల్పులు ఉండవని హమాస్ భావిస్తోంది. నెతన్యాహు మాత్రం మా ప్రణాళిక ప్రకారంమాకు ఎవరిపై ఎప్పుడు దాడి చేయాలో తెలుసు అనే దృక్పథంపై ఉంది. అగ్రదేశం అమెరికా ఇజ్రాయెల్‌కే మద్దతుగా కనపడుతోంది. మూడు దేశాల చర్చలు ఫలవంతం కావాలి అంటే ఇజ్రాయెల్‌లో మార్పు రావాలి. అది నెతన్యాహులో ఉంది అనేది ప్రశ్న. నెతన్యాహు మాత్రం దాడికే అనుకూలంగా ఉన్నట్లు కనిపిస్తోంది. లెబనాన్ విషయం పక్కన పెడితే ఇరాన్‌ను తక్కువ అంచనా వేయకూడదు. ఇప్పుడే శాంతిసంస్థ ఐక్యరాజ్య సమితి కూడా రంగంలోకి దిగాలి. లేకపోతే పశ్చిమ ఆసియా తీవ్ర ఉద్రిక్తత ఎదుర్కొంటుంది. మూడు దేశాలు ముందుగా ఇజ్రాయెల్‌ను ఒప్పించాలి. తర్వాత లెబనాన్, ఇరాన్ దేశాలతో ఆ దేశాలే చర్చలు మొదలు పెట్టాలి. చర్చలు జరుగుతున్నప్పుడు ఎవరూ కూడా కవ్వింపు చర్యలకు పాల్పడకూడదు. ఇజ్రాయెల్, ఇరాన్ దేశాలు మానవతా దృక్పథంగా సహకార దిశలో పయనించాలి. ఇజ్రాయెల్ కాల్పులు ఆపితే సగం యుద్ధం ఆగినట్లే. తద్వారా లెబనాన్ ఇరాన్ దేశాలతోకూడా ఇజ్రాయెల్ సహకారం అందించాలి. ప్రతికారాలు, పగలు ప్రస్తుత దేశానికి కూడా మంచిది కాదు. మీరు సయోధ్యకు సహకరించకుంటే దేశాలపై పౌర నివాసాలపై దాడి చేయకూడదు. మీకుయుద్ధం అంటే అంత ఉబలాటమేఉంటే ఈ నిర్జన ప్రదేశంఎంచుకోండి, అక్కడ ఎవరూ నివాసం ఉండరు. ప్రాణనష్టం, దేశాల భవనాలు కూలిపోవు. అక్కడ పరస్పరం దాడులు చేసుకుంటే ఎవరిదిపైచేయో తేలుతుంది అంతేకాని పౌర నివాసాలపై ముఖ్యమైన క్షేత్రాలపై దాడి చేసి ఎందుకు అస్థిరపరుస్తారు. ఆయా దేశాధినేతలు ఆలోచించాలి. భవిష్యత్‌లో ఏ దేశమైనా ఇంకో దేశంపై దాడి చేయాలి అంటే ఓ నిర్జన ప్రదేశం ఎంచుకుని బలాబలాలు తేల్చుకోవాలి. అమాయక ప్రజలను ఎందుకు బలి తీసుకుంటారు. ఇక దేశాలు ఎప్పుడు ప్రగతి సాధిస్తాయి? ఇది రష్యా, ఉక్రెయిన్ దేశాలకు కూడా వర్తిస్తుంది. ఇప్పటికే గాజాలో ఉక్రెయిన్, రష్యా, ఇజ్రాయెల్, ఇరాన్, లెబనాన్ దేశాలు చాలా నష్టపోయాయి. ఆ దేశాల పౌరులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రజలకోసం ప్రభుత్వం అనే విధంగా ఉండాలి కాని ఇటువంటి దాడులు, కాల్పులతో కాదు. ●

# విదేశీ మారక నిల్వల వినియోగంలో భారత్ స్థానమెక్కడ?

డాక్టర్ పి.ఎస్.చారి

ఇటీవలి కాలంలో విదేశీ మారకద్రవ్య నిల్వలు పెరుగుతూ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తున్నాయి. సంవత్సరాలుగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పెరుగుదల, సమాచార సాంకేతికత, సేవా ఎగుమతుల్లో వృద్ధి, వివేకవంతమైన ఆర్థిక విధానాలతో సహా వివిధ అంశాలతో భారతదేశం విదేశీ మారకద్రవ్య నిల్వలు నడపబడుతున్నాయి. భారతదేశంలో విదేశీ మారక నిల్వలు రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియాచే నిర్వహించబడుతాయి. రిజర్వుబ్యాంకు విదేశీ కరెన్సీ ఆస్తులు, రిజర్వు బ్యాంకు ఆధీనంలో ఉన్న బంగారం, భారత ప్రభుత్వం ప్రత్యేక డ్రాయింగ్ రైట్స్, అంతర్జాతీయ ద్రవ్యనిధి రిజర్వు ట్రాంచ్‌పొజిషన్ కలిపి భారతదేశం స్థూల విదేశీ మారక నిల్వలను సూచిస్తాయి. విదేశీ మారక నిల్వలు ప్రాథమికంగా జాతీయ కరెన్సీని స్థిరీకరించడానికి, అంతర్జాతీయ వాణిజ్యాన్ని సులభతరం చేయడానికి, దిగుమతుల కోసం చెల్లించడానికి వాణిజ్య నిల్వలను నిర్వహించడానికి, ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించడానికి ఉపయోగిస్తారు. విదేశీ మారక నిల్వలలో హెచ్చుతగ్గులు కరెన్సీ మార్కెట్ జోక్యాలు, వాణిజ్య బ్యాలెన్స్ మార్పులు, రుణ చెల్లింపులు, ఆర్థిక విధానాలు, షరతులు, స్పెక్యులేషన్ మొదలైన అనేక కారణాల వల్ల సంభవించవచ్చు. ప్రపంచంలో చైనా 3,316,400 మిలియన్ అమెరికా డాలర్లతో విదేశీ మారక నిల్వలను కలిగి మొదటిస్థానంలో ఉంది. 1,235,700 మిలియన్‌లతో జపాన్ రెండవస్థానంలో ఉంది. 802,438 మిలియన్ అమెరికా డాలర్లతో స్విట్జర్లాండ్ మూడవ స్థానంలో ఉంది. భారతదేశం 27 సెప్టెంబరు 2024 నాటికి 704,885 మిలియన్ అమెరికా డాలర్లతో నాల్గవస్థానంలో ఉంది. 1951లో భారత్‌లో విదేశీ మారకద్రవ్య నిల్వలు 2.16 బిలియన్ డాలర్లు మాత్రమే. 1960 నాటికి ఫారెక్స్ నిల్వలు కేవలం 8.6 వారాల దిగుమతులు మాత్రమే సరిపోయేవిధంగా ఉండేవి. 1980లో భారతదేశం వద్ద ఏడు బిలియన్ల అమెరికా విదేశీ మారక నిల్వలు ఉన్నాయి. ఆ సమయంలో చైనా కలిగి ఉన్నదాని కంటే రెట్టింపు స్థాయిలో ఉన్నాయి. 1990లో ఫారెక్స్ నిల్వలు కేవలం 4.8 వారాల దిగుమతులను కవర్ చేశాయి. భారతదేశ విదేశీ



మారకద్రవ్య నిల్వలు 2004లో మాత్రమే 100 అమెరికా బిలియన్ల మైలురాయిని చేరుకున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి 22శాతం క్షీణత కారణంగా 2009 ఆర్థిక సంవత్సరంలో స్పాట్ మార్కెట్‌లలో భారతదేశం 35 బిలియన్ల మేరకు అమెరికా డాలర్లను విక్రయించవలసి వచ్చింది. అదే ఆర్థిక సంవత్సరంలో 2009లో భారతదేశం అంతర్జాతీయ ద్రవ్య నిధి నుండి 6.7 అమెరికా బిలియన్ల డాలర్ల విలువైన 200 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. 2020 జూన్‌లో భారతదేశ విదేశీ మారక నిల్వలు మొదటిసారిగా 500 అమెరికా డాలర్ల బిలియన్ల మార్కును అధిగమించాయి. 2021 జూన్‌లో భారతదేశ విదేశీ మారక నిల్వలు మొదటిసారిగా అమెరికా డాలర్ల బిలియన్ల 600 బిలియన్ల మార్కును అధిగమించాయి. భారతదేశం మొత్తం ఫారెక్స్ నిల్వలు 8 సెప్టెంబర్ 2021న 642.453 అమెరికాడాలర్ల బిలియన్ల ఆల్ టైమ్ గరిష్టస్థాయిని తాకాయి. 2023 సెప్టెంబరు 8నాటికి నిల్వలు 598.89 అమెరికా డాలర్ల బిలియన్లకు క్షీణించాయి. 2024మార్చిలో 642.63 బిలియన్ల అమెరికా డాలర్లకి చేరాయి. 2024 సెప్టెంబరు 27న 704.89 బిలియన్ల అమెరికా డాలర్ల ఆల్‌టైమ్ గరిష్టస్థాయిని తాకాయి. మార్చి 2025 నాటికి నిల్వలు 745-750 అమెరికా డాలర్ల బిలియన్లకు చేరుకోవచ్చని అంచనా. భారతదేశం విదేశీ మారక నిల్వలు ఇప్పుడు ఒక సంవత్సరం అంచనా దిగుమతులకు సరిపోతాయి. ఈ సమయంలో భారత ఆర్థిక వ్యవస్థ పనితీరు సంతృప్తికరంగా ఉంది. కానీ రష్యా, ఉక్రెయిన్ మధ్యయుద్ధాలు, పశ్చిమాసియాలోయుద్ధం, విదేశీ మారకపు రేట్లు, ద్రవ్యోల్బణం రేట్లు, వాతావరణ అత్యవసర పరిస్థితులు మొదలైన వివిధ అంశాలు ఇప్పుడు ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్నాయి. అందువల్ల విదేశీ మారక ద్రవ్యనిల్వల నిరంతర పెరుగుదల కోసం అభివృద్ధి వ్యూహాలను అనుసరించాలి. ఎగుమతులను ప్రోత్సహించడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, పర్యాటకాన్ని పెంచడం, ఆర్థిక వ్యవస్థను వైవిధ్యపరచడం, ప్రభావవంతమైన ద్రవ్య విధానం, విదేశీ రుణ నిర్వహణ, వాణిజ్య ఒప్పందాలను బలోపేతం చేయడం, విదేశీ కరెన్సీ లావాదేవీల్లో పాల్గొనడం వంటివ్యూహాలను అమలు చేయడంద్వారా దేశాలు తమ విదేశీ మారక నిల్వలను పెంచుకోవచ్చు. తమ ఆర్థిక వ్యవస్థలను మెరుగ్గా రక్షించుకోవచ్చు. మొత్తం మీద, పెట్టుబడిదారులలో విశ్వాసాన్ని పెంపొందించడానికి, ప్రపంచ ఆర్థిక ఒడిదుడుకులను తట్టుకొని స్థిరత్వాన్ని నిర్ధారించడానికి బలమైన విదేశీ మారక నిల్వలు అవసరం. ●

# ప్రజావాక్కు



### వైద్య టెస్టులకు అధిక బిల్లులు?

తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు హాస్పిటలలో వైద్య పరీక్షలకు వేల వేల రూపాయలను వసూలు చేస్తున్నారు. రక్తపరీక్షలు, మూత్రపరీక్షలు, ఇతర వైద్యపరీక్షలకు అధిక ఫీజులు వసూలు చేయడం జరుగుతుంది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఏ వైద్యపరీక్షలకు ఎంత ఫీజులు వసూలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించాలి. ప్రతి వైద్యపరీక్షలకు తప్పనిసరిగా రసీదులను ఇచ్చే విధంగా ప్రతి డాక్టర్‌కు ఆదేశాలు జారీ చేయాలి. ప్రైవేట్ ఆస్పత్రిలో చేరిన వారికి వేలు, లక్షలలో బిల్లులు వేయడం వలన ఆర్థికభారం ఏర్పడుతుంది. ప్రభుత్వ హాస్పిటల్‌లో అన్ని వైద్య టెస్టులకు సంబంధించిన పరికరాలు ఉండే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి. వైద్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దు.

-రాపాక రవీందర్, జనగాం

### పెచ్చుమీరుతున్న మృగజాతులు

ఎన్ని చట్టాలు ఉన్నా, కొత్త చట్టాలు వస్తున్నాఎన్ని ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఉన్నా సత్వర న్యాయానికి నోచుకోని ఎన్నో అత్యాచారాలు ఎన్నో హత్యలుఎన్నో కనుమరుగవుతున్న ఆత్మహత్యలు మనం చూస్తున్నాం. చదువుకున్న క్రూర మృగజాతులు మనుషులలో పెచ్చు మీరిపోతున్నారు. ప్రతీ దారుణ సంఘటనలలో రాజకీయ, వ్యాపార, కుల, మత, ప్రాంతీయ, అభిమానాలుపెరిగిపోయి దారుణంగా హింసకు గురై వారి తల్లిదండ్రుల బాధ్యత న్యాయం కోసంపోరాటం ఎంత దారుణంగా ఉంటుందో ఆ భగవంతునికే ఎరుక. దేశం అంతా ఒక్కటై కూస్తున్నా పట్టించుకోని తీరు మన పాలకులకు తగదు. ఒక్కసారి ప్రతీ భారతీయుడు తన కుటుంబానికి ఇది జరిగితే అన్న ఆలోచన వచ్చి చలిస్తే వాడు మనిషి.

- ఎం.సురేష్‌కుమార్, కర్నూలు

### పేదలకు ఇళ్ల పంపిణీ ఎప్పుడు?

చింతకుంట, ఆరెపల్లి, కమానపూర్, బహుపేట డబుల్ బ్రెడూం ఇండ్ల తాళాలు వేసినవి పగులగొట్టి వేరే వాళ్లు అక్రమంగా ప్రవేశించారు. కొన్ని ఇండ్ల కిటికీలను దొంగిలించారు. ఈ ఇండ్లు పేదవారికి ఎప్పుడు కేటాయిస్తారని బీద ప్రజలు కళ్లల్లో ఒత్తులు వేసుకొని తమకు ఇండ్లు కేటాయించాలని ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు గడిచినా ఇప్పటివరకు ఇండ్ల పంపిణీ చేయడం లేదు.

-కె.రామారావు, నల్గొండ

### అడవుల విస్తరణ లక్ష్యం ఏమైనట్టు?

హైదరాబాద్ పట్టణానికి ఊపిరి అందించే దామగుండంను అభివృద్ధి పేరుతో చిదిమేస్తుంటే అడవులను 33 శాతానికి పెంచాలనే లక్ష్యం ఎలాతీరుతుంది. 230కోట్ల మొక్కలు నాటాలని స్ఫూర్తి పెట్టుకున్నారు కదా మరి ఆ స్ఫూర్తి ఆ సంపద అంత మూసీలో పడినట్లేనా? నాలుగో సిటీ అంతర్థాతం ఇదేనా? స్వచ్ఛమైన గాలి పీల్చడం కూడా మానవుల ప్రాథమిక హక్కు అని హైకోర్టు చెప్పింది కదా. ఆ మాటలు కూడా పట్టించుకోరా. ఏ ప్రభుత్వం ఏం మనుషుల ప్రాణాలను పరోక్షంగా తీసివేసే అభివృద్ధి అవసరమా?

-భారత అవినాష్, జనగామ

### రైళ్ల సంఖ్యను పెంచాలి

చాలా రూట్‌లలో అరకొరరైళ్లుఉన్నాయి. ఎన్ని రైళ్లు ఉన్నాయో వేళ్లపై లెక్కించవచ్చు. సామాన్యుడు కోరుకునే రైళ్ల ప్రయాణం కలగా మిగిలిపోతుంది. దగ్గరలో ఉండే జంక్షన్‌ల నుంచి రైళ్లను నడుపుటకు చర్యలు తీసుకోవాలి. ఇంకా కొన్ని పేరు ప్రఖ్యాతులు ఉన్నటువంటి స్టేషన్‌లకు సింగల్ లైన్ మాత్రమే ఉంది. అలాంటి స్టేషన్‌లను జంక్షన్‌లకు సింగల్ లైన్ మాత్రమే ఉంది. అలాంటి స్టేషన్‌లను జంక్షన్‌లుగామార్చాలి. జంక్షన్‌లుగా మార్చడంతో ఉపాధిఅవకాశాలు పెరుగుతాయి. అధునాతన సాంకేతిక రైళ్లనునడుపుతున్న రైల్వేశాఖస్టేషన్‌లనుజంక్షన్‌లుగా మార్చాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### కార్యాలయాల్లో భద్రతను పెంచాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పత్రాలను కాల్చివేసే సంఘటనలు ఇటీవల పెరుగుతున్నాయి. ఈ సంఘటనలు ప్రధానంగా రాజకీయ ప్రేరేపిత, ఇతర కారణాల వల్ల జరుగుతున్నాయని నిపుణులు భావిస్తున్నారు. ఇటీవల విజయవాడలోని ఒక మున్సిపల్ కార్యాలయంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకుంది. ఇక్కడ కొన్ని కీలక పత్రాలు కాలిపోవడంతో ప్రభుత్వం దర్యాప్తు ప్రారంభించింది. కర్నూలులోని రెవెన్యూ కార్యాలయంలో దాడి జరిగిన ఘటనలో పలు కీలక పత్రాలు దగ్ధమయ్యాయి. ఇలాంటి సంఘటనలను నిరోధించడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. సంఘవిద్రోహక శక్తులపై పోలీసు శాఖ, ఇతర నిఘా సంస్థలు దృష్టిని మరింత కేంద్రీకరించాలి. ఈ సంఘటనల్లో పాల్గొన్న వ్యక్తులపై సత్వరమే కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలి.

-కె.రామనాథమ్, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# నేషనల్ కాన్ఫరెన్స్‌కు ఆప్ మద్దతు



**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** హర్యానా ఎన్నికల్లో జరిగిన పార్టీ సీట్లకేటాయింపు వివాదంతో రెండు పార్టీలు ఘోరంగా దెబ్బతిన్న సంగతి తెలిసిందే. ఆప్ కాంగ్రెస్ పార్టీలమధ్య ఈ వివాదం ఇప్పటికీ నలుగుతూనే ఉంది. దీనితో కేజ్రీవాల్ పార్టీ ఇపుడు జమ్ముకాశ్మీర్‌లో బోణీచేయడంతో ఆ పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్‌కు మద్దతివ్వాలని నిర్ణయించింది. దోడా నియోజకవర్గం నుంచి మెహరాజ్ మాలిక్ ఏకైక ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇప్పటికే నలుగురు స్వతంత్ర ఎమ్మెల్యేలు ఒమర్

## ఇండియాకూటమి తీరువల్లనే హర్యానాలో ఓటమి

అబ్దుల్లాకు మద్దతుపలికారు. 90 మంది సభ్యులున్న జమ్ముకాశ్మీర్ అసెంబ్లీలో మెజార్టీ మార్కు సాధించాలంటే 46 మంది అవసరం అవుతారు. ఇప్పటికే ఒమర్ మెజార్టీ మార్కును దాటుకున్నారు. ఎన్సీ సొంతంగా 42స్థానాలు గెలిచింది. కాంగ్రెస్ పార్టీ గతంకంటే అధ్వాన్నంగా పనితీరు చూపించింది. గతంలో 12 స్థానాలు గెలుచుకుంటే ఈసారి ఆరుస్థానాలకే పరిమితం అయింది. దీనిపై ఇండియా కూటమి మిత్రపక్షాల నుంచి కూడా తీవ్రస్థాయిలో విమర్శలు ఎదుర్కొంది. కూటమి మిత్రపక్షం థాకరే శివసేన కాంగ్రెస్ హర్యానా ఓటమిని సమీక్షించుకోవాలని కోరారు. రాష్ట్రనేత భూపీందర్ హూడా నాయకత్వం పనిచేయకపోవడంపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అలాగే హర్యానాలో సీట్ల పంపకాలు తెగనందువల్లనే హర్యానాలో కాంగ్రెస్ ఓటమి పాలయిందని మండిపడ్డారు. ఇటు ఆప్‌తోను అటు సమాజ్‌వాదిపార్టీతోను పొత్తులకు రాకపోవడంవల్లనే పార్టీ ఓటమి పాలయిందన్నారు. మహారాష్ట్రపార్టీలో కూడా ఇదే విధంగా కుమ్ములాటలున్నాయని వాదించింది. ఇపుడు అదే తీరును మహారాష్ట్రలో అనుసరిస్తోంది. శివసేన యుబిటి, కాంగ్రెస్ పార్టీ, శరద్‌పవార్ ఎన్సీపీలు కలిసి పోటీచేసే పరిస్థితులు కనిపించడంలేదు. ఈపరిస్థితులవల్లనే ఇపుడు ఆప్ ఇండియా కూటమికి కాదని తాము కేవలం నేషనల్ కాన్ఫరెన్స్‌కు మాత్రమే మద్దతిస్తున్నట్లు ప్రకటించింది. వాస్తవానికి హర్యానా ఎన్నికల కోసం రాహుల్‌గాంధీతో ఈరెండుపార్టీలు అనేక విడతలు చర్చలు జరిపాయి. ఎలాంటి నిర్ణయాలు రాలేదు. ఇందుకు ప్రధాన కారణం మాజీ సీఎం భూపిందర్‌హూడా వైఖరే కారణ మని విమర్శించాయి. హర్యానా తర్వాత జమ్ముకాశ్మీర్ ఫలితాలు కూడా వెలువడ్డాయి. ఆప్ ఎంపి రాఘవ్‌ఛద్దాకు కాంగ్రెస్‌తో చర్చలు జరిపే బాధ్యతలు అప్పగించారు. అక్కడ కూడా కాంగ్రెస్ ఇదే తీరును ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓటమి చవిచూసింది. దీనిపై రాఘవ్‌ఛద్దా వ్యాఖ్యలు చేస్తూ రెండుపార్టీలకు డీల్ కుదిరితే జమ్ముకాశ్మీర్‌లో పరిస్థితులు వేరుగా ఉండేవన్నారు. ఎన్నికలఫలితాలపై సమగ్ర సమీక్ష నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. పార్టీ బాస్ మల్లిఖార్జున్‌ఖర్గే, రాహుల్ గాంధీ, ఇతర సీనియర్ నాయకులు ఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సమావేశం తర్వాతనే అజయ్ మాకెన్ మాట్లాడుతూ హర్యానాలో అంతర్గత కుమ్ములాటలు, ముఠా వైషమ్యాలపైనా చర్చలుజరిపామని ఎన్నికలసంఘంపైనా తీవ్ర అనుమానాలు వ్యక్తం అవుతున్నట్లు తెలిపారు. పార్టీ తన తీరును మార్చుకుని మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల్లో కలిసి వస్తుందనే భావిస్తున్నామని ఆయన అన్నారు. ఖర్గే ఇప్పటికే జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్‌ను కలిసి చర్చలు జరిపారు. థాకరే శివసేన తరహాలోనే సోరెన్ జార్ఖండ్ ముక్తిమోర్చా కూడా ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీ.

## షిండేతో వాగ్వాదం..బయటకు వెళ్లిపోయిన పవార్ ఆశ్చర్యపోయిన సభ్యులు!



**ముంబయి, అక్టోబరు 11:** మహారాష్ట్రలోని అధికార కూటమి 'మహాయుతి'లో విభేదాలున్నాయంటూ ఇప్పటికే పలుమార్లు వార్తలు వచ్చాయి. తాజాగా ఆ లుకలుకలు బయట పడ్డాయి. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సిఎం అజిత్ పవార్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగినట్లు జాతీయ మీడియా కథనం పేర్కొంది. దీంతో పవార్ క్యాబినెట్ భేటీ నుంచి మధ్యలోనే బయటకు వెళ్లిపోయినట్లు సమాచారం. త్వరలో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో ఓటర్లను ఆకట్టుకునేలా, వేగంగా ప్రజల్లోకి వెళ్లేలా ఉన్నటువంటి కొన్ని పథకాలకు సంబంధించి ప్రతిపాదనలను సిఎం కేబినెట్ భేటీలో సభ్యుల ముందు ఉంచారు. వాటిలో కొన్నింటిని అజిత్ పవార్ వ్యతిరేకించారని, ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుందని సమాచారం. దాంతో అసహనం వ్యక్తం చేస్తూ అజిత్ బయటకు వెళ్లడంతో సమావేశంలో ఉన్నవారంతా ఆశ్చర్యపోయారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పవార్‌ల కుటుంబం కీలకంగా భావించే బారామతి ప్రాంతానికి సంబంధించిన ప్రతిపాదన విషయంలోనే అజిత్ నుంచి వ్యతిరేకత వచ్చినట్లు తెలుస్తోంది. ఒకవైపు, షిండే నాయకత్వంలోనే తాము ఎన్నికలకు వెళతామని ఇప్పటికే కూటమి నేతలు పలుమార్లు ప్రకటనలు చేస్తున్న సమయంలో ఈ వార్తలు రావడం గమనార్హం. ఇక ఈ కథనాలపై అజిత్ పవార్ స్పందించారు. తమ మధ్య ఎలాంటి బేదాభిప్రాయాలు లేవనేలా మాట్లాడారు. సమావేశం ప్రారంభమైన 10 నిమిషాల్లోపే నేను బయటకు వెళ్లలేదు. షిండే, డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ అనుమతితోనే కొద్దిసేపటి తర్వాత బయటకు వచ్చాను. ముందస్తు షెడ్యూల్ ప్రకారం నా విమాన ప్రయాణం నిమిత్తం వచ్చేశాను అని వివరణ ఇచ్చారు. షిండేతో అభిప్రాయ భేదాల అంశంపై వచ్చిన వార్తలపై మాత్రం ఆయన స్పందించలేదు.

# ఇజ్రాయెల్ దాడులతో దద్దరిల్లుతోన్న పశ్చిమాసియా..

## భేటీ కానున్న రష్యా-ఇరాన్ అధ్యక్షులు పుతిన్, మసూద్

**టెహ్రాన్, అక్టోబరు 11:** హెజ్‌బొల్లా అంతమే ఏకైక లక్ష్యంగా ఇజ్రాయెల్ చేస్తున్న భీకర దాడులతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. ఇలా తీవ్ర దాడులు కొనసాగుతున్న వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ భేటీ కానున్నట్లు తెలుస్తోంది. ఇరువురు నేతలు తుర్క్‌మెనిస్థాన్ రాజధాని ఆష్గాబత్‌లో సమావేశం కానున్నారు. ఈ మేరకు రష్యాకు చెందిన పలు మీడియా కథనాలు వెల్లడించాయి. ఇటు, ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం చేస్తుంటే.. అటు ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఇద్దరు నేతలు భేటీ కావడం గమనార్హం. 18వ శతాబ్దానికి చెందిన కవి మాగ్జిమ్‌గులీ పైరగీ 300వ జయంతిని పురస్కరించుకొని జరిగే వేడుకలో భాగంగా వీరు ఆ దేశంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్- ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ బేటీ కానున్నారు. ఈ సమావేశంలో ద్వైపాక్షిక అంశాలు, పశ్చిమాసియాలో అస్థిర పరిస్థితులపైనా చర్చించనున్నట్లు ఆ దేశ మీడియా కథనాల సారాంశం. ఇదే విషయాన్ని ఇరాన్‌కు చెందిన వార్తా సంస్థలు వెల్లడించాయి. ప్రస్తుత ఉద్రికత్తల నేపథ్యంలో రష్యా నుంచి ఇరాన్ సైనిక పరమైన అంశాలు చర్చకురానున్నాయి. రష్యాకు చెందిన ఎస్‌యు-



35 యుద్ధ విమానాలు, అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400 వంటి వాటిని ఇరాన్ కోరుతున్నట్లు పలు కథనాలు పేర్కొన్నాయి. ఇటీవల రష్యా విదేశాంగ మంత్రి ఇరాన్‌లో పర్యటించిన సంగతి విదితమే. యుద్ధాల నేపథ్యంలో రెండు దేశాలు తమ స్నేహబంధాన్ని పెంపొందించుకుంటున్నాయి. ఇటీవల ఇరాన్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ జావేద్ జరీఫ్ మాట్లాడుతూ ఏ సంక్షోభానికైనా యుద్ధం సమాధానం కాదని తాము విశ్వసిస్తున్నట్టు పేర్కొన్నారు. అదేవిధంగా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి అగ్రరాజ్యం తమపై ఆంక్షలు విధించిందని, వాణిజ్యపరమైన అవకాశాలు మూసేసిందని విమర్శలు చేశారు. తాము వ్యాపార సంబంధాలు పెంపొందించుకుంటునా ్నమని అందులో భాగంగానే రష్యాతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తున్నామి వ్యాఖ్యానించారు.

# అమెరికా విదేశాంగ మంత్రితో ప్రధాని మోడీ భేటీ



**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** ఆసియాన్ సదస్సులో పాల్గొనేందుకు లావోస్ వెళ్లిప్రధానిమోడీ అక్కడ అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్‌ను కలుసుకుని చర్చలుజరిపారు. అమెరికాలో పెనుతుపాను హరికేన్‌వల్ల భారీనష్టం జరిగింది. తుపాను మృతులకు ప్రధాని మోడీ తన సంతాపాన్ని ప్రకటించారు. భారత్ అమెరికాల మధ్య ఉన్న పటిష్టమైన బంధానికి నిదర్శనంగానే ఈభేటీ జరిగిందని అన్నారు. ద్వైపాక్షిక బంధాలు, పరస్పర సహకారం, ప్రాంతీయ అంశాలు అనేకం తమ చర్చల్లో ప్రస్తావనకు వచ్చినట్లు భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. ప్రపంచ వ్యాప్తంగాను, ప్రాంతీయంగాను ఎదురవుతున్న సవాళ్లను సమిష్టికృషితో ఎదుర్కొనేందుకు ఇరుపక్షాలు అంగీకరించినట్లు విదేశాంగ ప్రతినిధి వివరించారు. ఇదే సదస్సులో న్యూజిలాండ్, జపాన్‌ప్రధాన మంత్రులు కూడా పాల్గొన్నారు. కొత్తగా నియమితులయిన ప్రధాని షిగేరు ఇషిబాను ప్రధానిమోడీ అభినందించారు. జపాన్ ఇషిబా నాయకత్వంలో జపాన్ మరింత ఉన్నత శిఖరాలకు వెళుతుందని ఆయన అన్నారు. న్యూజిలాండ్‌ప్రధాని క్రిస్టఫర్ లక్సన్‌తోకూడా ప్రధానిమోడీ మొట్టమొదటిసారిగా భేటీ అయ్యారు. అంతర్జాతీయ సౌరకూటమిలో చేరేందుకు న్యూజిలాండ్ ముందుకురావడాన్ని ప్రధాని స్వాగతించారు. అలాగే కివీస్ ప్రధానిని భారత్‌కు రావాలని ఆయ ఆహ్వానించారు. ఆసియాన్ సదస్సులో కీలకప్రసంగంచేసిన ప్రధానిమోడీ పదిసూత్రాల ప్రణాళికను ప్రకటించారు. లావోస్ సదస్సు అనంతరం 2024నుంచి ఆసియాన్‌చైర్ స్వీకరిస్తున్న భారత్ తన యాక్ట్ ఈస్ట్‌పాలసీ అమలుచేసి కూడా పదేళ్లు అవుతున్నది. ఆసియాన్ భారత్ సమగ్ర భాగస్వామ్యం మరింత శక్తివంతం కావాలని, భౌగోళికంగాను, డిజిటల్; సాంస్కృతిక, ఆధ్యాత్మికంగా కనెక్టివిటీ మరింతపెరగాలన్నారు. సైబర్ నేరాలు నియంత్రణ, డిజాస్టర్, సరఫరా చెయిన్, ఆరోగ్యం, వాతావరణ పరిరక్షణ అంశాల్లో ఆసియాన్‌తో కలిసి భారత్‌ముందుకు వెళుతుందని అన్నారు.

# నిరవధిక నిరాహార దీక్షను కొనసాగిస్తున్న కోల్‌కతా వైద్యులు

## ఒకరి పరిస్థితి విషమం

**కోల్‌కతా, అక్టోబరు 11:** పశ్చిమబెంగాల్‌లోని ఆర్‌జికర్ ప్రభుత్వ ఆసుపత్రిలో హత్యాచార ఘటన వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జూనియర్ వైద్యులు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష శుక్రవారంతో ఆరో రోజుకు చేరుకుంది. కాగా ఈ దీక్షలో పాల్గొన్న వైద్యుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆసుపత్రికి చెందిన వైద్యాధికారులు పేర్కొన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కొందరు జూనియర్ వైద్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా అక్టోబర్ 5 సాయంత్రం నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. వారిలో ఒకరైన అనికేత్ మహతో ఆరోగ్యపరిస్థితి క్రమంగా క్షీణిస్తూ వచ్చింది. దీంతో గురువారం రాత్రి అతడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా ప్రస్తుతం ఆ వైద్యుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. అతడి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించడానికి అయిదుగురు సభ్యులతో కూడిన మెడికల్ బోర్డును ఏర్పాటుచేశామన్నారు. ఇక్కడే నిరాహా రదీక్షలో పాల్గొన్న మరో ఆరుగురు వైద్యుల ఆరోగ్యం కూడా క్షీణిస్తున్నట్లు జూనియర్ వైద్యు లు పేర్కొన్నారు. వారికి వెంటనే వైద్యం అందించడానికి దీక్ష ప్రాంతంలో ఐసియు అంబు లెన్స్, ఇతర వైద్యపరికరాలను ఏర్పాటు చేశామన్నారు. తమ డిమాండ్లను రాష్ట్ర ప్రభు త్వం పూర్తిగా పరిష్కరించేవరకు నిరాహార దీక్ష కొనసాగుతుందని వారు పునరుద్ఘాటించారు. ఈ దీక్షలో పాల్గొన్న వైద్యుల్లో ఎవరికి ఏం జరిగినా దానికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అలాగే నార్త్ బెంగాల్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న మరో ఇద్దరు జూనియర్ వైద్యులు కూడా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లుగా అక్కడి వైద్యులు తెలిపారు. జూనియర్ వైద్యుల ఆరోగ్య



పరిస్థితిపై సీని యర్ వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ యువ వైద్యులే మన భవిష్యత్తు. వీరు న్యాయం కోసం నిరాహారదీక్ష చేస్తున్నా ప్రభుత్వం ఏమీ పట్టనట్లుగా వ్యవ హరిస్తోంది. పరిస్థితి చేయిదాటే లోపే అధికారులు వేగంగా చర్యలు తీసుకోవాలి అని ఓ సీనియర్ డాక్టర్ బెంగాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోల్‌కతాలోని ఆర్జీకర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలు కొనసాగించారు. సిఎం మమతా బెనర్జీ తమ డిమాం డ్లను నెరవేర్చేందుకు హామీ ఇవ్వడంతో 42 రోజులపాటు కొనసాగిన నిరసనలు విరమించి గత నెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు.

అయితే ప్రభుత్వం నుంచి సానుకూల చర్యలు లేకపోవడంతో నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు.

## కమలాహారిస్‌కు మద్దతుగా త్వరలో ఎఆర్ రెహమాన్ కచేరి



**వాషింగ్టన్, అక్టోబరు 11:** అమెరికా అధ్యక్ష ఎన్నికలు దగ్గరపడుతుండటంతో డెమోక్రటిక్ అభ్యర్థిగా కమలా హారిస్ ప్రచారాల్లో దూకుడు పెంచారు. తరచూ పలు ప్రచార సభల్లో పాల్గొంటూ ప్రజలు మద్దతు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో 'ద ఏషియన్ అమెరికన్ పసిఫిక్ ఐ లాండర్స్' (ఎఎపిఐ) నిధుల సేకరణ బృందం కీలక ప్రకటన చేసింది. త్వరలో కమలాహారిస్‌కు మద్దతుగా ఏర్పాటు చేస్తున్న ఓ సభలో సంగీత దర్శకుడు ఎఆర్ రెహమాన్ కాన్సర్ట్ ఉంటుందని వెల్లడించింది. అయితే కాన్సర్ట్ తేదీని ఇంకా ఖరారు చేయలేదని పేర్కొంది. కాగా ఈ విషయమై ఎఆర్ రెహమాన్ ఇప్పటివరకు ఏ పోస్టు చేయలేదు. కాగా పలు కారణాల వల్ల ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ అమెరికా అధ్యక్ష రేసు నుంచి వైదొలగడంతో అనూహ్యంగా హారిస్‌కు అధ్యక్ష అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం వచ్చింది. డెమోక్రాట్లు సైతం ఆమెకు మద్దతు ఇవ్వడంతో అధ్యక్ష ఎన్నికల బరిలో దిగారు. మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పోలిస్తే అభ్యర్థి రేసులో గెలుపు అవకాశాలు హారిస్‌కే ఎక్కువగా ఉన్నట్లు వివిధసర్వేలు వెల్లడించాయి.

## ఇండిగో విమానంలో మహిళపట్ల అసభ్యప్రవర్తన

### చెన్నైకి రాగానే అరెస్టు చేసిన పోలీసులు

**చెన్నై, అక్టోబరు 11:** ఢిల్లీ నుంచి చెన్నై వస్తున్న ఇండిగో విమానంలో ఒక మహిళాప్రయాణీకురాలిపట్ల అసభ్యంగా ప్రవర్తించినందుకు గాను 45 యేళ్ల వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాజేశ్‌శర్మ అనే వ్యక్తి వృత్తిరీత్యా మార్బుల్ టైల్‌లేయర్‌గా పనిచేస్తుంటాడు. విమానంలో మహిళపట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో చెన్నై ఎయిర్‌పోర్టుకు రాగానే ఆతడిని ఎయిర్‌పోర్టు పోలీసులకు అప్పగించారు. జైపూర్, ఢిల్లీ ట్రిప్‌ల తర్వాత ఆమె తిరుగు ప్రయాణంలో ఇంటికి వెళుతుండగా ఇండిగో విమానంలో తన సీటు వెనక కూర్చుని ఉన్న నిందితుడు ఆమను





అసభ్యంగా తాకుతూ వికృతచేష్టలకు పాల్పడ్డాడని ఆమె పోలీసులకు ఫిర్యాదుచేసింది. చెన్నైకు రాగానే ఎయిర్‌పోర్టు పోలీసులకు ఆమె లిఖితపూర్వక ఫిర్యాదు చేసింది. అయితే ఈ సంఘటనకు సంబంధించి ఇండిగో ఎయిర్‌లైన్స్ మాత్రం ఎలాంటి ప్రకటన చేయక పోవడం గమనార్హం.

## ఆర్టిలరీ సెంటర్‌లో తుపాకులు పేలి ఇద్దరు అగ్నివీర్‌లు మృతి



**నాశిక్, అక్టోబరు 11:** కాల్పులపై శిక్షణ తీసుకుంటున్న సమయంలో మహారాష్ట్రలోని నాశిక్ సెంటర్‌లో ప్రమాదవశాత్తూ పేలి ఇద్దరు అగ్నివీర్‌లు మృతిచెందారు. నాశిక్‌రోడ్డుప్రాంతంలోని ఆర్టిలరీ సెంటర్‌లో ఈ ప్రమాదంజరిగింది. అగ్నివీర్‌ల టీమ్ ఒకటి ఇండియన్ ఫీల్డ్‌గన్ వద్ద కాల్పులపూ శిక్షణ తీసుకుంటున్నది. వీటిలో ఒక షెల్ పేలడంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. వారిని దేవ్‌లాలిలోని ఎంహెచ్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే వారు మృతిచెందారని ప్రకటించారు. హవల్దార్ అజిత్‌కుమార్ ఫిర్యాదువేరకు ప్రమాదవశాత్తూ జరిగిన మరణంగా దేవ్‌లాలి క్యాంప్ పోలీసులు కేసు నమోదు చేసారు. తదుపరి దర్యాప్తు చేస్తున్నట్లు దేవ్‌లాలి క్యాంప్ అధికారులు వెల్లడించారు.

# కొడుకులు, కూతుళ్ల బెదరింపులతో తల్లిదండ్రుల ఆత్మహత్య

**నాగౌర్(రాజస్థాన్), అక్టోబరు 11:** చిప్పచేతికిస్తాం పోయి అడుక్కోండి మా ఆస్తులు మాకివ్వాల్సిందే అంటూ తల్లితండ్రులను వేధించడంతో వారిద్దరూ ఆత్మ హత్యకు పాల్పడిన ఘోర ఉదంతం వెలుగులోకి వచ్చింది. చనిపోతూ చనిపోతూ తమ బాధను మొత్తం ఒక కాగితంపై రాసి గోడకు అంటించి చనిపోవడంతో ఈ ఉదంతం బయటపడింది. తల్లితండ్రుల పేరిట ఉన్న ఆస్తిని లాక్కునేందుకు కొడుకులు కోడళ్లే తమపట్ల రాక్షసులుగా మారడాన్ని ఆ వృద్ధ దంపతులు జీర్ణించుకోలేకపోయారు. మరణం ఒక్కటే మార్గమని భావించుకుని ఆత్మహత్య చేసుకున్నారు. హజారిరామ్ బిష్ణోయ్(70), 68 ఏళ్ల భార్య చావలిదేవిలు నాగౌర్‌లోనే ఉంటున్నారు. ఇంటిలో ఉన్న వాటర్‌ట్యాంక్‌లో వారిద్దరి మృతదేహాలు బయటపడ్డాయి. వారికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు. వారి రెండుపేజీల ఆత్మహత్యకు గలకారణాలు వివరించిన లేఖను వారి ఇంటి గోడకు అంటించారు. వారి కొడుకుల్లో రాజేంద్ర అనే కొడుకు తమను మూడుసార్లు కొట్టాడని, మరో కొడుకు సునీల్ రెండుసార్లు కొట్టాడని వాపోయారు. కొడుకులే కాదు కూతుళ్లు కూడా తమపై దాడిచేసారని నిద్రపోయినపుడు చంపేస్తామంటూ బెదిరించారని లేఖలో వివరించారు. రాజేంద్ర ఆతని భార్య రోష్ని, సునీల్ ఆతని భార్య అనిత, కుమారుడు ప్రణవ్‌లతోపాటు కుమార్తెలు మంజు, సునీతలతోపాటు మరికొందరు బంధువులు వారిపై దౌర్జన్యాలుచేస్తున్నట్లు వివరించారు. మొత్తం ఆస్తులన్నింటినీ వారిపేరిట ఉంచాలని పేర్కొం టున్నారని వారు వాపోయారు. ఇప్పటికే మూడు ప్లాట్లను వారిపేరిట బదలాయించుకున్నారని, రాజేంద్ర పేరిట కారును బదలాయించారని, కర్నికాలని లోని ఇంటిని మంజు సునీతపేరిట మార్చుకున్నారని వివరించారు. తమకు తిండికూడా పెట్టడంలేదని, ఫోన్లుచేసి రోజూ దూషిస్తున్నారని, తన కొడుకు అయితే చిప్ప తీసుకుని రోడ్లపైకి వెళ్లి అడుక్కోండి నీకు తిండిపెట్టను, ఎవరికైనా చెపితే చంపేస్తానని బెదిరించాడని లేఖలో రాసారు.

ఈకేసుపట్ల నాగర్ ఎస్పీ నారాయన్ తోగాస్ మాట్లాడుతూ సమాచారం అందిందని హజారిరామ్, చావాలి దేవి ఇంటిని తనిఖీ చేసామని, వాటర్‌ట్యాంక్‌లో వారి మృతదేహాలు లభిం చాయన్నారు. హజారిరామ్ పాకెట్‌లో ఇంటితాళం ఉందని, ఫోరెన్సిక్ టీమ్ సాక్ష్యాలు సేకరించిందన్నారు. సిసిటివి కెమేరా వివరాలను తీసుకున్నామని, పోస్టుమార్టంకు మృతదేహాలను పంపించి స్యూసైడ్ నోట్‌ను కూడా రికవరీ చేసామన్నారు.

## ట్రంప్ ఎన్నికల ఎరపై కేజ్రీవాల్ చురక

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** అమెరికాకు అధ్యక్షుడిగా ఎన్నికైన వెంటనే విద్యుత్ ఛార్జీలు సగానికి తగ్గిస్తానని డొనాల్డ్ ట్రంప్ ఇచ్చిన హామీపై ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలనాత్మక వ్యాఖ్యలు చేశారు. అమెరికాకు అధ్యక్షుడిగా ఎన్నికైన ఏడాదిలో ఇంధన, విద్యుత్ ఛార్జీలు సగానికి తగ్గిస్తా. మన విద్యుత్ సామర్థ్యం ద్విగుణీకృతమయ్యే చర్యలు చేపడతా. దీనివల్ల ద్రవ్యోల్బణం తగ్గుతుంది. ఇలాంటి చర్యలతో అమెరికా, అందులోనూ మిచిగాన్‌లో మరీ వ్యాపారావకాశాలు మెరుగవుతాయి అని సోషల్ మీడియాలో డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. 'విద్యుత్ బిల్లులు సగానికి తగ్గిస్తానని ట్రంప్ ప్రకటించారు. ఉచిత తాయిలాలు అమెరికా వరకూ వెళ్లాయి' అని కేజ్రీవాల్ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆప్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తోంది. ఎన్నికల సమయంలో చాలా పార్టీలు ఇదే విధమైన ప్రకటనలు చేశాయి. ఈ హామీలు విజయావకాశాలను మెరుగు పరచిన సందర్భాలూ ఉన్నాయి. తాజాగా కేజ్రీవాల్ ఎన్డీఏ పాలిత



రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తే గనక, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాను నరేంద్ర మోడీకి మద్దతుగా ప్రచా రం చేస్తానని వ్యాఖ్యలు చేశారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, అవినీతి అంటే డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలే అనే సంగతి ప్రజలకు పూర్తిగా అర్థమైందని ఎద్దేవా చేశారు. బిజెపి గనక అధికారంలోకి వస్తే, ఆప్ ప్రభుత్వం అందిస్తోన్న ఉచిత పథకాలకు గండి పడినట్లేనని విమర్శలు కురిపించారు. ఎన్నికల్లో విజయావకాశాల కోసమే కేజ్రీవాల్ ఉచిత పథకాల ఎర వేస్తు న్నారని బిజెపి ఎన్నోసార్లు పేర్కొన్నది. పేదల సంక్షేమం కోరుకుని మాత్రమేతాను ఉచిత పథకాలను అమలు చేస్తున్నానని కేజ్రీవాల్ సమర్థించుకున్నారనేది విదితమే.

# భారత్‌లో చొరబాటుకు 150 మంది ఉగ్రవాదులు రెడీ: బిఎస్‌ఎఫ్ ఐజి వెల్లడి

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** జమ్ముకాశ్మీర్‌తోసహా భారత దేశంలోని ఇతరప్రాంతాలను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకోవచ్చని ఒక సీనియర్ బిఎస్‌ఎఫ్ అధికారి షాకింగ్ సమాచారం ప్రకటించారు. సుమారు 150 మంది ఉగ్రవాదులు జమ్ముకాశ్మీర్‌లోకి చొరబడేందుకు ప్రయత్నిస్తున్నారని బిఎస్‌ఎఫ్ ఇన్‌స్పెక్టర్‌జనరల్ అశోక్ యాదవ్ తెలిపారు. శీతాకాలం సమీపిస్తున్న తరుణంలో 150 మందికిపైగా ఉగ్రవాదులు సరిహద్దు వెంబడి లాంచ్‌ప్యాడ్‌వద్ద భారత సరిహద్దుల్లోకి ప్రవేశించేందుకు ప్లాన్‌చేస్తున్నారని ఆయన వెల్లడించారు. సరిహద్దుభద్రతాదళం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని అలాంటి ప్రయత్నాలను విఫలంచేస్తామన్నారు. శీతాకాలం సమీపిస్తున్న తరుణంలో లోయలోకి చొరబడేందుకు సుమారు 150 మంది ఉనరగవాదులు నియంత్రణరేఖ వెంబడి ఉన్న లాంచ్‌ప్యాడ్‌లపై కూర్చున్నట్లు సమాచారం. అయితేభద్రతా దళాలు వారి ప్రయత్నాలను విఫలంచేసేందుకు సిద్ధం అయ్యాయి. జమ్ముకాశ్మీర్‌ఫ్రాంటియర్ బిఎస్‌ఎఫ్ ఐజి అశోక్‌యాదవ్‌మాట్లాడుతూ చొరబాటు యత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. వివిధ ఏజెన్సీలనుంచి తమకు అందుతున్న నిఘా ఆధారంగా సరిహద్దులో బలమైన వ్యూహం ఏర్పాటుచేసేందుకు సైన్యంతో సమన్వయం చేసుకుంటున్నట్లు తెలిపారు. లాంచ్ ప్యాడ్‌లోని ఉగ్రవాదులును కూడా జాగ్రత్తగా పరిశీలిస్తున్నామన్నారు. నియంత్రణ రేఖ వెంబడి కొన్ని గ్రామాలు తంగ్‌ధర్, కెరాన్ సెక్టార్లు వంటి కొన్ని సమస్యాత్మకప్రాంతాలున్నాయి. కొంతమంది మహిళలను కొరియర్లుగా ఉపయోగించుకునే అవకాశం ఉన్నందున భద్రతా బలగాలు మొబైల్ బంకర్లను, మహిళాసైనికులను కూడా మొహరించినట్లు తేలింది. ఆయుధ నిర్వహణ, కాల్పులు, ఫీల్డ్‌క్రాఫ్ట్, వ్యూహాలు,



ఓర్పు కార్యకలాపాలు వంటి సరిహద్దు నిర్వహణ యొక్క సాంప్రదాయక అంశాల్లో మాత్రమే కాకుండా తాజా సాంకేతికతతో కూడా సైనికులకు శిక్షణ ఉండేలా దళం కృషిచేస్తుందని బిఎస్‌ఎఫ్ అధికారి తెలిపారు.

ఎన్నికలకు ముందువరకూ కూడా జమ్ముకాశ్మీర్‌లోని పూంఛ్; రాజౌరి, అనంతనాగ్, ఉధంపూర్ వంటిప్రాంతాల్లో మిలిటెంట్లు కొందరు స్థానిక యువకులను ప్రేరేపించి ఉగ్రకార్యకలాపాలకు ప్పాలడే కుట్రలుచేసారు. అయితే వారిప్రయత్నాలన్నింటినీ వమ్ము చేసారు. జమ్ముకాశ్మీర్ పోలీసులు, ఆర్మీ, బిఎస్‌ఎఫ్, సిఆర్‌పిఎఫ్ వంటి పారా మిలిటరీ దళాలు నిత్యం గాలింపులు చేపడుతుండటంతో సుమారు పదిమందికిపైగా ఉగ్రవాదులు హతమయిన సంగతి తెలిసిందే.

## స్కూటర్ మెకానిక్‌కు రూ.25కోట్ల లాటరీ

**బెంగళూరు, అక్టోబరు 11:** కర్ణాటకకు చెందిన స్కూటర్ మెకానిక్ ఆల్తాఫ్ పాషాకు కేరళ ప్రభుత్వం నిర్వహించే తిరు ఓనమ్ లాటరీలో ఏకంగా రూ.25 కోట్లు దక్కాయి. కేరళలోని స్నేహితుడి దగ్గరకు వెళ్లినపుడు అల్తాఫ్‌ప్రతిసారి అక్కడ లాటరీ టికెట్లు కొనడం అలవాటు. ఇటీవలే అక్కడికి వెళ్లిన అల్తాఫ్ వాయనాడు జిల్లా సుల్తాన్ బాతెరిలో రూ.500పెట్టి రెండు టికెట్లు కొనుగోలుచేసాడు. ఇలా 15ఏళ్లుగా లాటరీ టికెట్లు కొంటున్నాడు. ఈ ఏడాది కూడా ఫ్రెండ ద్వారా రెండు టికెట్లు రూ.500 చొప్పున కొనుగోలుచేసాడు. ఓ టికెట్ స్నేహితుడికి ఇద్దామనుకున్నా భార్య అడ్డు కోవడంతో ఆగిపోయాడు. అదే టికెట్‌కు అదృష్టం వరిస్తుందేమో అని చెప్పడంతో ఆగిపోయాడు. అర్థాంగి అడ్డుకున్నటుగానే ఆ టికెట్‌కు రూ.25 కోట్ల బహుమతి వచ్చింది. ఈనెల 9న తిరువనంతపురంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రమత్రి లాటరీ డ్రాతీసారు. అల్తాఫ్‌కు మొదటి బహుమతి వచ్చింది. అల్తాఫ్ కొన్న టిజి 43422 నంబర్ టికెట్ ఏకంగా రూ.25 కోట్లు గెలుచుకున్న విషయాన్ని వాయనాడుజిల్లా పనమారమ్‌లోని లాటరీ నిర్వాహకులు ఫోన్‌చేసి చెప్పారు. మొదట్లో నమ్మలేదు. కానీ తర్వాత నిజమేనని బంధువులు చెప్పడంతో ఎగిరి గంతేసాడు.

## 15న నాయబ్‌సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం

**చండీఘర్, అక్టోబరు 11:** హర్యానా ఎన్నికల్లో బిజెపి వరుసగా మూడోసారి విజయం సాధించడంతో ముఖ్యమంత్రిగా రెండోసారి నాయబ్ సింగ్ సైని పదవీబాధ్యతలు చేపట్టనున్నారు. ఈనెల 15వ తేదీ మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేస్తారని నేతలు చెపుతున్నారు. రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదిమంది సభ్యులతోకూడిన కమిటీని ఏర్పాటుచేసింది. ఈ కమిటీకి పంచకుల జిల్లా కమిషనర్ నేతృత్వం వహిస్తారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ బిజెపి పాలిత రాష్ట్రాలముఖ్య మంత్రులతో సహా ఇతర అగ్రనేతలుప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యే అవకాశం ఉంది. అయితే మార్చిలో సీఎంగా మనోహర్‌లాల్ ఖట్టర్ స్థానంలో సీఎంగా నాయబ్ సింగ్ బాద్యతలు చేపట్టారు. హర్యానాలోని ప్రధాన ఓటు బ్యాంకు అయిన ఒబిసి కేటగిరి నుంచి సైని వచ్చారు. గత దశాబ్దంపాటు అధికార వ్యతిరేకతతోపాటు ఎగ్జిట్‌పోల్ అంచనాలకు వ్యతిరేకంగా బిజెపిలో హర్యానా హ్యాట్రిక్ విజయం సాధించడంలో ఆయన కీలకంగా పనిచేసారు. రాష్ట్రంలోని 90 అసెంబ్లీ సీట్లలో భారతీయ జనతాపార్టీ 48 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోంది. ఇక కాంగ్రెస్ 37 సీట్లతోనే సరిపెట్టుకుంది.

పారిశ్రామికవేత్త సావిత్రి జిందాల్‌తో సహా ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు బిజెపికి మద్దతివ్వడంతో బిజెపి మెజార్టీ మార్కును దాటేసి 52 సీట్లకు పెరిగింది.

# క్రీడలను ప్రోత్సహించేలా ఇంటెగ్రేటెడ్ స్కూళ్లు




## విద్యతోపాటు నైపుణ్యాల పెంపుదలకు ప్రాధాన్యత

### పొన్నెకల్ వద్ద 'యంగ్ ఇండియా' స్కూల్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం రూరల్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** జిల్లాలోని బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల,గృహ నిర్మాణశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ వద్ద చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నాయకత్వంలో శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా 28 ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లకు శంకుస్థాపనలు చేసుకుంటున్నామని పాలేరు నియోజకవర్గంలోని ముందుగా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. విద్య,వైద్యం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. రూ.657కోట్లు ఖర్చు చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన చేశామన్నారు. పేద ప్రజల పిల్లలు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య అందుకునే దిశగా 125 నుంచి 150 ఓట్లు ఖర్చు చేసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, నేడు మొదటి విడతలో 28 పాఠశాలలకు శంకుస్థాపన చేస్తున్నామన్నారు. విద్యతో పాటు క్రీడలను ప్రోత్స హించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో కల్పించడం జరుగుతుందన్నారు. 25 ఎకరాల విస్తీర్ణంలో క్రికెట్, పుట్‌బాల్, బాస్కెట్‌బాల్, టెన్నిస్ వంటి క్రీడలు ఆడేందుకు వీలుగా అవసరమైన మైదానాలు, కోర్టులు ఏర్పాటు చేస్తామన్నారు. సుమారు 2750 నుంచి 3వేల మంది విద్యార్థులు ఉండే విధంగా వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.

విద్యతో పాటు యువతకు అభిరుచి ఉన్న రంగాల్లో అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటి ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహేంద్ర చైర్మన్‌గా ఏర్పాటు చేసిందని, దీని భవన నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి పోర్త్ సిటీలో శంకుస్థాపన చేశారని, ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలో కూడా శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెట్ రెసిడెన్షియల్ పాఠశాలల వంటి సౌకర్యం ప్రపంచంలో ఎక్కడా లేదని ఇది చాలా ప్రత్యేకమైందని ఎస్సీ,ఎస్టీ,బీసి,మైనారిటీ వర్గాల పిల్లలు ఒకే చోట చదువుకునేందుకు అవసరమైన సౌకర్యాలతో ప్రభుత్వం దీన్ని నిర్మిస్తుందన్నారు.

# లక్ష్యశుద్ధితో పోరాడితే విజయం తథ్యం

### ప్రజలకు మంత్రి కొండా సురేఖ దసరా శుభాకాంక్షలు

**హైదరాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** లక్ష్య శుద్ధితో పోరాడితే ఎప్పటికైనా విజయం తథ్యమని రాష్ట్ర అటవీ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంత్రి కొండా సురేఖ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా రోజున శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం, పవిత్రమైన జమ్మి చెట్టుకు పూజలు చేయడం, జమ్మి ఆకును బంగారంగా పంచుకుంటూ అలయ్ బలయ్ తీసుకుంటూ ప్రేమానురాగాలను చాటడం తెలంగాణకు ప్రత్యేకమైన దసరా పండుగ విశిష్టత అని పేర్కొన్నారు. జగన్మాత దయతో తెలంగాణ రాష్ట్రం అగ్ర పథాన ముందుకు సాగాలని, ఈ విజయ దశమి పండుగ ప్రజలకు సకల విజయాలు చేకూర్చాలని ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు.

# దసరాకు భారీగా మద్యం విక్రయాలు

### 10 రోజుల్లో ఎక్సైజ్ శాఖకు రూ.852 కోట్ల ఆదాయం

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకునే దసరా పండుగ ఎక్సైజ్ శాఖకు కాసుల పంట పండిస్తోంది. ఈ పండుగకు సాధారణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ ఏటా మద్యం విక్రయాలు భారీ స్థాయిలో జరుగుతాయి. అయితే, ఈ ఏడాది పది రోజుల్లోనే రూ.852.40 కోట్ల ఆదాయం ఎక్సైజ్ శాఖకు సమకూరడం గమనార్హం. గత ఏడాది అక్టోబర్ నెల 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు రాష్ట్రంలో రూ.800.01 కోట్ల మద్యం విక్రయాలు జరుగగా, ఈ ఏడాది అదే సమయంలో అదనంగా రూ.52.40 కోట్ల ఆదాయం అంటే మొత్తం రూ.852.40 కోట్ల ఆదాయం ఎక్సైజ్ శాఖకు సమకూరింది. ఇక జిల్లాల వారీగా చూస్తే రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్ డీపీఈవో పరిధిలో రూ.60.55 కోట్లు, ఆ తరువాత శంషాబాద్ రూ.59.64 కోట్లు, ఆ తరువాత మేడ్చల్ రూ.55.53 కోట్ల ఆదాయంతో మూడో స్థానంలో నిలిచాయి. కాగా, దసరా పండుగ సందర్భంగా మద్యం విక్రయాలు గత నాలుగు రోజులుగా భారీ స్థాయిలో జరిగినట్టు ఎక్సైజ్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ వంటి నగరాల్లో మందుబాబులు మద్యం దుకాణాల ముందు భారీగా క్యూ కట్టారు. ఇదిలా ఉండగా, దసరా పండుగను మద్యం విక్రయాలు భారీ స్థాయిలో జరుగుతాయన్న అంచనాతో ముందుగానే బేవరేజెస్ కార్పొరేషన్ మద్యం ఉత్పత్తి కూడా భారీస్థాయిలో చేపట్టింది.

# ప్రభుత్వ ఉద్యోగులకు మెరుగైన హెల్త్ స్కీం

### రూపకల్పన దిశగా ప్రభుత్వం కసరత్తు

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త :** తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్ దారులు, జర్నలిస్టులకు మెరుగైన హెల్త్ స్కీం రూపకల్పన దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఏ కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లినా తక్షణమే నగదు రహిత ఉచిత వైద్యం అందేలా చర్యలు చేపడుతోంది. ఈ హెల్త్ స్కీంపై ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం హడావుడిగా జీవో చేసింది. దీంతో ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్‌దారులకు ఎలాంటి ప్రయోజనం కలుగలేదు. దీంతో ఈ పథకం పకడ్బందీగా అమలు జరిగేలా ప్రభుత్వం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. నగదు రహిత ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలా లేక బీమా పద్ధతిలో అమలు చేయలా అనే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అయితే, ఉద్యోగుల నుంచి కంట్రిబ్యూషన్ తీసుకోవాలా ? వద్దా ? అనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. దీనిపై ఉద్యోగుల అభిప్రాయం తీసుకుని వారు కోరుకున్నట్లుగా ఈ పథకానికి రూపకల్పన చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. కాగా, గత ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ఉద్యోగులు, పింఛనర్ల కోసం ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసింది. దీని ద్వారా ఉద్యోగులు, పింఛనర్లతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా ప్రయోజనం కలిగేలా మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ పథకం నిర్వహణకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో బోర్డును ఏర్పాటు చేశారు. నూతన హెల్త్ స్కీం విధానంలో ఉద్యోగులు, పింఛనర్లు, కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు లభిస్తాయని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అది అమలుకు నోచుకోలేదు. ఈ పథకం అమలుకు ప్రత్యేక ట్రస్టు ఏర్పాటు చేసి ఉద్యోగులు, పెన్షనర్లు, నుంచి కొంత మొత్తాన్ని, అంతే మొత్తంలో ప్రతీ నెలా ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటుగా జమ చేయాలని చెప్పింది. అయితే, గత ప్రభుత్వంలో రూపొందించిన కొత్త హెల్త్ స్కీం అమలుకు నోచుకోకపోవడంతో పాటు ఉద్యోగులు, పింఛన్‌దారులు గ్రాంట్‌గా కొంత మొత్తాన్ని చెల్లించాల్సి రావడంతో ఈ పథకం ముందుకు సాగలేదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త హెల్త్ స్కీం రూపకల్పన దిశగా కసరత్తు చేస్తోంది.



# వచ్చే దసరా నాటికి 'యంగ్ ఇండియా' స్కూళ్ల నిర్మాణం

### డిజిటల్ స్మార్ట్ బోర్డు, కంప్యూటర్ ల్యాబ్‌లు

### 4 నుంచి 12వ తరగతి దాకా అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన : మంత్రి శ్రీధర్‌బాబు

**మంథని, ప్రభాతవార్త:** ప్రపంచ మేటీ విద్యార్థులను తయారు చేసేలా యంగ్ ఇండియా విద్యా సంస్థలను ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మంథని మండలంలోని అడవీ సోమనపల్లి గ్రామంలో 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ మార్పు తీసుకు వస్తానని ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమక్రమంగా అమలు చేస్తున్నామని అన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు మంచి నాణ్యమైన విద్య అందించేందుకు సిఎం రేవంత రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, క్యాబినేట్ సహచరులు ఎన్నికల సమయంలో చెప్పిన మాట ప్రకారం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత విద్యా సంస్థల క్రితం ప్రభుత్వం మొదటి విడతలో 28 పాఠశాలలను మంజూరు చేసిందని, మానేరు నది ఒడ్డున ఉన్న అడవీ సోమనపల్లి గ్రామంలో యంగ్ ఇండియా సమీకృత విద్యా సంస్థ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో, అన్ని వసతులతో కుల, మత బేధాలు లేకుండా మన విద్యార్థులకు విద్యా బోధన అందించేందుకు ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థను మంజూరు చేస్తుందని, 25 ఎకరాల విస్తీర్ణంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వంటి అన్ని రంగాల విద్యార్థులు ఒకే ప్రాంగణంలో చదివేలా ఈ విద్యా సంస్థ ఉంటుందని అన్నారు. అనంతరం మంత్రి గౌడ కులస్తులకు కాటమయ్య రక్షక కవచ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించాలని ప్రభుత్వం నిర్ణయించి, ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలను నిర్మిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పిల్లలకు అవసరమైన వసతులతో కూడిన రెసిడెన్షియల్ విద్యా సంస్థ ఆశించిన స్థాయిలో లేవన్నారు.

# విద్య ప్రాథమికాంశంగా ప్రభుత్వం పటిష్ట చర్యలు

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### ఆదర్శం మండలంగా రఘునాథపాలెంను తీర్చిదిద్దుతున్నాం

### మంచుకొండ లిఫ్ట పనులు త్వరలో ప్రారంభం



రఘునాథపాలెం మండలం జింకలతండా వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**రఘునాథపాలెం, అక్టోబరు 11, ప్రభాతవార్త:** విద్య ప్రాధాన్యత అంశంగా ప్రజాప్రభుత్వం పాలన సాగిస్తుందని, పేద ప్రజలకు ప్రపంచంతో పోటీపడే విద్య అందే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటామని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి రఘునాథపాలెం మండలం జింకలతండా వద్ద యంగ్ ఇండియా ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల పనులకు ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజానికి కావాల్సి న అత్యంత ప్రాధాన్యత అంశం విద్య అని, ముఖ్యమంత్రి పదవిలో గతంలో ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలల్లో అరకొర వసతులతో పిల్లలు ఇబ్బంది పడ్డారని ఆ పరిస్థితి మరోసారి రావద్దని ఒక్కొక్క పాఠశాలకు 300 నుంచి 350 కోట్లు ఖర్చు చేసి ఇంటెగ్రేటెడ్ విద్యా సంస్థలను నిర్మిస్తున్నామన్నారు. ఈ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్‌కు సూచించారు.

రాష్ట్రానికి ఆదర్శంగా రఘునాథపాలెం మండలాన్ని తీర్చిదిద్దుతున్నామని మంత్రి తుమ్మల అన్నారు. మండలంలో ప్రభుత్వ భూములు మార్క్ చేసి పెట్టుకోవాలని, ఇస్కాన్ పాఠశాల, కిచెన్ కృష్ణ దేవాలయం ఏర్పాటు అవుతాయని మంత్రి కలెక్టర్‌కు తెలిపారు. స్వామి నారాయణ, సమీకృత విద్యాలయాలు, మెడికల్ కాలేజీలు వచ్చిన దగ్గర నుంచి విద్యార్థులు ప్రపంచంతో పోటీపడే విధంగా నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో విద్యార్థులకు విద్యాబోధన అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. విద్య, వైద్యం పకడ్బందీగా ఉండటం చాలా అవసరమని, దీనిని గమనించిన ముఖ్యమంత్రి విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత కల్పించారన్నారు. రఘునాథపాలెం మండలంలో ఏర్పాటు అయ్యాయని, ఇస్కాన్ సంస్థ కూడా ఈ మండలానికి వచ్చే దిశగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. మన పిల్లలు చిన్న వయస్సులో గంజాయి డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు అవుతున్నారని, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఎప్పుడు పిల్లలను కనిపెట్టుకొని ఉండాలన్నారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరలో ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. వైద్య కళాశాలలో భూమి కోల్పోయిన రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి పూర్తిగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో 3 పంటలు పండే ప్రాంతంగా రఘునాథపాలెం ఎదగాలన్నారు. రుణమాఫీ పథకం తర్వాత రైతు భరోసా పథకం అమలు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ జిల్లాకు, రాష్ట్రానికి చారిత్రాత్మక రోజు అవుతుందని అనేక ప్రాంతాల్లో ప్రజలకు అనేక ఆకాంక్షలు ఉంటాయని, కానీ ప్రతి ఒక్కరికి తమ పిల్లలకు మంచి విద్యనాణ్యమైన విద్య అందాలని ఆశిస్తారని అది అందించేందుకు ఇంటిగ్రేటెడన విద్యా సంస్థలు దోహదపడతాయని కలెక్టర్ తెలిపారు.

# బస్ భవన్‌లో సంప్రదాయబద్ధంగా ఆయుధ పూజ

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** దసరా పర్వదినం సందర్భంగా శుక్రవారం బస్‌భవన్‌లో సంస్థ ఉన్నతాధికారులతో కలసి టీజీఎస్‌ఆర్‌టిసి ఎండి విసి సజ్జనార్ అమ్మవారికి పూజలు నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా వాహనపూజతోపాటు ఆయుధ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదమంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. కాగా, ఈ కార్యక్రమంలో ఎండి సజ్జనార్‌తో పాటు ఈడీలు, సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

# అదనపు కట్నం కోసం భర్త వేధింపులు

### సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆత్మహత్య

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), అక్టోబరు 11, ప్రభాతవార్త:** వివాహం సమయంలో ఇచ్చిన కట్నకానుకలు కాకుండా అదనపు కట్నం కావాలంటూ వేధిస్తున్న భర్త వేధింపులు తట్టుకోలేక ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కెపిహెచ్‌బి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లా నందిపేట్ గ్రామానికి చెందిన రావుల సుప్రియ రెడ్డి (26)కి అదే జిల్లా లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మదురు రాఘవేందర్‌రెడ్డితో ఈ ఏడాది మార్చి నెలలో వివాహం జరిగింది. వివాహం సమయంలో కట్న కానుకల కింద 25 తులాల బంగారు ఆభరణాలు 20 లక్షలు నగదు ఇచ్చి సుప్రియరెడ్డి తల్లిదండ్రులు వివాహం జరిపించారు. వీరు కూకట్‌పల్లి శంషీగూడలో నివాసం ఉంటున్నారు. కాగా రాఘవేందర్ రెడ్డి మాదాపూర్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్నాడు. వివాహం అయిన ఒక నెల తర్వాత నుండి రాఘవేందర్ రెడ్డి అదనపు కట్నంగా 3 ఎకరాలు పొలం కావాలంటూ సుప్రియరెడ్డిని మానసికంగా, శారీరకంగా వేధించడం మొదలుపెట్టాడు. గతంలో పలుమార్లు సుప్రియరెడ్డి తల్లి కవిత రాఘవేందర్ రెడ్డికి సర్ది చెప్పేందుకు ప్రయత్నించగా ఆమెపై కూడా దాడిచేశాడు. ఈ క్రమంలో గురువారం భార్యభర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. అదేవిషయమై తన తల్లిదండ్రులకు ఫోన్‌లో తాను అతనితో కాపురం చేయలేనని, వచ్చేస్తానని తెలిపింది. అనంతరం కొంతసేపటికి రాఘవేందర్ రెడ్డి ఆఫీస్‌కు వెళ్లినసమయంలో సుప్రియరెడ్డి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని వారి ఇంటి ఇరుగుపొరుగు వాళ్లు సుప్రియరెడ్డి తల్లిదండ్రులకు ఫోన్ చేసి తెలిపారు. హుటాహుటీన మహబూబ్ నగర్ నుండి నగరానికి చేరుకున్న తల్లిదండ్రులు రావుల బుచ్చిరెడ్డి, కవితలు అదనపు కట్నం కోసం రాఘవేందర్ రెడ్డి వేధింపులతో పాటు హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరణ చేస్తున్నాడా లేక మానసికంగా, శారీరకంగా హింసించినందుకే సుప్రియరెడ్డి ఆత్మహత్య చేసుకుని ఉంటుందా అని అనుమానం వ్యక్తం చేస్తూ, కెపిహెచ్‌బి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# నైజీరియన్ మహిళ అరెస్టు

### పాస్‌పోర్టు గడువు ముగిసినా నగరంలోనే నివాసం

**హైదరాబాద్ (అత్తాపూర్) అక్టోబరు11, ప్రభాతవార్త :** విదేశాల నుంచి వచ్చిన పలువురు పాస్‌పోర్టు గడువు ముగిసినా నగరాన్ని వదలడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా నగరంలో నివసిస్తున్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ పోలీసులు బండ్లగూడ పిటి కాలనీలో తనిఖీలు చేశారు. ఈ క్రమంలో నైజీరియన్లు నివసించే ప్రాంతంలో పోలీసులు సోదాలు జరుపాగా ఓ నైజీరియన్ మహిళ వీసా,పాస్‌పోర్టు గడువు ముగిసినా నగరంలోని నివసిస్తున్నట్లు గుర్తించి ఆ మహిళను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ప్రజాభవన్‌లో దరఖాస్తుదారుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి.

# ప్రజావాణికి అందిన దరఖాస్తులు 295

**హైదరాబాద్ (బేగంపేట), అక్టోబరు 11, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 295 దరఖాస్తులు అందాయి. వీటిలో గృహనిర్మాణ శాఖకు సంబంధించి 90 దరఖాస్తులు, మైనార్టీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 32, విద్యుత్‌శాఖకు సం బంధించి 18, హోంశాఖకు సంబంధించి 10, ఇతర శాఖలకు సంబంధించి 145 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# డిఎఒలో మెరిట్ పిడబ్ల్యుడి అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్

### నవంబర్ 8 నుంచి 11 వరకు నిర్వహణ

### షెడ్యూల్ ప్రకటించిన టిజిపిఎస్సీ

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణలోని డైరక్టర్ ఆఫ్ వర్క్స్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్‌లో డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్(వర్క్స్) గ్రేడ్-3లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం పిడబ్ల్యూడీ విభాగంలో 1:2 మరియు 1:5లో మెరిట్ జాబితాలో ఎంపికైన అభ్యర్థులకి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. నవంబర్ 8 నుంచి 11 వరకు నిర్వహించనున్నట్టు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను శ్రీపొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్నట్టు కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 8న ఉదయం 10.30 గంటల నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ప్రారంభించనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని డైరక్టర్ ఆఫ్ వర్క్స్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్‌లో డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్(వర్క్స్) గ్రేడ్-3 పోస్టుల భర్తీ కోసం టీజీపీఎస్సీ ఆగస్టు 4, 2022లో నోటిఫికేషన్ నంబర్ 8-2022ను జారీ చేసిన విషయం తెలిసిందే. మెరిట్ అభ్యర్థుల వివరాలను కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు కమిషన్ కార్యదర్శి తెలిపారు.

### ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్, గురుకులాల స్కీమ్‌లను

# దేశవ్యాప్తంగా అమలు చేయండి

### ప్రధాని నరేంద్రమోడీకి మాజీ ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో ఉన్నట్లుగానే అన్ని రాష్ట్రాల్లో ఫీజు రియింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్, గురుకుల పాఠశాలలు, హాస్టళ్ల స్కీంలను పెట్టి దేశంలోని పేద విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపి. ఆర్.కృష్ణయ్య ప్రధాని నరేంద్రమోడీని కోరారు. ఈ మేరకు శుక్రవారం పలు అంశాలతో కూడిన లేఖను ప్రధానికి రాశారు. తెలుగు రాష్ట్రాల్లో బిసి సంక్షేవ సంఘం పోరాడి 6వేల హాస్టళ్లు మంజూరు చేయించిందన్నారు. ఇందులో 6 లక్షల మంది విద్యార్థులు 3వ తరగతి నుంచి పిజి వరకు చదువుతున్నారని అలాగే రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి 1500 ఎస్సీ, ఎస్టీ బిసి గురుకులాల్లో 8 లక్షల మంది విద్యార్థులు 5వ తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుకుంటున్నారన్నారు. అలాగే ఫీజు రియింబర్స్‌మెంట్ పథకం కింద ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ ఇతర కాలేజీ కోర్సులు లేకుండా రెండు రాష్ట్రాల్లో కలిపి 30 లక్షల మంది విద్యార్థులకు పూర్తి ఫీజుల చెల్లించకుండా పొందుతున్నారన్నారు. దీంతో దేశంలోనే తెలుగు రాష్ట్రాలు బడుగు బలహీన వర్గాల విద్యాపరంగా ముందంజలో ఉన్నాయ న్నారు. ఈ స్కీంలు దేశంలో ఏరాష్ట్రంలో లేక పోవడంతో అక్కడ చాలామంది బిసి విద్యార్థులకు చదవుకు దూరమవుతున్నారన్నారు. ఈ పథకాలను దేశ వ్యాప్తంగా అమలు చేస్తే దేశంలోని బడుగు బలహీన వర్గాల పిల్లలు చదవుకుని సాంఘీకంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అప్పుడే ప్రధాన మంత్రి వాగ్దానం "సబ్‌కాసాత్ -సబ్‌కా వికాస్" లక్ష్యం నెరవేరుతుందని లేఖలో కృష్ణయ్య పేర్కొన్నారు.

# జిఎస్‌టి స్కాం కేసులో ఇడి ఎంట్రీ.. ఇసిఐఆర్ నమోదు

### నిందితుడుగా మాజీ సిఎస్ సోమేశ్‌కుమార్

### బిఆర్ఎస్ ముఖ్యులపైనా కేసుకు రంగం సిద్ధం

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన జీఎస్‌టి స్కాంకు సంబం ధించి కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) కేసు నమోదు చేసింది. గత జూన్ నెలలో వెలుగు చూసిన ఈ గోల్‌మాల్‌పై మొదట హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేబట్టగా ఆ తరువాత దీనిని సిఐడికి బదలాయించడం తెలిసిందే. జీఎస్‌టి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ చెల్లింపుల లావాదేవీల్లో ఈ గోల్‌మాల్ జరిగిందని మొదట ఆరోపణలు రాగా ఇది నిజమని తేలి చివరకు 1400 కోట్ల రూపాయలకు పైగా గోల్ మాల్‌కు దారితీంది. ఈ స్కాంలో ఎ1గా వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ కాశీ విశ్వేశ్వరరావు, ఎ2గా ఉ ప కమిషనర్ శివరాం ప్రసాద్, ఎ3గా సంగారెడ్డి జిల్లా కందిలో గల హైదరాబాద్ ఐఐటి ప్రొఫెసర్ శోభన్ బాబు, ఎ4గా ప్లియంటో టెక్నాలజీస్, ఎ5గా మాజీ చీఫ్ సె క్రటరీ సోమేష్ కుమార్ వున్నారు. ఈ కేసులో నిందితులకు మొదట సిసిఎస్, ఆ తరువాత సిఐడి తాఖీదులు ఇచ్చిందన వార్తలు వచ్చినా వీటిని ఉన్నతాధికారులు ధ్రువీక రించ లేదు. గత బిఆర్ఎస్ హయాంలో బోగస్ ఇన్వాయిస్ సృష్టించి పెద్ద ఎత్తున ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ క్లెయిమ్ చేసినట్లు వాణిజ్య పన్నుల శాఖ అంతర్గత ఆడిట్ లో మొదట వెలుగు చూసింది. ఈ కేసులో ఎలాంటి వస్తువులు సరఫరా చేయ క పోయినా బోగస్ ఇన్వాయిస్‌లను సృష్టించారని అధికారులు గుర్తించారు.



70 కంపె నీలరే ఐజీఎస్‌టి చెల్లింపులో భారీగా అవక తవకలకు పాల్పడడమే కాకుండా ఐజిఎస్‌టి కింద 1400 కోట్ల రూపాయలను అక్రమంగా పన్నుల కింద పలు కంపెనీలకు బ దిలీ చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. దీనిపై వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ కాశీ విశ్వేశ్వరరావు. డిప్యూటీ కమిషనర్ శివరాం ప్రసాద్, హైదరాబా ద్ ఐఐటి ప్రొఫెసర్ శోభన్ బాబులు జీఎస్‌టికి సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను తయారు చేసిన ప్లింటో టెక్నాలజీస్‌తో ముందుగా కుమ్మక్కైనట్లు పోలీసుల విచారణలో తేలింది. వీరికి అప్పట్లో చీఫ్ సెక్రటరీగా వున్న సోమేష్ కుమార్ సహకరించినట్లు పోలీసుల విచారణలో తేలింది. అప్పట్లో వాణిజ్య పన్నుల శాఖను ఆయన స్వయంగా ప ర్యవేక్షించే వారు. దీనిపై సిసిఎస్ పోలీసులు మరింత ఆరా తీయగా ఈ స్కాం కేవలం తెలంగాణకే పరిమితం కాలేదని, దేశ వ్యాప్తంగా మరో ఆరు రాష్ట్రాలలో 220 కంపెనీలకు మించి నకిలీ బిల్లులు సృష్టించి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ అందించారని తేలింది. కాగా ఈ స్కాంలో 1400 కోట్ల రూపాయల స్కాం జరిగినట్లు నిర్ధారణ కా వడం, ఇందులో ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా నిందితులుగా వుండడం, ఇతర రాష్ట్రాల కంపెనీలు కూడా లబ్ది పొందడంతో మొత్తం వ్యవహారంపై నిగ్గు తేల్చేందుకు ఈడీ రంగంలో దిగింది. ఈ కేసుకు సంబంధించి గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఇటీవలే ఏడుగురిని ఈడీ అరెస్టు చేసింది. వారిచ్చిన సమాచారంతో వెలుగు చూసిన వాస్తవాల ఆధారంగా తెలంగాణలో రట్టయిన జీఎస్‌టి గోల్‌మాల్‌లో అన్ని విషయాలను రట్టు చేసేందుకు ఈడీ తాజాగా కేసు నమోదు చేసింది.

ఇందులో మా జీ చీఫ్ సెక్రటరి సోమేష్ కుమార్‌ను నిందితుడుగా చేర్చింది. ఆయనతో పాటు ఈ కేసులో ఇప్పటికే నిందితులుగా వున్న వారిని కూడా నిందితులుగా పేర్కొంది. 75 కంపెనీలకు సంబంధించిన ఐటి రిటర్నుల సమాచారం తెలియ కుండా చేసేందుకు సాఫ్ట్‌వేర్‌ను మార్చడంలో సోమేష్ కుమార్ కీలకంగా వ్యవహరించారని ఈడీ విచారణ లో తేలిందని సమాచారం. దీనివల్ల ఏకంగా సర్కారు ఖజానాకు 1400 కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని ఈడీ తేల్చినట్లు తెలిసింది. మొత్తం స్కాంలో వెయ్యి కో ట్ల రూపాయలు తెలంగాణ బేవరెజెస్ కార్పొరేషన్‌కు సంబంధించినది కాగా మరో 11 సంస్థలకు సంబంధించిన 400 కోట్ల రూపాయల ఐటిసి నగదును క్లెయిమ్ చేసి నట్లు తేలిందని సమాచారం. కాగా ఈ కేసులో నాటి బిఆర్ఎస్ నాయకులపైనా కేసు నమోదు చేయన్నుట్లు సమాచారం.

## తిరుమల బ్రహ్మోత్సవాలు

# 'దివ్యరథంపై దేవదేవుడు'



**తిరుమల, అక్టోబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలోఎనిమిదవరోజు శుక్రవారం ఉదయం దేవదేవుడు దివ్యరథంపై భక్తులను కటాక్షించాడు. సప్తగిరుల్లో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామికి స్వయంగా బ్రహ్మదేవుడే దగ్గరుండి తొమ్మిదిరోజులపాటు నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలు చివరిఘట్టానికి చేరు కున్నాయి. శుక్రవారం ఉదయం ఆకాశం నిర్మ లంగా....సూర్యకిరణాలు లేలేత ఎరుపురంగులో ప్రసరిస్తుండగా ఏడుకొండల స్వామి ఉత్సవ మూర్తులు భూదేవిశ్రీదేవిసమేత మలయప్ప స్వామి ఉదయం భక్తుల మనోరథాన్ని అధి రోహించాడు. ఆలయం ముందు దివ్యరథం వేచిఉండగా ఇక్కడ వేదమంత్రోచ్చరణల నడుమ స్వామివారిని బంగారుగొడుగు అమర్చిన మహోన్నతరథంపై అధిరోహింపజేశారు. అర్చ కులు కర్పూరహారతులిచ్చి ఆలయమాఢ వీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. స్వామివారి రథంముందు భక్తులు గోవిందా...వేంకటరమణ గోవిందా,ఆపదమొక్కులవాడా గోవిందా అంటూ నామస్మరణలతో స్వయంగా ఈ రథాన్నిలాగి భక్తిపారవశ్యంతో పునీతులయ్యారు. భక్తులు తిరుమాఢవీధులలో అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. గోవిందనామసంకీర్తనలు, పలురకాల భజనల నినాదాలు తిరుమలకొండపై ప్రతిధ్వనించాయి. తిరుమలలో రథోత్సవం అన్నివిధాలా శ్రేష్టమైంది. "రథస్తం కేశవం దృష్ట్యా పునర్జన్మవిద్యతే"అనే ఆర్షవాక్కులు రథోత్సవం మోక్షప్రదాయకమని వివరిస్తున్నాయి.ఆత్మరథికుడు, శరీరమే రథం. బుద్ధి సారధి, మనస్సు పగ్గం.ఇంద్రియాలే గుర్రాలు. విషయాలే వీధులు. తిరుమాఢవీధులలో రథోత్సవంలో ఎలాంటి అపశృతులు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి,టిటిడి సిఇ సత్యానారాయణ, సివిఎస్ఒ శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మాం, ఇంజనీరింగ్, పోలీసు, విజిలెన్స్ సిబ్బంది గట్టి భద్రతా చర్యలు తీసుకున్నారు. ఈ దివ్యరథోత్సవంలో జీయ్యర్ స్వాములు, టిటిడి అధికారులు, ఆలయ అర్చకులు, భక్తులు, శ్రీవారిసేవకులు పాల్గొన్నారు.

## ముగిసిన వెంకన్న వాహనసేవలు

### అశ్వవాహనంపై బ్రహ్మాండనాయకుడు

**తిరుమల, అక్టోబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరివాహనంగా ఎనిమిదవరోజు శుక్రవారంరాత్రి అశ్వవాహనంపై అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు దర్శనమిచ్చాడు. కలియుగాంతంలో స్వామి కల్కిమూర్తియై గుర్రంపై పయనిస్తూ, ఖడ్గధారియై దుష్టశిక్షణం, శిష్టరక్షణం చేస్తాడని పురాణాలు పేర్కొన్నాయి. ఈ అశ్వవాహనత్వం, కల్కి అవతారాన్ని గుర్తుచేస్తుంది. శ్రీహరి శ్రీనివాసుడై ఈ లోకంలో వేంకటాచలం చేరి అటనుండి పద్మావతిదేవిని పెళ్ళాడటానికి మొట్టమొదట వేటనెపంతో గుర్రంపైనే వచ్చాడట. వాహనసేవలో పెద్ద జీయర్‌స్వామి, చినజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంప తులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధానఅర్చకుడు వేణుగోపాల దీక్షితులు, సివిఎస్ఒ శ్రీధర్, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, అర్చకులు పాల్గొన్నారు.

## గోవిందుని సేవలో తరించిన కళాకారులు

**తిరుమల, అక్టోబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:** తిరు మల సప్తగిరులపై శ్రీవేంక టేశ్వరునికి అత్యంత రమణీయంగా తొమ్మిది రోజులు జరిగిన సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో పలురాష్ట్రాలకు చెందిన కళాకారులు దేవదేవుని



ముందు భక్తితో ఆడిపాడి పరవశు లయ్యారు. తొమ్మిది రోజులుపాటు జరిగిన వివిధ రకాల వాహనసేవల్లో దేశం నలుమూలల నుండి వచ్చిన కళాకారులు తమకు తోచిన కళా ప్రదర్శనలు అద్భుతంగా ప్రదర్శించారు. స్వామివారి చెంత మేమూ సేవకులమేనంటూ ఆనందపరవశులయ్యారు. ఒకరేమిటి వందలసంఖ్యలో నిష్ణాతులైన కళాకారులు కేరళ,కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు,తెలంగాణా, ఆంధ్రప్రదేశ్,గుజరాత్, మధ్యప్రదేశ్, ఒడిశా, అసోం తదితర రాష్ట్రాల నుండి విచ్చేసి రోజువారీగా జరిగే ఆయా వాహన సేవలకు అనుగుణంగా తమతమ నైపుణ్యాలను ప్రదర్శించారు.

లక్షలాదిమంది భక్తులనుఆకట్టుకునేలా అద్భుతంగా భక్తిపారవశ్యంతో ప్రదర్శనలిచ్చారు. ఈ అద్భుతమైన కళాకారుల రూపాలు శ్రీలక్ష్మీనరసింహస్వామిగా, శ్రీసీతారామలక్ష్మణులుగా, నాగకన్యలుగా, దేవలోకంలో శ్రీమహావిష్ణువు, రాముడుగా అవతారంలో ఇలా ఒకటేమిటి భక్తులు భక్తిభావంతో తన్మయత్వం చెందేలా ఏడుకొండలవాడా వేంకటరమణా గోవిందా...గోవింద అంటూ ఈ కళారూపాలు అద్భుతంగా ప్రదర్శించారు. భక్తిభావంతో స్వామివారి చెంత ఆడిపాడుతూ నృత్యాలు చేస్తూ..ఈ జన్మకు ఇది చాలు స్వామీ అంటూ తన్మయులయ్యారు. టిటిడి అధికారులు వీరికి అన్ని సౌకర్యాలు కల్పించారు.

## నేడు రోజంతా భక్తుల పుణ్యస్నానాలు

### 40వేలమంది సిబ్బందితో అదనపు సేవలు

### టిటిడి ఇఒ, అదనపు ఇఒ శ్యామలరావు, చౌదరి

**తిరుమల, అక్టోబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:**పరమపవిత్రమైన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి పుష్కరిణిలో బ్రహ్మోత్సవాల ఆఖరుఘట్టంగా(నేటి) శనివారం ఉదయం జరిగే చక్రస్నానమహోత్సవానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేపట్టారు. 40వేలమంది అదనపు సిబ్బందితో భక్తులకు సేవలందించేలా చూస్తామని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. పరమపవిత్రంగా భావించే ఎన్నో వేలకోట్లతీర్థాలు కలిసే పుష్కరిణిలో భక్తులు చక్రస్నానమహోత్సవ సమయంలోనేగాక రోజంతా పుణ్యస్నానాలాచరించవచ్చని తెలిపారు. తిరుమల దేవునికి జరుగుతున్న తొమ్మిదిరోజుల సాలకట్లవార్షిక బ్రహ్మోత్సవ వైభవం శనివారం ఉదయంతో ముగింపుకుచేరుకుంటుంది. బ్రహ్మోత్సవాల్లో చివరివాహనంగా అశ్వవాహనంకాగా ,చివరిఘట్టంగా చక్రస్నానమహోత్సవం నిర్వహిస్తారు. చక్రత్తాళ్వార్‌కు జరిగే ఈ పవిత్ర కార్యక్రమం ఆలయానికి పక్కనే శ్రీవరాహస్వామి ఆలయం పుష్కరిణిలో జరుగుతుంది. శనివారం ఉదయం 6గంటల నుండి 9గంటల మధ్య ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. భక్తులు పుష్కరిణిలోనికి ప్రవేశించేందుకు,తిరిగి వెలుపలకు వెళ్ళేందుకు వీలుగా ప్రవేశ,నిష్క్రమణ మార్గాలు ఏర్పాటుచేయడం జరిగిందని, భక్తులు సంయమనంతో స్నానాలాచరించాలని ఇఒ,అదనపు ఇఒ కోరారు.

# నేడు ఉప్పల్‌లో భారత్, బంగ్లాదేశ్ టి- 20 మ్యాచ్‌కు ఏర్పాట్లు

### టి-20 మ్యాచ్‌కు భారీ బందోబస్తు : సిపి సుధీర్‌బాబు



**హైదరాబాద్ (ఉప్పల్), అక్టోబరు 11, ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో శనివారం జరిగే భారత్, బంగ్లాదేశ్ టి-20 మ్యాచ్‌కు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు రాచకొండ సిపి సుధీర్‌బాబు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో బందోబస్తు ఏర్పాట్లను పలువురు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపి సుధీర్‌బాబు మాట్లాడుతూ ఉప్పల్ స్టేడియంలో ఈనెల 12న భారత్, బంగ్లాదేశ్ జట్ల మధ్య టీ -20 మ్యాచ్ జరుగుతుందని తెలిపారు. స్టేడియంలో సుమారు 39వేల సీటింగ్ కెపాసిటి ఉందని తెలిపారు. అందుకు అనుగుణంగా 2800 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మ్యాచ్ సజావుగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని, ప్రేక్షకుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. స్థానిక పోలీసులతోపాటు, ట్రాఫిక్, టిఎస్ఎస్‌పి, ఎఆర్ ఫోర్స్, ఎస్‌ఓటి, సిసిఎస్, షీటీమ్, మౌంటెడ్ పోలీసులు బందోబస్తులో ఉంటారని తెలిపారు. వీరితో పాటు ఫైర్‌సేఫ్టీ, ఇతర అధికారులు కూడా ఉంటారని తెలిపారు. స్టేడియం చుట్టూ ప్రక్కల వాహన తనిఖీ కేంద్రాలు ఉంటాయని, పార్కింగ్ స్థలాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కమాండ్ కంట్రోల్ నుంచి 360 సిసి కెమెరాల ద్వారా నిఘా ఉంటుందని, స్టేడియంలో ప్రతి ఒక్కరిని గమనిస్తామని తెలిపారు. బిడి టీమ్‌ల సహాయంతో గస్తీ ఉంటుందని, తణక్షమే స్పందించేందుకు కమ్యూనికేషన్ సదుపాయం ఉందన్నారు. స్టేడియం ఎంట్రీ పాయింట్‌ల వద్ద ప్రత్యేకంగా తనిఖీలు చేస్తామని, అసాంఘిక శక్తుల కదలికలు గమనిస్తామని తెలిపారు. ఈవ్ టీజింగ్‌కు పాల్పడే వారిపై నిఘా ఉంచుతామని, మ్యాచ్‌కు మూడు గంటల ముందు నుంచే ప్రేక్షకులకు స్టేడియంలోకి అనుమతిస్తామని తెలిపారు.

**స్టేడియంలోకి వీటికి అనుమతి లేదు**

క్రికెట్ స్టేడియంలోకి ల్యాప్‌టాప్‌లు, బ్యానర్లు, వాటర్ బాటిల్స్, కెమెరాలు, సిగరేట్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, అగ్గిపెట్టెలు, లైటర్లు, పదునైన వస్తువులు, ప్లాస్టిక్ వస్తువులు, బైనాక్యులర్లు, నాణేలు, పెన్నులు, బ్యాటరీలు, హెల్మెట్లు పరిమళ ద్రవ్యాలు, తినుబండరాలు అనుమతి లేదని సిపి సుధీర్‌బాబు తెలిపారు. సెల్‌ఫోన్‌లు మాత్రమే అనుమతి ఇస్తామని, ప్రేక్షకులు పోలీసుల సూచనలు పాటించాలని కోరారు. స్టేడియంలో ఉచితంగా మంచినీరు అందిస్తారని, తిను బండరాలు అధిక రేట్లకు విక్రయించకుండా నిఘా పెట్టినట్లు తెలిపారు. విక్రయదారులు కూడా ఎక్కడపడితే అక్కడ తిరుగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**భారీ వాహనాలు దారిమళ్లింపు**

ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో మ్యాచ్ జరిగే రోజు మధ్యాహ్నం నుంచి భారీ వాహనాలను దారి వాహనాలను దారి మళ్లిస్తామని సిపి సుధీర్‌బాబు తెలిపారు. మ్యాచ్ జరిగే రోజు సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి వరకు భారీ వాహనాలను దారి మళ్లిస్తామని తెలిపారు. ఉప్పల్‌కు వచ్చే అన్ని రహదారుల ప్రయాణికులు పోలీసులు సూచనలు పాటించాలని కోరారు. వికలాంగులు, విఐపిలకు ప్రత్యేక ఎంట్రీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెట్రో రైలు అధికారులు రాత్రి వరకు ప్రత్యేక రైళ్లు నడిపిస్తున్నారని అధికారులు తెలిపారు.

# విద్యార్థులు పోటిపడేందుకే ఇంటెగ్రేటెడ్ స్కూళ్లు

### తెలంగాణ సాయుధపోరాట యోధుల ఆకాంక్షలకు అనుగుణంగానే రాష్ట్రాభివృద్ధి

### ప్రతి నియోజకవర్గానికి ఒక పాఠశాల

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** దేశ స్వతంత్ర్యం కోసం, భూమికోసం, భుక్తి కోసం రజాకార్లకు దోపిడిలకు వ్యతిరేకంగా పోరాడిన యోధుల ఆకాంక్షలు, ఆశయాల సాధనే లక్ష్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అందులో భాగంగానే కులాలు, మతాలు వర్గాలకు అతీతంగా రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. మధిర నియోజకవర్గంలోని బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామంలో శుక్రవారం జరిగిన రెసిడెన్షియల్ స్కూల్ సముదాయానికి శంకుస్థాపన చేసి అనంతరం జరిగిన సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాల్లో పాల్గొన్న యోధులు తెలంగాణలో ఉన్న ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందరికి అందాలని సమానత్వం కావాలని, కోరుకున్నారని ఆ దిశగానే సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్‌ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన వివరించారు. ప్రపంచస్థాయిలో పోటిపడే విధంగా మానవ వనరులను భవిష్యత్తు తరాలకు అందించాలనే ఆలోచనతోనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు భూమి చేసినట్లు తెలిపారు. సమాజంలో కులాలు, మతాలకు అతీతంగా ఉమ్మడి కుటుంబంగా ముందుకు తీసుకెళ్లాలని కాంగ్రెస్ మూల సిద్ధాంతంతో ఈ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల వల్ల ప్రస్తుతం ఉన్న ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ జనరల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఎత్తివేస్తారన్న దుష్ప్రచారాన్ని కొందరు చేస్తున్నారని వాటిని కొనసాగించడంతో పాటు పాక్షిక భవనాలు, అన్ని రకాల మౌలిక వసతులను వాటికి ఏర్పాటు చేస్తామన్నారు. పదేండ్లుగా పదోన్నతులను నోచుకోని 21,419 ఉపాధ్యాయులకు ప్రమోషన్లను కల్పించడమే కాక, 34,706 మంది ఉపాధ్యాయులను పారదర్శకంగా బదిలీ చేసినట్లు చెప్పారు. ఇంటెగ్రేటెడ్ స్కూల్ ఆలోచన ప్రకటించగానే అంతా ఆశ్చర్యపోయారని ఒక ఏడాదిలోనే 5వేల కోట్లు ఖర్చు చేసి వీటిని పూర్తి చేస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 30ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు భూమి పూజ ఏక కాలంలో చేశామని ఏడాది పాటు శంకుస్థాపనలకే పరిమితం కాకుండా ఒకేసారి పెద్ద మొత్తంలో చేసి తమ చిత్తశుద్ధిని ప్రదర్శించుకున్నామని వివరించారు. పాఠశాలల్లో సౌకర్యాలు, సిలబస్,ఎక్స్ట్రా సర్కులేట్‌యాక్టివిటిగా ప్రపంచంలో ఈ విద్యార్థులు ముందు ఉండేలా ఈ పాఠశాలలు దోహద పడతాయని వెల్లడించారు. ఈ పాఠశాల నిర్మాణం సైంటిఫిక్ పద్దతుల్లో జరుగుతుందని విద్య అంటే పాఠాలు బోధించడమే కాదు ఒక విద్యార్థిని వ్యవస్థను సమగ్రంగా మార్చే అజ్ఞాత శక్తిగా రూపొందించడమే ధ్యేయమన్నారు. నేను నా సొంత ఊరైన లక్ష్మీపురంలో 3వ తరగతి నుండి వైరాకు 7కిలోమీటర్లు నడుచుకుంటూ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేశానని, మోకాళ్ల లోతు నీళ్ల గుట్టలమీదుగా నడుచుకుంటూ రోడ్లు దాటుకుంటూ వాగులు, వంకల్లో నడుస్తూ పాఠశాలకు వెళ్లానని ఆ అనుభవంతో మెరుగైన విద్యకోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేను కూర్చొని క్యాబినెట్ మంత్రులతో చర్చించి ఈ పాఠశాలలకు అంకురార్పణ జరిగిందని చెప్పారు.

**మంత్రులు పొంగులేటి, తుమ్మల శంకుస్థాపనలు**

రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబందాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గంలోని పొన్నెకల్లు వద్ద రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు ఖమ్మం నియోజకవర్గంలోని జింకల తండ వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాలయాలకు శంకుస్థాపన చేశారు.

# పేదలకు నాణ్యమైన విద్య

>>పెంచామని అన్నారు. 1972లో ఆనాటి దివంగత మాజీ ప్రధాని పి.వి.నరసింహా రావు ఆలోచనల ద్వారా రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేశారని, దీనివల్ల ఎంతోమంది ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థాయిలో ఉన్నారని, దీనికి నిదర్శనంగా విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బొర్రా వెంకటేష్, మాజీ డిజిపి మహేందర్ రెడ్డి లాంటి వారు చదువుకొని బాగుపడ్డారని గుర్తుచేశారు. గత పదేళ్ల కెసిఆర్ పాలనలో 20 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టి కనీసం విద్య కోసం పదివేల కోట్లు ఖర్చుపెట్టలేదని విమర్శించారు. 7 లక్షల కోట్లు అప్పు చేసి పేదలకు విద్యను దూరం చేసే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని కెసిఆర్‌పై విమర్శలు గుప్పించారు. 33 జిల్లాల్లో 1023 రెసిడెన్షియల్ పాఠశాలలు ఉండగా అందులో కనీస మౌలిక వసతులు కల్పించలేదని విరుచుకుపడ్డారు. 33 జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి పార్టీ కార్యాలయాలు కట్టుకునేందుకు మాత్రం నిధులు, ఆలోచనలు వచ్చాయి తప్ప విద్యారంగాన్ని ఆలోచనాత్మకంగా తీర్చిదిద్దే తెలివి లేకపోయిందని అన్నారు. నిరుపేదలకు ఏ దొరలైతే విద్యను దూరం చేశారో అదే దొర కెసిఆర్ పాత ఆలోచనలతోనే నిరు పేదల విద్యావిధానాన్ని దెబ్బతీశారని ఆరోపించారు. నిరుపేద ప్రజలకు గొర్లు, బర్లు, చేపలు ఆశజూపి వాటితో వ్యాపారం చేసుకునే విధంగా ప్రోత్సహించి, కేసీఆర్ మాత్రం తన కుటుంబంలో కొడుకు కేటీఆర్ మంత్రిగా, కూతురు కవిత ఎంపీగా, సడ్డకుని కొడుకు రాజ్యసభ సభ్యుడిగా, అల్లుడు ఇరిగేషన్ మంత్రిగా పరిపాలించడానికి కేసీఆర్ చేసిన కుట్రగా అభివర్ణించారు.

**వాళ్లు గడులు నిర్మిస్తే.. మేము బడులు నిర్మిస్తాం..**

మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజల నిధులను తన భోగభాగ్యాల కోసం వందల కోట్లు వెచ్చించి ప్రగతి భవన్‌ల వాస్తు బాగలేదని నూతనంగా నిర్మించి విలాసవంతమైన జీవితాలను అనుభవించారని, దొరలు గడులు నిర్మిస్తే మేము బడులు నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యా విధానాన్ని కెసిఆర్ దొరతనంతో విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించాడని, అందుకే పిల్లలు చదువుకోకుండా గొర్లు, బర్లు, చేపలు ఇచ్చి వారిని విద్యకు దూరం చేసే ప్రయత్నం చేశారని విమర్శించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటైతే కుల, మత బేధాలు లేకుండా అన్ని వర్గాల విద్యార్థులు ఒకే బోధన, ఒకటే చోట భోజనం, ఒకే గదిలో నివాసం ఉంటారని, చిన్నా పెద్ద తారతమ్యాలు లేని నవశకానికి నాంది పలుకుతారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**రూ.150 కోట్లతో అధునాతనమైన పాఠశాలలు**

ఇందిరమ్మ ప్రభుత్వం కుల, మతాలకు అతీతంగా అంతర్జాతీయ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని సీఎం రేవంత్ అన్నారు. ఒక్కో నియోజకవర్గంలో 125 నుంచి 150 కోట్లతో అద్భుతమైన పాఠశాల భవనాలను నిర్మాణం చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజల నెత్తిన భారం మోపిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వందలాది కోట్లతో అనేక కంపెనీలలో స్కిల్ డెవలప్‌మెంట్ నైపుణ్యం పెంపొందించే అవకాశం కల్పించిందన్నారు. ప్రైవేటు స్థాయిలో పేద విద్యార్థులకు కార్పోరేటెడ్ విద్యను అందిస్తామని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, తరగతి గదులు, ప్రయోగశాలలు, ఆటస్థలం, బాలబాలికలకు వేర్వేరు వసతులు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, సిబ్బందికి నివాస సముదాయాలు, డిజిటల్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, క్రీడా మైదానాలు, తదితర సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

**ఆర్ఎస్ ప్రవీణ్ ఎందుకు తప్పుపడుతున్నాడో..?**

ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాన్ని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎందుకు తప్పు పడుతున్నాడో తనకు అర్థం కావడం లేదని సీఎం రేవంత్ రెడ్డి సభలో సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరగానే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విధానం మారిందని అన్నారు.

# ఎయిర్ ఇండియా విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

### హైడ్రాలిక్ వైఫల్యమే కారణం

### 144 మంది ప్రయాణికులు, క్రూసిబ్బందితో

### రెండున్నర గంటలు గాల్లో చక్కర్లు కొట్టిన విమానం



**తిరుచ్చి, అక్టోబరు 11:** తిరుచిరాపల్లినుంచి షార్జా వెళుతున్నఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానానికి సాంకేతిక లోపం ఎదురుకావడంతో తిరుచ్చి ఎయిర్‌పోర్టులో అత్యవసర స్థితిని ప్రకటించారు. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పైలట్ ఎమర్జెన్సీ ల్యాండింగ్‌ప్రకటించడంతో విమానంలోని ప్రయాణీకులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మొత్తం 144 మందిప్రయాణీకులు షార్జాకు వెళుతున్నట్లుగా తేలింది సాయంత్రం 5.40 గంటలకు తిరుచ్చి ఎయిర్‌పోర్టు నుంచి టేకాఫ్ అయిన విమానం కొద్దిసేపటికే హైడ్రాలిక్ వైఫల్యంతో ఎమర్జెన్సీ ల్యాండింగ్ తప్పదని ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోలర్‌కు సమాచారం ఇచ్చా డు. ఎఎక్స్‌బి613 విమానాన్ని వెంటనే వెనక్కి రప్పించారు. ఎయిర్‌పోర్టుకు వచ్చే, వెళ్లే విమానసర్వీసు లన్నింటినీ ఇతర ఎయిర్‌పోర్టులకు మళ్లించారు. విమానంలో ఇంధనం ఎక్కువగా ఉండటంతో ఎక్కువగా ఇంధనాన్ని ఖర్చు చేసేందుకు విమానం గాలిలోనే రెండున్నర గంటలపాటు చక్కర్లు కొట్టింది. ల్యాండింగ్ గేర్ సమస్య రావడంతో విమానాన్ని సేఫ్‌గా ల్యాండింగ్‌చేయడం కష్టమేనన్న యోచనకు పైలట్లు వచ్చారు. ఇదే అంశాన్ని ముందు ఎటిసికి తెలియజేయడంతో విమానాన్ని తిరుచరాపల్లి ఎయిర్‌పోర్టుపైనే ఎక్కువసార్లు పైలట్లు చక్కర్లు కొట్టి ఇంధనాన్ని మండించారు. ఫ్లైట్‌రాడార్ వెబ్‌సైట్‌లో ఈ వివరాలు వెల్లడి అయ్యాయి. అదే ప్రాంతంలో రెండు గంటలపాటు విమానం గాలిలోనే తిరుగుతూ లోపల ఉన్న ప్రయాణ కులను మరింత ఆందోళనకు గురిచేసింది. ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కోసం అన్ని ఏర్పాట్లుచేసారు. మొత్తం 20 అంబులెన్స్‌లు, 18 ఫైర్ ఇంజన్లను అక్కడ సిద్ధంచేసారు. తిరుచ్చి ఎయిర్‌పోర్టు డైరెక్టర్ ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానాన్ని సురక్షితంగా ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేసినట్లు వివరించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విమానాన్ని సేఫ్‌గా ఎమర్జెన్సీ లాండింగ్‌చేసిన పైలట్లను తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్ అభినందించారు. కేంద్ర పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు, డిజిసిఎలు కూడా అనుక్షణం సంబంధిత విమానాశ్రయ అధికారులతో టచ్‌లో ఉండటంతో విమానం ఎట్టకేలకు సేఫ్‌గా ల్యాండ్ అయింది.

## కెసిఆర్ దసరా శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 11:** రాష్ట్ర ప్రజలకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరావు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు, మనిషి తనలోని చెబు మీద నిత్యపోరాటం చేస్తూ మంచి దిశగా విజయం సాధించాలనే జీవన తాత్వికతను విజయ దశమి మనకు తెలియజేస్తుందని కెసిఆర్ తెలిపారు, దసరానాడు శుభసూచకంగా పాలపిట్టను దర్శించి, షమీ వృక్షానికి పూజ చేసి, జమ్మి ఆకును బంగారంలా భావించి పెద్దలకు సమర్పించుకుని వారి ఆశీర్వాదం తీసుకోవడం, గొప్ప భారతీయ సాంస్కృతిక ఆచారమని కెసిఆరన పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో దసరా పండుగకు ప్రత్యేక స్థానమున్నదని అన్నారు. అలాయ్ బలాయి తీసుకుని పరస్పర ప్రేమాభిమానాలను పంచుకోవడం ద్వారా దసరా పండుగ సందర్భంగా ప్రజల నడమ సామాజిక సామరస్యం ఫరిడవిల్లుతుందని కెసిఆర్ అన్నారు. ప్రజలు తాము నిర్వర్తించే వృత్తులకు సంబంధించిన ఉత్పత్తి పరికరాలను,వినియోగించే వాహనాలను ఆయుధ పూజ చేసి గౌరవించుకునే గొప్ప సంప్రదాయం దసరా ప్రత్యేకతగా కెసిఆర్ పేర్కొన్నారు.

## ఆగిఉన్న గూడ్స్‌రైలును ఢీకొన్న ఎక్స్‌ప్రెస్‌రైలు

**చెన్నై, అక్టోబరు 11:** ఆంధ్రప్రదేశ్‌వైపు వస్తున్న 12578 ఎక్స్‌ప్రెస్‌రైలు కవరైపెట్టై స్టేషన్‌సమీపంలో ఆగి ఉన్న గూడ్స్‌రైలును ఢీకొనడంతో రెండు భోగీలు మంటల్లో చిక్కుకున్నాయి. శుక్రవారం రాత్రి 8.50 గంటలప్రాంతంలో ఈప్రమాదంజరిగింది. మైసూరు దర్భంగా ఎక్స్‌ప్రెస్ తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లాలోకి వేగంగా వస్తోంది. కవరైపెట్టై స్టేషన్‌కు సమీపంలో గూడ్స్‌రైలు ఆగి ఉండటంతో ఆరైలును ఢీకొట్టిందని రైల్వే అధికారులు తెలిపారు. ఈప్రమాదంలో ప్రయాణీకులు పలువురకి తీవ్రగాయాలయ్యాయి. ఎక్స్‌ప్రెస్‌రైలులో రెండుకోచ్‌లు మంటల్లో చిక్కుకోగా మరికొన్ని కోచ్‌లు పట్టాలు తప్పినట్లు స్థానికులు చెపుతున్నారు. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు సహాయ సిబ్బందిఘటనా స్థలానికిచేరుకుని సహాయక చర్యలుచేపడుతున్నారు. మంటల్లో తగలబడిన కోచ్‌లను ఫైర్ అధికారులు అదుపుచేస్తున్నారు. ఈ ప్రమాదంతో ఎపికి వచ్చే కొన్ని రైళ్లను దారిమళ్లించారు. మరికొన్ని రైళ్లను పాక్షికంగా మాత్రమే నడిపినట్లు తెలుస్తోంది. కాగాప్రమాదానికి గల కారణాలపై రైల్వే అధికారులు దర్యాప్తునకు ఆదేశించారు. లోకోపైలట్ లోపమా, లేక సిగ్నలింగ్ వ్యవస్థ లోపమా అన్నది తెలియరాలేదు. ఆగి ఉన్న గూడ్స్‌రైలును ఢీకొన్నదంటే బహుశా లోకోపైలట్ సిగ్నల్‌వ్యవస్థను పట్టించుకోలేదా అన్న అనుమానాలున్నాయి లేదంటే సాంకేతిక లోపం వల్ల సిగ్నలింగ్‌వ్యవస్థలో సమస్యలు తెలెత్తి ఉండవచ్చని అందువల్ల ఈప్రమాదం జరిగిందని మరికొందరు చెపుతున్నారు.

## కిరీటం దొంగలను త్వరగా పట్టుకోండి

### బంగ్లాదేశ్‌కు భారత్ విజప్తి



**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** బంగ్లాదేశ్ పర్యటనలో భాగంగా 2021లో జెశోరేశ్వరి కాళీమాత ఆలయానికి ప్రధాని మోడీ బహూకరించిన కిరీటం చోరీకి గురైంది. దీనిపై తాజాగా బంగ్లాదేశ్‌లోని భారత హైకమిషన్ స్పందించింది. నిందితులను వెంటనే శిక్షించాలని కోరింది. 2021లో బంగ్లాదేశ్‌లో పర్యటించిన సమయంలో జెశోరేశ్వరి కాళీమాత ఆలయానికి ప్రధాని మోడీ బహూకరించిన కిరీటం చోరీకి గురైందన్న వార్తలు మా దృష్టికి వచ్చాయి. ఈ విషయమై మేం తీవ్ర ఆందోళన చెందుతున్నాం. బంగ్లాదేశ్ ప్రభుత్వం దీనిపై సత్వరం విచారణ జరిపించి కిరీటం స్వాధీనం చేసుకోవాలని, దొంగలను శిక్షించాలని విజప్తి చేస్తున్నాం అని దౌత్య కార్యాలయం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. బంగ్లాలోని సత్ఖీరా జిల్లా ఈశ్వరీపూర్‌లోని ఈ కాళీఆలయం 51 శక్తిపీఠాల్లో ఒకటి. ఈకాళీఆలయం 51 శక్తి పీఠాల్లో ఒకటి. ఆ దేశ పర్యటనలో భాగంగా మోడీ అమ్మవారికి బంగారం పూత పూసిన వెండి కిరీటాన్ని సమర్పించారు. స్థానిక కళాకారులు మూడు వారాల పాటు శ్రమించి దీన్ని తయారుచేశారని అప్పట్లో మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఆ సర్యటన సందర్భంగా మోడీ మాట్లాడుతూ ఆలయ సమీపంలో వివిధ ప్రయోజనాలకు వాడుకునేలా ఓ కమ్యూనిటీ హాల్‌ను నిర్మిస్తామని వెల్లడించారు. స్థానికులు సామాజిక, మత, విద్యాపరమైన అవసరాలకు దానిని ఉపయోగించుకునేలా నిర్మిస్తామని చెప్పారు. అలాగే ప్రకృతి విపత్తుల సమయంలో ఆశ్రయం కల్పించేలా ఉంటుందని పేర్కొన్నారు.

## ఖుద్‌ఫోర్స్ అధిపతే ఇజ్రాయెల్ ఏజెంట్!

**టెహ్రాన్, అక్టోబరు 11:** ఇరాన్ టాప్ కమాండర్ ఇజ్రాయెల్ ఏజెంటుగా పనిచేస్తున్నట్లు అంతర్జాతీయ వార్తాసంస్థల కథనాలు వెల్లువెత్తుతున్నాయి. ఇరాన్‌కు మరోసారి అదేపరిస్థితి వచ్చిందని పశ్చిమదేశాల పత్రికలు కథనాలున్నాయి. ఐఆర్‌జిసి ఖుద్స్‌ఫోర్స్ చీఫ్‌ను ఇరాన్‌దళాలు బంధించి ఇంటరాగేషన్ చేస్తున్నాయని, ఆసమయంలో ఆతడికితీవ్రమైన గుండెపోటు వచ్చినట్లు స్కైన్యూస్ అరబిక్‌లో కథనం వచ్చింది. ఆతడినిచికిత్సకోసం ఆసుపత్రికిసైతం తరలించారని, ఆతడి సన్నిహిత బృందాన్నికూడా ఇరాన్‌దళాలు బంధించినట్లు వెల్లడి అయింది.సౌదీకి చెందిన అల్‌హదిత్ ఛానల్ ప్రసారంచేసిన కథనంలో ఖానీ ఇటీవల హెజ్‌బొల్లా చీఫ్‌నస్రల్లా, డిప్యూటి ఫాద్ షుక్ర్, ఆపరేషనల్ చీఫ్‌లతో భేటీ అయ్యాదని తేలింది. ఆ తర్వాతనే వారిపై ఇజ్రాయెల్ దాడిచేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఐఆర్‌జిసి దళాల్లో ఇజ్రాయెల్‌నిఘా సంస్థలు చొచ్చుకొచ్చినట్లు ఇరాన్ బలంగా అనుమానిస్తోంది. హెజ్‌బొల్లా కొత్త చీఫ్ సఫీద్దిన్‌తో భేటీ కావాల్సిన సమయంలో ఇజ్రాయెల్ దాడిజరిగింది. ఇజ్రాయెల్‌పై నిఘావేయమని నియమించిన సీక్రెట్ విభాగంచీఫ్. మా సమాచారం టెల్ అవీవ్‌కు అందించాడనిఇరాన్‌మాజీ అధ్యక్షుడు మహమూద్ అహ్మదిన్‌జాద్ ఇటీవలే ప్రకటించారు. ఆనాడు సుమారు 20 మంది ఇంటెలిజెన్స్ సిబ్బంది డబుల్ ఏజెంట్లుగా మారిపోయి ఇజ్రాయెల్‌కు అత్యంత కీలకమైన అణురహస్యాలను చేరవేసారన్నారు. ఈ వ్యాఖ్యలతో ఇరాన్‌భద్రత, నిఘా వ్యవస్థలు ఇపుడు చర్చనీయాంశంగా మారాయి. మా నిఘా సంస్థకు చెందిన అధిపతే ఇజ్రాయెల్ గూఢచారి అని 2021లోనే బయటపడిందన్నారు. వాస్తవానికి మొస్సాద్ ఆపరేషన్‌చేసి దాదాపు లక్షకుపైగా అణుపత్రాలను అపహరించిందని, వాటిని ఇజ్రాయెల్‌ప్రధాని 2018లో బహిర్గతం చేసారన్నారు.

# అక్టోబరు 30న 'లక్కీ భాస్కర్'

వివిధ భాషలలో సినిమాలు చేస్తూ, దేశవ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్. తెలుగులోనూ మహానటి, సీతారామం వంటి ఘన విజయాలను సొంతం చేసుకున్న ఆయన, ఇప్పుడు లక్కీ భాస్కర్ అనే మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడానికి సిద్ధమవుతు న్నారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయిక జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం దీపావళి కానుకగా అక్టోబరు 31న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. ఈనేపథ్యంలో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాల్లో



వేగంగా పెంచింది. తాజాగా దర్శకుడు వెంకీఅట్లూరి, నిర్మాత నాగవంశీ మీట్ నిర్వహించి చిత్ర విశేషాలను పంచుకున్నారు. దర్శకుడు వెంకీ అట్లూరి మాట్లాడుతూ, అందరికీ దసరా శుభాకాంక్షలు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తయింది. నిర్మాణాంతర కార్యక్రమాలు చివరిదశకు చేరుకున్నాయి. దీపావళి సందర్భంగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాం. ఈ నె 21న ట్రైలర్ విడుదల చేయబోతున్నాం అన్నారు. నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ, దేవర, ఇతర దసరా సినిమాల హడావుడి పూర్తయ్యాక ప్రచార కార్యక్రమాలు మొదలుపెట్టాలనే ఉద్దేశంతో ఇప్పటి వరకు ఆగాము. ఇక నుంచి వరుసగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తాము. అక్టోబర్ 21న ట్రైలర్ విడుదల చేస్తాముఅన్నారు. ఈ సందర్భంగా విలేఖర్లు అడిగిన పలు ప్రశ్నలకు దర్శకుడు వెంకీ అట్లూరి,నిర్మాత నాగవంశీ బదులిచ్చారు. **దేవర అర్ధరాత్రి షోలు చేయడం వల్ల లాభమా? నష్టమా?** నాగవంశీ: సినిమా విజయం సాధించింది అంటే లాభమనే చెప్పాలి కదా. పైగ దేవర అర్ధరాత్రి షోలు వేయడం వల్ల నాకో విషయం అర్థమైంది. అదేంటంటే అర్ధరాత్రి షోలకు వచ్చిన టాక్‌తో సంబంధం లేకుండా, సినిమాలో విషయం ఉంటే ప్రేక్షకులు కచ్చితంగా ఆదరిస్తారు. **లక్కీభాస్కర్ సినిమా ఎలా ఉండబోతుంది?** నాగవంశీ: భారీ సినిమా అని చెప్పను కానీ, ఈ మధ్యకాలంలో రూపొందిన గొప్ప తెలుగు సినిమాల్లో లక్కీ భాస్కర్ ఒకటని చెప్పగలను. **లక్కీ భాస్కర్ కథ ఎలా మొదలైంది?** వెంకీ అట్లూరి: నాకు తెలిసినంతవరకు ఇప్పటి దాకా బ్యాంకింగ్ సెక్టార్ మీద మన దేశంలో సరైన సినిమా రాలేదు. ఆ నేపథ్యంలో ఒక బలమైన కథతో సినిమా చేయాలని నాకు ఎప్పటి నుంచో ఉంది. 1980-90 కాలంలో జరిగే కథఇది. వాస్తవ సంఘటనలను ఆధారంగా తీసు కొని రాసుకున్న కల్పిత కథ. **సంగీతం ఎలా ఉండబోతుంది?** వెంకీ అట్లూరి: జి.వి.ప్రకాష్ నా గత చిత్రం సార్‌కి అద్భుతమైన సంగీతం అందించారు. లక్కీబాస్కర్‌కి కూడా పాటల పరంగా, నేపథ్య సంగీత పరంగా అద్భుతమైన సంగీతం అందించారు. **సినిమా ఎన్ని భాషల్లో విడుదల కాబోతుంది?**నాగవంశీ:ఐదు భాషలు. హిందీలో ఒకవారం తర్వాత విడుదల వుతుంది.

# 'జనక అయితే గనక' ప్రీ రిలీజ్ ఈవెంట్

వెర్సటైల్ యాక్టర్ సుహాస్, సంగీర్తన హీరో హీరోయిన్లుగా జనక అయితే గనక అనే చిత్రాన్ని సందీప్ రెడ్డి బండ్ల తెరకెక్కించారు. శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై ఈ చిత్రాన్ని హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మించారు. దసరా సందర్భంగా జనక అయితే గనక అక్టోబర్ 12న విడుదల కానుంది. ఇప్పటి వరకు చిత్రం నుంచి రిలీజ్ చేసిన పోస్టర్లు, పాటలు, టీజర్, ట్రైలర్ అన్నీ కూడా పాజిటివ్ వైబ్‌ను క్రియేట్ చేశాయి. ఆల్రెడీ చాలా చోట్ల ప్రీమియర్లు వేయడంతో మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక ఈ చిత్రయూనిట్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ బలగం వేణు, వశిష్టలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో దిల్ రాజు మాట్లాడుతూ, నా 12యేళ్ల సినీ కెరీర్‌లో ఎంతో మంది దర్శకుల్ని పరిచయం చేశాను. దిల్ రాజు ప్రొడక్షన్స్ ద్వారా చిన్నచిత్రాలను, కొత్త టాలెంట్‌ను తీసుకురావాలని అనుకున్నాం. అలా బలగం వచ్చింది. ఇప్పుడు సందీప్, ఆ తర్వాత శశి వస్తున్నాడు. చిన్న చిత్రాన్ని ఆడియెన్స్ వద్దకు తీసుకెళ్లడం చాలా కష్టం. ఓ సినిమాను నమ్మి బాగా వచ్చిందని అనుకున్నా, ఆడియెన్స్ వరకు తీసుకెళ్లడం కష్టం. అందుకే బలగంలాల రిలీజ్‌కు ముందే చాలా మందికి చూపించాం. ఈ క్రమంలోనే మీడియాకి కూడా చూపించాం. మీడియా నుంచి కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. అంటే పాస్ అయ్యాం. కానీ ఆడియెన్స్‌ని థియేటర్లకు ఎలా రప్పించాలి అనేది పెద్ద టాస్క్. అసలే దసరా సందర్భంగా చాలా చిత్రాలు వస్తున్నాయి. వస్తున్న ఆరేడు చిత్రాల్లో ఇలాంటి మంచి చిత్రం వచ్చినప్పుడు మీడియానే ముందుకు తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఇలాంటి చిన్న చిత్రాలు తీయాలనే ఆత్రుత, భయం రెండూ ఉంటాయి. చిన్న చిత్రాలతోనే ఎక్కువ టాలెంట్ బయటకు వస్తుంది. మీడియానే జనాల వద్దకు ఈ చిత్రాన్ని తీసుకెళ్లాలి. ఈ చిత్రం బాగా ఆడితేనే టెక్నీషియన్లు, ఆర్టిస్టులకు మంచి పేరు, ఆఫర్లు వస్తాయి. ఆద్యంతం నవ్వించేలా ఉందని అందరూ చెబుతున్నారు. ఇలాంటి మంచి సినిమాను మీడియానే ముందుకు తీసుకెళ్లాలి. అక్టోబర్ 12న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి అని అన్నారు. డైరెక్టర్ వేణు మాట్లాడుతూ, సందీప్‌కి, సుహాస్, హర్షిత్‌కి థాంక్స్. ఆల్రెడీ ఈ మూవీని చూశాను. ప్రసాద్ ల్యాబ్‌లోనే 100శాతం రెస్పాన్స్ వచ్చిందంటే థియేటర్లో రెట్టింపు రెస్పాన్స్ వస్తుంది. నేను చాలా ఎంజాయ్ చేశాను. నాకు చాలా నచ్చింది. అందుకు అందరికీ ముందుగానే కంగ్రాట్స్ చెప్తాను. ఫ్యామిలీ అందరూ నవ్వుతూ ఎంజాయ్ చేసేలా మంచి సందేశాత్మక చిత్రం కానుంది అన్నారు. డైరెక్టర్ వశిష్ట మాట్లాడుతూ, ఇది ప్రీ రిలీజ్ ఈవెంట్‌లా లేదు, సక్సెస్ మీట్‌లా ఉంది. నేను ఆల్రెడీ మూవీని తీశాను. ఇంత సెన్సిటివ్ పాయింట్‌ను, ఎక్కడా అసభ్యతకు తావు లేకుండా అద్భుతంగా చేశారు. ఇలాంటి పాయింట్‌ను మాట్లాడేందుకు సిగ్గుపడతారు. కానీ అద్భుతంగా తీశారు. మనకు జరిగిందే స్క్రీన్ మీద కనిపిస్తోంది కదా? అని అందరూ కనెక్ట్ అవుతారు. స్కూల్ ఫీజులు, హాస్పిటల్ ఖర్చులు ఇలా ప్రతీ ఒక్కరికీ కనెక్ట్ అవుతుంది అన్నారు. సందీప్ రెడ్డి బండ్ల మాట్లాడుతూ, మా మూవీని ఇది వరకు చాలా చోట్ల ప్రదర్శించాం. మీడియా కూడా మా సినిమాను చూసింది. అందుకూ మంచి ప్రశంసలు కురిపించారు. నాకు ఇంత మంచి టీం ఇచ్చిన దిల్‌రాజుకి థాంక్స్. నాలుగేళ్ల క్రితం ఈ కథ ఓకే అయింది. సుహాస్ వల్లే ఈ ప్రాజెక్ట్ ముందుకు వెళ్లింది. ఆయనే నా మొదటి హీరో. మలయాళీ అయినా సంగీర్తన తెలుగులో డబ్బింగ్ చెప్పారు. ఈ మూవీలో చేసిన ఆర్టిస్టులందరికీ థాంక్స్ అన్నారు. సుహాస్ మాట్లాడుతూ, మా చిత్రానికి అన్ని చోట్ల మంచి రెస్పాన్స్ వచ్చింది. మీడియా కూడా మా చిత్రంపై ప్రశంసలు కురిపిస్తోంది. ఇంత మంచి సినిమాను నాకు ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. మా సినిమా దసరా సందర్భంగా అక్టోబర్ 12న రాబోతోంది. అందరూ చూడండి అని అన్నారు. సంగీర్తన మాట్లాడుతూ, మా మూవీ ఈవెంట్‌కు వచ్చిన వేణు, వశిష్టకి థాంక్స్. నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన మా దర్శక నిర్మాతలకు థాంక్స్. సినిమా చూసిన వారంతా కూడా ఎంతో సంతోషంగా థియేటర్ నుంచి బయటకు వస్తున్నారు. ఎడిటర్ పికె మాట్లాడుతూ, సుహాస్ అన్నతో నాకు ఇది ఆరో చిత్రం. చాయ్ బిస్కెట్ నుంచి ట్రావెల్ చేస్తున్నాను. మాది ఏడేళ్ల బంధం. ఆయన ఓ నిర్ణయం తీసుకోవడానికి చాలా ఆలోచిస్తాడు. అలాంటిది ఈ మూవీ ఓవర్సీస్ డిస్ట్రిబ్యూషన్ తీసుకున్నాడంటే అర్థం



చేసుకోవచ్చు. రోల్ రైడా మాట్లాడుతూ, జనక అయితే గనక యూత్, ఫ్యామిలీ ఇలా అందరినీ ఆకట్టుకుంటుంది. సుహాస్ తన విజయ పరంపరను ఈ చిత్రంతో కొనసాగిస్తాడు. ఇంత మంచి చిత్రంలో నాకు అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్ అని అన్నారు.

# 'మహాకాళి' మూవీ అనౌన్స్‌మెంట్స్

ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి ఫస్ట్ మూవీ 'హనుమాన్', క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ రచన, దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం పాన్ ఇండియా బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ప్రశాంత్ వర్మ పివిసియు నుంచి 3వ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశారు. ఆర్‌కెడి స్టూడియోస్‌పై రివాజ్ రమేష్ దుగ్గల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, ఆర్‌కె దుగ్గల్ సమర్పిస్తున్నారు. ఆర్‌కెడి స్టూడియోస్ భారతదేశంలోని ప్రముఖ మూవీ నిర్మాణం, పంపిణీ, కొనుగోలు సంస్థ, ఈ చిత్రంతో నిర్మాణంలోకి ప్రవేశిస్తోంది. ప్రశాంత్ వర్మ కథ, స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. మహిళా దర్శకురాలు పూజ అపర్ణ కొల్లూరు ఈ ప్రాజెక్ట్‌కి దర్శకత్వం వహిస్తున్నారు. ఆధ్యాత్మిక, పౌరాణిక అంశాల బ్లెండ్‌తో ఈ సినిమా ఉండబోతోంది. ఇది భారతదేశం నుంచి వస్తున్న ఫస్ట్ ఫిమేల్ సూపర్ హీరో, యూనివర్స్‌లో మోస్ట్ ఫెరోషియస్ సూపర్ హీరో మూవీ. ఈ చిత్రానికి బెంగాల్ యొక్క గొప్ప సాంస్కృతిక బ్యాక్ డ్రాప్ ఉన్న మహాకాళి అనే టైటిల్‌ను అనౌన్స్ చేశారు. ఈ చిత్రం ఇండియన్ సినిమాని రిడిఫైన్ చేసేలా ఉండబోతోంది. కాళీ దేవికి అనుసంధానించబడిన ప్రాంతం బెంగాల్ సెట్ చేయబడిన ఈ చిత్రం అద్భుతమైన విజువల్స్, ఎమోషనల్‌గా గ్రిప్పింగ్ కథనంతో ఉండబోతోంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో ఒక అమ్మాయి తన తలను పులికి సున్నితంగా తాకినట్లు ఉంది. ఈ నేపథ్యంలో గుడిసెలు, దుకాణాలు కనిపిస్తూ ప్రజలు



భయాందోళనకు గురవుతూ కనిపించారు. ఒక ఫెర్రిస్ వీల్ మంటల్లో చూడవచ్చు. బెంగాలీ ఫాంట్‌లో డిజైన్ చేసిన టైటిల్ పోస్టర్ మధ్యలో డైమండ్ లాంటి ఆకారం కనిపిస్తోంది. పోస్టర్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. మహాకాళి సాధికారత విశ్వాసం యొక్క ఎపిక్ జర్నీని ప్రామిస్ చేస్తోంది. కాళీ దేవి యొక్క ఉగ్రమైన, దయగల స్వభావం నుంచి ప్రేరణ పొందింది. ఈ చిత్రం భారతీయ మహిళల వైవిధ్యాన్ని, వారి అచంచలమైన స్ఫూర్తిని సెలబ్రేట్ చేసుకునేలా ఉండబోతోంది. మహాకాళి కేవలం సినిమా మాత్రమే కాదు, పక్షపాతము లేని, ప్రాతినిధ్యం వైపు ఉద్యమం.

# 'మా నాన్న సూపర్ హీరో' ప్రెస్‌మీట్

**నవ దళపతి** సుధీర్ బాబు హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మా నాన్న సూపర్ హీరో. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సిఎఎం ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి ఇవి సెల్యులాయిడ్స్ బ్యానర్‌పై సునీల్ బలుసు నిర్మించారు. అర్ణ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో సాయి చంద్, సాయాజీ షిండే కీలక పాత్రలు పోషించారు. ప్రెస్‌మీట్‌లో హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ, దాదాపు పది థియేటర్స్‌లో మా నాన్న సూపర్ హీరో పెయిడ్ ప్రీమియర్స్ వేశాం. అక్కడ్నుంచి యూనానిమస్‌గా బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ వచ్చింది. మేము ఎక్కడైతే పబ్లిక్ కనెక్ట్ అవుతారని అనుకున్నాము సరిగ్గా మేము ఊహించినట్లే ఆడియన్స్ కనెక్ట్ అవుతున్నారు. వైజాగ్‌లో ఒక మాస్ థియేటర్లో ఆడియెన్స్‌తో కూర్చొని సినిమా చూశాను. కొన్ని సీన్స్‌కి క్లాప్స్ కొడుతున్నప్పుడు ఆడియెన్స్‌కి ఈ సినిమా ఎంత బాగా నచ్చిందో అర్థమవుతోంది అన్నారు. నిర్మాత సునీల్ మాట్లాడుతూ, థాంక్యూ ఎవ్రీ వన్. ప్రీమియర్స్ నుంచి చాలా మంచి రెస్పాన్స్ వస్తుంది. అభిలాష్ అండ్ టీం వర్క్ వెరీ హార్డ్. సుధీర్ బాబు సినిమాలో చాలా బాగా చేశారు. ఈ సినిమ చాలా పెద్ద బ్లాక్ బస్టర్ అవుతుందనే నమ్మకం ఉంది. ఈ సినిమాకి ఎక్సైట్‌మెంట్, కాన్ఫిడెన్స్ ఉంది. టెన్షన్ లేదు. ఎందుకంటే ప్రీమియర్స్ నుంచి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది అన్నారు. హీరోయిన్ అర్ణ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ప్రీమియర్స్‌కి చాలా బ్యూటీఫుల్ రెస్పాన్స్ వచ్చింది. థాంక్స్ సో మచ్ అన్నారు. డైరెక్టర్ అభిలాష్ మాట్లాడుతూ, అందరికీ థాంక్యూ. మీడియా మొదటి నుంచి మమ్మల్ని ఎంతగానో ఎంకరేజ్ చేసింది. మీ అందరి సపోర్ట్‌కి థాంక్యూ సో మచ్. ప్రీమియర్స్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. అందరూ చాలా బాగా ఎంజాయ్ చేస్తున్నారు. ఫిమేల్ ఆడియెన్స్ సన్‌ఫాదర్ ఎమోషన్‌కి కనెక్ట్ అవుతారా లేదా అనుకున్నాను కానీ వాళ్లు కూడా చాలా అద్భుతంగా కనెక్ట్ అవుతున్నారు అన్నారు. యాక్టర్ శశాంక్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మామూలుగా ఏ సినిమాకైనా రిలీజ్ అయినప్పుడు ఎక్సైట్‌మెంట్, టెన్షన్ ఉంటుంది. లక్కీగా మేము ఎక్స్పెక్ట్ చేసిందాని కంటే బెటర్‌గా ఉంటుందని అనుకుంటున్నాను. అభిలాష్ అండ్ క్రూ ఈ సినిమాకోసం చాలా హార్డ్ వర్క్ చేశారు అన్నారు.



# 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో'

**వైవిధ్యమైన పాత్రలు,** సినిమాలతో వెర్సటైల్ యాక్టర్‌గా తనదైన గుర్తింపు సంపాదించుకున్న తిరువీర్ కథానాయకుడిగా కొత్త సినిమా ది గ్రేట్ ప్రీ వెడింగ్ షో హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభమైంది. బై7పి.ఎం ప్రొడక్షన్స్, పప్పెట్ షో ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వంలో సందీప్ అగరం, అష్మితా రెడ్డి ఈ మూవీని నిర్మిస్తున్నారు. కమిటీ కుర్రోళ్లు ఫేమ్ టీనా శ్రావ్య కథానాయిక, ముహూర్తం సన్నివేశానికి రానా దగ్గుబాటి క్లాప్ కొట్టగా, సందీప్ అగరం కెమెరా స్విచ్ ఆన్ చేశారు. రాహుల్ శ్రీనివాస్ గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా నిర్మాతలు సందీప్ అగరం, అష్మితా రెడ్డి మాట్లాడుతూ, మా దిగ్రేట్‌ప్రీ వెడ్డింగ్ షో సినిమాను సపోర్ట్ చేయడానికి ఇక్కడకు వచ్చిన రానాకి, ఇతర సినీ పెద్దలు, ప్రముఖులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలను తెలియచేస్తున్నాను. కామెడీ డ్రామా జోనర్‌లో సినిమాను రూపొందిస్తున్నాం. దర్శకుడు రాహుల్ శ్రీనివాస్ కొత్త పాయింట్‌తో సినిమాను తెరకెక్కిస్తున్నారు. నవంబర్ 7 నుంచి రెగ్యులర్ షూటింగ్‌ను స్టార్ట్ చేస్తున్నాం. హీరో తిరువీర్‌కి థాంక్స్ అన్నారు. దర్శకుడు రాహుల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో సినిమా కామెడీ డ్రామా మూవీగా అలరించనుంది. నవంబర్ 7 నుంచి ఎస్.కోట, వైజాగ్ ప్రాంతాల్లో చిత్రీకరణను జరపబోతున్నాం. అవకాశం ఇచ్చిన హీరో తిరువీర్‌కి, నిర్మాతలు సందీప్ అగరం, అష్మితారెడ్డికి ధన్యవాదాలు అన్నారు.



# 'సుందరకాండ' నుంచి సాంగ్ రిలీజ్

**హీరో నారా రోహిత్** ల్యాండ్‌మార్క్ 20వ మూవీ సుందరకాండతో అలరించడానికి రెడీ అవుతున్నారు. డెబ్యూటెంట్ వెంకటేష్ నిమ్మలపూడి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. ఇటీవలే రిలీజైన టీజర్ హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. లియోన్ జేమ్స్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఫస్ట్ సింగిల్ బహుశ సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. మేకర్స్ సెకండ్ సింగిల్ హమ్మయ్య సాంగ్‌ని రిలీజ్ చేశారు. ఈ సాంగ్‌ని ఫుట్ ట్యాపింగ్ మెలోడీగా కంపోజ్ చేశారు. లియోన్ జేమ్స్, రామ్ మిర్యాల, లియోన్ తమ ఎనర్జిటిక్ వొకల్స్‌తో మెస్మరైజ్ చేశారు. శ్రీ హర్ష ఈమాని లిరిక్స్ ఆకట్టుకున్నాయ. ఈ సాంగ్‌లో నారా రోహిత్ డ్యాన్స్ మూమెంట్స్ అలరించాయి. ఓవరాల్‌గా, హమ్మయ్య సాంగ్ ఇన్స్టంట్ హిట్ అయ్యింది. ఈ చిత్రానికి ప్రదీప్ ఎం వర్మ సినిమాటోగ్రఫీ అందించగా, రాజేష్ పెంటకోట ఆర్ట్ డైరెక్టర్. సందీప్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. మూవీ విడుదలకు సిద్ధమవుతోంది. నటీనటులు: నారా రోహిత్, వృత్తి వాఘని, శ్రీదేవి విజయ్ కుమార్, నరేష్ విజయ కృష్ణ, వాసుకి ఆనంద్, కమెడియన్ సత్య, అజయ్, విటివి గణేష్, అభినవ్ గోమతం, విశ్వంత్, రూపాలక్ష్మి, సునైనా, రఘుబాబు.



# 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఇంపార్టెంట్ షూటింగ్ షెడ్యూల్

**స్టార్ హీరో అజిత్** కుమార్‌తో పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీమూవీ మేకర్స్ రూపొందిస్తున్న బిగ్గెస్ట్ ఎంటర్‌టైనర్ గుడ్ బ్యాడ్ అగ్లీ. ఈ తెలుగు-తమిళ ద్విభాషా చిత్రానికి ఆదిక్ రవిచంద్రన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అజిత్ కుమార్‌ని మూడు డిఫరెంట్ ఎక్స్‌ప్రెషన్స్‌లో ప్రజెంట్ చేసిన ఈ పోస్టర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ మాడ్రిడ్‌లో జరుగుతోంది. ఈ కీలకమైన షెడ్యూల్‌లో అజిత్ కుమార్, ఇతర నటీనటులపై క్రూషియల్ సీన్స్ షూట్ చేస్తున్నారు. తాజాగా మేకర్స్ అజిత్ కుమార్ స్టన్నింగ్ లుక్‌ని రిలీజ్ చేశారు. వైట్ అండ్ వైట్ సూట్‌లో ఛార్మింగ్ స్టైల్‌లో డైనమిక్‌గా నిలుచున్న అజిత్ లుక్ మీడియాలో వైరల్ అవుతుంది. రీసెంట్ బ్లాక్ బస్టర్ మార్క్ ఆంటోనితో విజయాన్ని అందుకున్న అధిక్ రవిచంద్రన్ ఇప్పుడు స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్‌గా గుడ్ బ్యాక్ అగ్లీని తీసుకువస్తున్నారు. కోలీవుడ్ సూపర్ స్టార్ అజిత్ కుమార్ డిఫరెంట్ షేడ్స్‌తో కూడిన వెర్సటైల్ పాత్రలో నటిస్తున్న ఈ చిత్రం ఎక్సయిటింగ్ సినిమాటిక్ ఎక్స్పీరియన్స్‌ని అందించనుంది. నవీన్ యెర్నేని, వై రవి శంకర్ నిర్మిస్తున్న గుడ్ బ్యాక్ అగ్లీ టాప్ టెక్నికల్ టీం పని చేస్తున్న ఇండియన్ సినిమాలో ఒక హైలీ యాంటిసిపేటెడ్ ప్రాజెక్ట్. ఈ చిత్రానికి రాక్‌స్టాక్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రం 2025 సంక్రాంతిని విడుదల కానుంది. గుడ్ బ్యాడ్ అగ్లీ అభిమానులకు, ఆడియెన్స్‌కు గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించడానికి సిద్ధంగా ఉంది.





# విజయీభవ అంటున్న విజయదశమి

మన భారతీయ సంప్రదాయంలో పండుగలకు అత్యంత ప్రాముఖ్యత ఉంది. మనకి ప్రతి నెల ఏదో ఒక పండుగ వస్తూనే ఉంటుంది. ఇలా వచ్చే ప్రతి పండుగకి విశిష్టత ఉంది. ఇంత విశిష్టమైన పండుగలలో దసరా పండుగకు మన పెద్దలు పెద్దపీట వేశారనే చెప్పాలి. ఈ పండుగని దేవాలయాల్లో, ఇళ్లల్లో కూడా పిల్లలు, పెద్దలు అందరూ కలిసిమెలిసి అత్యంత వైభవంగా జసరుపు కుంటారు. ఈ దసరా పండుగను ఆశ్వీజ శుద్ధ పాడ్యమి నుండి నవమి వరకు 9 రోజులు దేవీ నవరాత్రులు, పదవరోజు విజయదశమి కలిపి 'దసరా' అంటారు. ఇది ముఖ్యంగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యతనిచ్చే పండుగ. ఈ పండుగను 'నవరాత్రి, శరన్నరాత్రి అని కూడా పిలుస్తారు. మన సనాతన ధర్మంలో పురాణాల్లో విజయదశమికి అత్యంత ప్రాధాన్యత ఉంది.



దేవతలు దానవులు కలిసి పాల సముద్రానికి వెడుతున్నప్పుడు అమృత బాండము బయటకి వచ్చినటువంటి రోజు ఏదైతే ఉందో ఆ రోజే వియజదశమి. అలాగే రామాయణంలో రాముడు రావణాసురుడిని సంహరించే ముందు అమ్మవారి అనుగ్రహం పొందిన రోజు కూడా ఈ రోజే. అలాగే మహాభారతంలో అర్జునుడు శమీ వృక్షాన్ని పూజించి శమీ వృక్షం మీద దాచుకున్న ఆయుధాలన్ని తీసుకొని యుద్ధానికి బయలుదేరి కౌరవుల మీద విజయం సాధించినటువంటి రోజు. జ్యోతిష్య శాస్త్రం కూడా విజయదశమిని విజయ మూహూర్తమని అంటారు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం విజయదశమికి ప్రత్యేకమైన ముహూర్తంతో పనిలేదు. ఆ రోజున ఏ పని ప్రారంభించిన తప్పక విజయం సాధిస్తాము దేవీ నవరాత్రులలో తొమ్మిది రోజులు అమ్మ వారిని పూజించిన తర్వాత దశమి రోజు శ్రవణా నక్షత్రం ఉంటుంది. శ్రవణా నక్షత్రం విజయదశమి సుదినంలో రావడంతో ఏ కొత్త పని ప్రారంభించినా విజయం సాధించి ఉన్నత స్థానానికి చేరుకుంటాము. ఈ విజయదశమి రోజున జ్యోతిష్క శాస్త్ర పరంగా అమ్మవారి అనుగ్రహం పొందడానికి చాలా విశేషమైనటువంటి రోజు. ఈ పండుగని జరుపుకోవడం వెనక ఓ పురాణం గాధ ఉంది. పూర్వం మహిషాసురుడనే రాక్షసుడు ఉండేవాడు. మహిష రూపంలో పుట్టడం వల్ల అతనికి ఆ పేరు వచ్చింది. 'మహిషా' అంటే 'దున్నపోతు' అని అర్థం. అతి బలవందుడైన మహిషాసురుడికి ముల్లోకాలను జయించాలనే దుర్బుద్ధి పుట్టింది. దాంతో నిద్రాహారాలు మాని ఏళ్ళ తరబడి తపస్సు చేయడం మొదలుపెట్టాడు. ఇలా తపస్సు చేస్తే బ్రహ్మ నుంచి వరాలు పొందవచ్చు అన్న ఆలోచన కూడా ఉంది. ఇలా తపస్సు చేస్తుండగా బ్రహ్మ వరం కోరుకోమన్నాడు. ఈ ప్రపంచంలో ఏ పురుషుడి నుండి చావు ఉండకూడదని వరం అడిగాడు.



బ్రహ్మ వరం ప్రసాదించాడు. ఇక రాక్షసుడు ముల్లోకాల మీద పడి ప్రజలను హింసించసాగాడు. నత్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఈ రాక్షసుడిని చంపడానికి ఉపాయం ఆలోచించారు. మహిషాసురుడి చావు ఓ స్త్రీ చేతిలో ఉంది. కాబట్టి త్రిమూర్తులు ఓ దేవతని సృష్టించారు. ఆ దేవత దుర్గామాత. మహిషాసురుడితో యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్న దుర్గాదేవికి మిగతా దేవతలంతా తమ ఆయుధాలను ఇచ్చారు. దేవేంద్రుడు వజ్రాయుధాన్ని, విష్ణువు సుదర్శన చక్రాన్ని, శివుడు త్రిశూలలాన్ని.. ఇలా దేవతలంతా తమ ఆయుధాల్ని అమ్మకు అందించి అండగా నిలిచారు. ఈ ఆయుధాలు అన్నింటిని తీసుకొని సింహాన్ని వాహనంగా చేసుకుని మహిషాసురుని సంహరించడానికి వెళ్లింది. హోరాహోరీగా 9 రోజులు మహిషాసురుడితో యుద్ధం చేసి పదవరోజు మహిశాసురుడిని సంహరించింది. అప్పుడు దేవతలంతా సంబరాల జరుపుకుంటారు. ఈమహిషాసుర సంహారమే విజయదశమికి నాంది పలికింది. ఇలా సంహరించిన తర్వాత ఆశ్వీజ శుద్ధ దశమి రోజు 'రాజరాజేశ్వరి దేవి'గా దర్శనమిస్తారు. ఈ రోజు ఇచ్చా, జ్ఞాన, క్రియాశక్తులను భక్తులకు అనుగ్రహించే తల్లిగా యోగ మూర్తిగా రాజరాజేశ్వరి దేవి నేటికి పూజలు అందుకుంటున్నారు. ఈ రోజు ఏ వృత్తికి సంబంధించిన వారు ఆ వస్తువులకి పూజ చేయడం ఆనవాయితి. అయితే మనం కూడా విజయం సాధించాలంటే పూజ చేయాలి. ఇలా చేస్తే ఏ పనిలోనైనా విజయం సాధిస్తాం. ఈ రోజు అమ్మవారికి షడ్రసోపేతమైన భోజనం అంటేకట్టెపొంగలి, చక్కెరపొంగలి, పులిహోర, వడపప్పు, పానకం, గారెలు లాంటి పిండి వంటలు నైవేద్యంగా సమర్పించాలి. ఈ రోజు బొమ్మల కొలువు పెట్టుకొని ముత్తయిదువుల్ని పేరంటం పిలిచి వారికి వాయినాలు ఇచ్చి సత్కరిస్తే అమ్మవారు వారి రూపంలో వచ్చి ఆశీస్సులు అందజేస్తారు. ఈ విజయదశమి రోజు జమ్మి చెట్టుకి కూడా పూజలు చేస్తారు. సాధారణంగా ప్రకృతిలో ఉన్న అన్ని వృక్షాలకు ఓ ప్రత్యేకత ఉంది. అదే విధంగా 'పంచ పల్లవాలు' అని చెప్పి మర్రి, మామిడి, మేడి, రావి, మర్కటి అంటే జువ్వి చెట్ల ఆకులను కలశాలలో పెట్టి పూజా అనంతరం ఆ నీరుతో సంప్రోక్షణ చేయడం జరుగుతుంది. ఇలా ప్రకృతిలో లభించే అనేక వృక్షాలలో ఔషధ గుణాలు ఉంటాయి.కాబట్టి వాటికి ప్రత్యేకత ఉంది. అలాగే జమ్మి చెట్టుకి కూడా ఉంది. దీనినే 'శమీ వృక్షం' అని కూడా అంటారు. అలాగే ఈ చెట్టుని పూజించి ప్రదక్షణలు చేస్తే శుభాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ జమ్మి వృక్షానికి ప్రదక్షిణలు చేసేప్పుడు 'శమీ శమయతే పాపం/ శమీ వినాశనీ/ అర్జునస్య ధనుర్దారీ/ రామస్య ప్రియదర్శినం/ 'ఇలా ఈ శ్లోకాన్ని చదువుతూ ప్రదక్షణలు చేయడం వలన ఆ జమ్మి వృక్షం యొక్క అనుగ్రహం కలిగి అన్నింటా విజయం సాధిస్తారు. అలాగే శమీ వృక్షం కనకధారలు కురిపిస్తుందని పెద్దలు చెబుతారు. దీనిని బంగారంగాకూడా భావిస్తారు. ఈ రోజున జమ్మి ఆకులను పెద్దలకు సమర్పించి వారి ఆశీస్సులు తీసుకుంటారు. ఈ ఆకులను బీరువాలో గల్లా పెట్టెలో పెట్టుకొని ధన ధాన్యాలు, సంపదలు అభివృద్ధి చెందాలని కోరుకుంటారు. ఈ విధంగా విజయదశమి రోజున ఋషి పరంపరను, పెద్దలు ఆచరిస్తున్న పద్ధతులను అందరు ఆచరిస్తూ విజయం సాధించాలని కోరుకుంటూ.. అందరికీ విజయదశమి శుభాకాంక్షలు.

**- పింగళి భాగ్యలక్ష్మి**

## నేడు అలంకరణ

### శ్రీ రాజరాజేశ్వరి దేవిగా దుర్గమ్మ



రాజరాజేశ్వరి రాజ్యదాయినీ రాజ్యవల్లభా !
రాజత్కృపా రాజపీఠ నివేశిత నిజాశ్రితా !!
"అంబా రౌద్రిణి భద్రకాళి బగళా జ్వాలాముఖీవైష్ణవీ
బ్రహ్మణీ త్రిపురాంతకి సురనుతా దేదీప్యమానోజ్జ్వలా
చాముండాశ్రిత రక్షపోష జననీ దాక్షాయణీ పల్లవి
చిద్రూపి పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ"

దసరా ఉత్సవాలలో దశమి తిధిన అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరీదేవిగా దర్శనమిస్తారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారి చివరి రూపం శ్రీ రాజరాజేశ్వరీదేవి. సకల భువన బ్రహ్మాండాలకు ఈమె ఆరాధ్యదేవత. మహాత్రిపుర సుందరిగా ఈ దేవత త్రిపురాత్రయంలో పూజలందుకుంటుంది. ఈమెను 'అపరాజితాదేవి' గా కూడా భక్తులు పూజించే ఆచారం ఉంది. ఈమె స్వప్రకాశ జ్యోతి స్వరూపిణి. కోటి సూర్య సమప్రభ. కోటి సూర్యులను ఒకసారి ఒకేచోట చేర్చినంత ప్రకాశవంతంగా ఈ తల్లి వెలుగొందుతుంటుంది. పరమేశ్వరుడి వామఅంకం ఈమెకు ఆసనం. ఇచ్ఛా, జ్ఞాన, క్రియా శక్తులను ఈ మూర్తి తన భక్తులకు వరాలుగా అనుగ్రహిస్తుంది. ఈమె యోగమూర్తి. మాయా మోహిత పూరితమైన మానవ మనోచైతన్యాన్ని శ్రీరాజరాజేశ్వరీదేవి ఉద్దీపితం చేసి, మోక్ష కైవల్యాన్ని కలిగిస్తుంది. అనంత శక్తి స్వరూపమైన శ్రీచక్రానికి ఈమె అధిష్ఠాన దేవత.

**అలంకారం:** ఆకుపచ్చ వర్ణం లేదా లేత కనకాంబరం వర్ణం కలిగిన పట్టుచీరతో అలంకరిస్తారు.

**మంత్రం:** "ఐం క ఏ ఈల హ్రీం, క్లీం హసకహల హ్రీం సౌః సకల హ్రీం" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. శ్రీలలితా సహస్రనామం పారాయణ చేసి కుంకుమార్చన, సువాసినీ పూజ చేయాలి. శ్రీచక్రార్చన చేస్తే మంచిది.

**నివేదన:** అమ్మవారికి లడ్డూలు నివేదన చేయ్యాలి.

**- భట్టిప్రోలు నటరాజ కుమార్**

## ఫోన్ సమయం తినేస్తుంది !

**ఉదయాన్నే స్నేహితురాలి ఫోన్..నిన్న ఆఫీసులోని తమ విభాగంలో జరిగిన విషయాలన్నీ పూస గుచ్చినట్లు చెబుతోంది.** ఆసక్తితో వింటూ పనిచేస్తుంటే ఎంతకీ



తెమలదే! పనంతా పూర్తయ్యింది ఇక, రెడీ అవ్వడమే మిగిలింది.. కాసేపు విశ్రాంతి పేరుతో ఫోన్ పట్టుకుంటే చాలు..రీల్స్, షార్ట్స్ అంటూ సమయం గడిచిపోయింది. తీరా ఆఫీసుకు బయలుదేరేటప్పుడు హడావుడి. ఈ రెండు సందర్భాలే కాదు.. ఫోన్ మితిమీరి వాడటం వల్ల వచ్చే ఇబ్బందులు చాలానే ఉంటాయి. ఈ రోజుల్లో మొబైల్ అరచేతిలో ప్రపంచాన్ని చూపించేస్తుంది. కానీ, దాన్ని సరైన దారిలో వాడకపోయినా, నియంత్రించుకునే మార్గం తెలియకపోయినా విలువైన సమయమెంతో వృథా అవుతుంది. అలాకాకూడదంటే.. ఇతర పనులకు టైమ్ కేటాయించినట్లే ఫోన్ మాట్లాడేందుకు నిర్దేశించుకోమంటున్నారు. నిపుణులు. డెస్క్‌టాప్ మీద తప్ప మొబైల్‌లో సామాజిక మాధ్యమాలను లాగిన్ అవ్వొద్దని చెబుతున్నారు. అలానే భోజనం చేసేటప్పుడు, నిద్రపోయేటప్పుడు డిజిటల్ తెరలకు దూరంగా ఉండటం తప్పనిసరి. ఇక, అలారం కోసమనో, టైమ్ చూసుకునేందుకనో ఫోన్ మీద ఆధారపడుతుంటే నెమ్మదిగా ఆ పని మానేయండి. గడియారంలోనో, స్మార్ట్ ఫోన్‌లోనో రిమైండర్ పెట్టుకోండి. ఇవన్నీ మీ పనుల వేగం పెంచుతాయి. ప్రయత్నించి చూడండి. □

## లెహంగ కొత్త లుక్

పండగలు, వేడుకలలో ప్రత్యేకంగా వెలిగిపోవాలన్నా.. యంగ్‌లుక్‌తో మెరిసిపోవాలన్నా.. అన్నింటికీ ఒకే ఆన్సర్‌గా సమాధానం లెహంగ అనేది నవతరం మాట. దానికి తగ్గట్టు ఇండోవెస్ట్రన్ లుక్‌తో మెరిసిపోయే ఈ డిజైన్స్ పండుగలకు పెళ్లిళ్ల సీజన్‌కు వైవిధ్యంగా ఉన్నాయి. ఏ పట్టు, జార్జెట్, బ్రోకేడ్.. మెటీరియల్ ఏదైనా లెహంగా గ్రాండ్‌గా వెలిగిపోతుంది. దానిమీదకు ధరించే టాప్ మాత్రం కాలర్‌టైప్, పెప్లమ్, సింగిల్ షోల్డర్.. వంటి డిజెన్స్ అయితే మోడర్న్‌గా ఆకట్టుకోవచ్చు. సంప్రదాయ వేడుకలకు ప్రత్యేక కళను తీసుకురావచ్చు






## ఆరోగ్య భాగ్యం

# అక్యులార్ ట్యూబర్క్యులోసిస్-2



**డాక్టర్ కె.ఉమాదేవి**
**తిరుపతి**

**సెకండరీ ఇన్ఫెక్షన్ :** సెకండరీ ఇన్ఫెక్షన్ వల్ల కను రెప్పలకి టి.బి. ఇన్ఫెక్షన్ టిబి టార్చ్ టైస్, ఆస్టియో మయలైటిస్, కన్నీ టి గ్రంథుల టి.బి. ఇన్ఫెక్షన్ వస్తుంది. దీని వల్ల చిన్న చిన్న అల్సర్ పాల్పెబ్రల్ కంజెక్టివా మీద వస్తుంది. ట్రాకోమా ఫాలికిల్స్ వస్తాయి. చిన్న పాలిప్స్ వంటి గ్రోత్ వస్తాయి. దీనివల్ల నొప్పి, ఇరిటేషన్ ఉంటుంది.

**ఫ్లెక్టినోలోసిస్ :** దీన్నే ఫ్లెక్టిన్యూలర్ కెరటో కంజెక్టివైటిస్ అంటారు. ఇది టిబి బాసిల్లై డైరక్ట్‌గా ఎటాక్ కావడం వల్ల వస్తుంది. ఇది నాన్‌స్పెసిఫిక్, ఎలర్జిక్ రియాక్షన్ రెస్పాన్స్, ఫారిన్ ప్రోటీన్ వల్ల వస్తుంది. పిల్లల్లో ఎక్కువ. గుండ్రటి చిన్న పసుపు లేదా గ్రే కలర్‌లో ఉండి చిన్న పొక్కులు కొంచెం ఉబ్బెత్తుగా కన్పిస్తాయి. వీటి చుట్టు ఎర్రగా ఉంటుంది. వెలుతుర్ని చూడలేరు. నెగ్లెక్ట్ చేసిన కార్నియల్ అల్సరేషన్ ఏర్పడుతుంది.

**కార్నియా:** కార్నియల్ టి.బి. కంటిలోని సెకండరీ ఇన్ఫెక్షన్ వల్లవస్తుంది.

**స్లీరోజింగ్ కెరటైటిస్ :** మొదట వాసునకలార్ కరిజేషన్ ఏర్పడి క్రమేణా తెల్లటి నాలుక లాంటి గ్రోల్ స్క్లీరా నుంచి వస్తుంది. దీని వల్ల కంటి చూపు పోతుంది. అంధ్యత్వం వస్తుంది. ఒక వేళ చికిత్స చేసుకున్న కార్నియల్ స్కార్స్ ఏర్పడతాయి. కార్నియా క్రింది భాగంలో ఇవి ఏర్పడతాయి. ఒక్కోసారి ఇంట్రా కార్నియల్ నోడుల్స్ ఏర్పడ తాయి. ముసలివారిలో ఎక్కువ. కార్నియాలో ట్యుబిర్‌క్యులార్ అల్సర్స్ ఏర్పడ తాయి.

**స్క్లీరా:** ఎపిస్క్లీరైటిస్ తో పాటు ఆర్థ్రయిటిస్, గేట్, ఫోకరల్ ఇన్ఫెక్షన్ ఉంటుంది. ఇది హైపర్ సెన్సినిటీ ట్యూబర్ క్యులిన్ ప్రోటీన్ వల్ల వస్తుంది. ఆంటిరీయర్ భాగంలో ఇన్ఫెక్షన్ వల్ల ఆన్యులిర్ స్క్లీరైటిస్ వస్తే, పోష్టిరియల్ భాగంలో ఇన్ఫెక్షన్ వల్ల పోష్టిరియర్ స్క్లీరైటిస్ లేదా స్క్లీరోటెనోనైటిస్, కనురెప్పల వాపు,కన్ను కదల్చక పోవ దం, కనురెప్పలు వాలిపోవడం వంటి లక్షణాలుంటాయి.

**యువియల్ ట్రాక్ :** ఇది రక్తం ద్వారా యువియల్‌లోని ఏ భాగంలోనైనా వస్తుంది. ఆంటిరియర్, ఇంటర్‌మిడి యేట్, పోష్టిరియర్ భాగంలో రావచ్చు. ఇది 1940లో గైటిన్, 1941లో ఉడ్స్ కనుగొన్నా 80% మందిలో గ్రాన్యులోమాటిస్ యూవైటిస్ వస్తుంది. 1960లో 20% సెకండరీ టి.బి. ఇన్ఫెక్షన్ వల్ల వస్తుందని కనుగొన్నారు.



ఐరైటిస్, కొరైడైటిస్, మిలియరీ ట్రైప్ గ్రాన్యులోమాటిస్ గ్రోత్ ఏర్పడుతుంది. ఇది కొంచెం పసుపు, తెలుపు వర్ణంలో ఉండి చుట్టూ చిన్న చిన్న పొడుచుకొని వచ్చి నట్టుండే భాగాలుం టాయి. కన్‌గ్లోమిరేట్ ల్యూబర్‌క్యుల్స్ ఏర్పడడం వల్లవెరిస్‌లోన ఆ భాగం జారిపోతుంది. దీని వల్ల కంటి చూపు పోతుంది. కొనినన సార్లు ఎలర్జిటిక్ కూడా వస్తుంది. ట్యూబర్‌క్యులస్ మెనింజైటిస్ ఉన్నప్పుడు పిల్లల్లో చిన్న చిన్న మిలియరీ ట్యూబర్కుల్స్ వస్తాయి. ఇవి 3-4 దాకా ఉంటాయి. ఒక్కోసారి తీవ్రత ఎక్కువగా ఉన్న 60-70% దాకా ఉంటాయి. సూగోగ్లియోనూవంటి ట్యూయర్స్ కూడా ఏర్పడతాయి.

**రెటీనా :** టిబి రెటీనా రక్తం ద్వారా లేదా సిలియరీ ట్యూబర్‌కునయల్స్ పగలడం వల్ల బాసిల్లై రెటినాలోకి చేరుతుంది దీని వల్ల టి.బి. పెరిప్లెబైటిస్ వస్తుంది.వినరటియస్ హెమరేజ్ ఏర్పడుతుంది. ఇవి యుక్తన వయ స్కుల్లో ఎక్కువ. రెటినల్ వెయిన్స్‌లో త్రాంబో సిస్, ఎన్యూరిజమల్ డైంటేషన్ ఏర్పడతాయి. □

## ముఖాన్ని ఇలా శుభ్రంచేసుకోవాలి..

చలికాలం రాబోతుంది. ఆ కాలంలో అందాన్ని సంరక్షించుకోవడమంటే అంత సులభం కాదు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా, చక్కటి ఆహార నియమాలు పాటించినా.. చర్మం పొడిబారిపోవడంతో పాటు ఇతర చర్మ సమస్యలు సైతం తలెత్తు తుంటాయి. అయితే వీటనినన్నంటికీ మనకు తెలియ కుండా చేసే కొన్ని పొరపాట్లే కారణం అంటున్నారు సౌందర్య నిపుణులు.



'నురగ'కు బదులు అవి .. ముఖాన్ని, శరీరాన్ని శుభ్రం చేసుకోవడానికి ప్రస్తుతం వివిధ రకాల ఫేస్‌వాష్‌లు, బాడీ వాష్‌లు అందుబాటులో ఉన్నాయి. ఫోమ్ (నురగ) ఆధారిత వాష్‌లూ లభిస్తున్నాయి. అయితే ఇలాంటివి చలికాలంలో ఉపయోగించడం వల్ల చర్మం మరింత పొడిబారిపోతుందం టున్నారు నిపుణులు. అందుకే ఫోమ్‌కి బదులు జెంటిల్, క్రీమ్ క్లెన్సర్లు.. వంటివి ఉపయోగిస్తే చర్మానినన తేమగా, మృదువుగా ఉంచుకోవచ్చని చెబుతున్నారు.

**డబుల్ క్లెన్సింగ్ వద్దే వద్దు.....** కాలమేదైనా చాలామందికి పదే పదే ముఖం కడుక్కోవడం అలవాటు. ఈ క్రమంలోనే కొంతమంది డబుల్ క్లెన్సింగ్ పద్ధతిని పాటిస్తుంటారు. అంటే.. ఒకేసారి రెండుసార్లు ముఖం శుభ్రం చేసుకోవడం అన్నమాట! ఇందులో భాగంగా తొలుత చర్మంపై ఉన్న జిడ్డును తొలగించుకోవడానికి ఆయిల్ ఆధారిత క్లెన్సర్‌తో ముఖం కడుక్కోవడం, ఆపై నీటి ఆధారిత క్లెన్సర్‌తో చర్మంపై ఉండే చెమట, ఇతర మలినాల్ని తొలగించడం, నిజానికి దీనివల్ల చర్మం మరింతగా పొడిబారి పోతుందంటున్నారు నిపుణులు. అంతేకాదు.. మేకప్ ఉపయోగించకుండా, మొటిమలు జిడ్డుదనం.. వంటి సమస్యలేవీ లేనివారు ఈ తరహా పద్ధతికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిదంటున్నారు. ఇక మిగతా వారు కూడా తమ చర్మ తత్వాన్ని బట్టి సరైన ఫేస్‌వాష్‌ని ఎంచుకొని, నిపుణుల సలహా మేరకు నిర్ణీత వ్యవధుల్లో ముఖాన్ని శుభ్రం చేసుకోవడం అన్ని విధాలా ఉత్తమం.

**అతి అనర్థమే...** ముఖంపై పేరుకున్న మృతకణాల్ని తొలగించుకునే క్రమంలో 'ఎక్స్‌ఫోలియేషన్' ప్రక్రియను పాటించడం మనకు తెలిసిందే! అయితే ముఖం మరింత మృదువుగా మారాలన్న ఉద్దేశంతో ఈ పద్ధతిని ఎక్కువసార్లు పాటించినా చర్మ ఆరోగ్యం దెబ్బతింటుందంటున్నారు నిపుణులు. □

## ఆరోగ్యానికి బొగడబంతి

వర్షాలు పడి పూలు విరగబూసే కాలంలో వస్తుంది బతుకమ్మ పండగ.. అందుకే ఇది పూల పండగ అయ్యింది. ఇందులో వాడే పూలల్లో బొగడ బంతి ఒకటి. మన చిన్ననాటి జ్ఞాపకాల దొంతరల్లో దాగిన ఈ పువ్వు.. ఇప్పుడు ఆధునిక అలంకరణల్లో అందంగా అమరిపోతోంది. పూల దండలూ, మండపాలు.. ఇలా అన్నింట్లోనూ కనిపిస్తుంది. రాణీరంగుతో పాటు లేత గులాబీ, ఊదా, తెలుపు రంగుల్లోనూ ఇది దొరుకుతుంది. దీన్నే గుండు బంతి, గ్లోబ్ ఉసిరి, వడమల్లి అని కూడా పిలుస్తారు. ఈ మొక్కలోనూ, పూల్లోనూ ఔషధాల్లోనూ ఔషధ గుణాలు ఎక్కువే. ముఖ్యంగా ఇందులోని బీటా సైనిన్‌ని సేకరించి క్యాన్సర్ ఔషధాల్లో వాడతారట. అలానే, ఈ మొక్కలో, పూలల్లో ఉండే ఆంథోసైనిన్లు మన చర్మాన్ని అతినీలలోహిత కిరణాలు నుంచి రక్షిస్తాయి. అంతేకాదు ఇందులోని యాంటీ మైక్రోబియల్ లక్షణాలు.. దగ్గు, జలుబు, వైరస్‌లను అడ్డుకుంటాయి. □



## పూరన్ పోలీ

**కావాల్సినవి :** మైదా, గోధుమ పిండి- కప్పు చొప్పున, శనగపప్పు-అర కప్పు, నెయ్యి-అర కప్పు, పసుపు-పావు చెంచా, తురుము-కప్పు, నీళ్లు-తీగినన్ని, యాలకులు-అయిదారు, ఉప్పు- తగినంత.



**తయారీ :** గిన్నెలో శనగపప్పు వేసి, నీళ్లు పోసి అరగంట నానబెట్టాలి. ఆ తర్వాత కుక్కర్‌లో వేసి మంటను మధ్యస్థంగా పెట్టి మూడు నాలుగు కూతలు వచ్చే వరకు ఉడికించుకోవాలి. మరో పెద్ద గిన్నెలో రెండు రకాల పిండి వేసి, నెయ్యి, పసుపు, ఉప్పు జత చేసి, నీళ్లు పోసి చపాతీ పిండిలా కలిపి 15 నిమిషాలు పక్కన పెట్టుకోవాలి. పొయ్యి మీద పాన్ పెట్టి నెయ్యి వేసుకుని అది వేడయ్యాక అందులో కచ్చాపచ్చాగా దంచుకున్న యాలకులు, ఉడికించిన పప్పు వేసి నీళ్లంతా ఇగిరిపోయేవరకు కలపాలి. కప్పు పప్పునకు రెండు కప్పుల బెల్లం తురుము కలపాలి. దగ్గర పడేవరకు కలుపుతూనే ఉండాలి. దీన్ని చల్లార్చి పక్కన పెట్టుకోవాలి. చపాతీ ముద్దను తీసుకుని కాస్త మందంగా పూరీల్లా చేసుకుని అందులో ఈ పప్పు, బెల్లం మిశ్రమాన్ని పెట్టి అన్ని వైపులా మూసేయాలి. ఆ తర్వాత మరోసారి పూరీల్లా చేసి పెనం మీద రెండు వైపులా నెయ్యి వేస్తూ కాల్చుకోవాలి. నవరాత్రుల్లో చేసే ఈ ప్రసాదం అమ్మవారికి సమర్పించాలి. □

# ఇక బ్యాటింగ్ ట్రిక్స్ పనిచేయవు



## బంతి తడి చేస్తే పెనాల్టీ
## పాయింట్ల పంపిణీలోనూ మార్పు
### దేశవాళీ క్రికెట్‌లో మారిన కీలక నిబంధనలు

**న్యూఢిల్లీ:** భారత్‌లో రంజీ ట్రోఫీతో సహా దేశవాళీ క్రికెట్‌లోని పలు నిబంధనలను మార్పు చేస్తూ భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఇందులో బ్యాటింగ్, బౌలింగ్ నుండి పాయింట్ల పంపిణీ వరకూ నియమాలను మార్చింది. ఈ సారి బ్యాటింగ్ నిబంధనలకు సంబంధించి ఇక నుండి దేశవాళీ క్రికెట్‌లో బ్యాట్స్‌మెన్ చాకచక్యం పనిచేయదు. ఇప్పటి వరకూ చాలా మంది బ్యాట్స్‌మెన్స్ విశ్రాంతి కోసం తమ ఇన్నింగ్స్‌ను మధ్యలో వదిలి విశ్రాంతి తీసుకోవడాని మైదానం నుండి బయటకు వెళ్లి, ఫ్రెష్ అప్‌అయి మళ్లీ బ్యాటింగ్‌కు వచ్చేవారు. కానీ ఈ కొత్త సీజన్‌లో ఇలా చేస్తే తక్షణమే ఔట్‌గా పరిగణిస్తారు. రిటైర్‌అయి మైదానం వీడిన బ్యాట్స్‌మెన్ మళ్లీ బ్యాటింగ్ చేయలేడు. దీనికి ప్రత్యర్థి జట్టు కెప్టెన్‌కు ఎలాంటి అభ్యంతరం లేకపోయినా, బ్యాట్స్‌మెన్‌ను ఔట్‌గా లెక్కలోకి తీసుకుంటారు. అంతేకాకుండా ఇక నుండి దేశవాళీ మ్యాచ్‌ల్లో కూడా సూపర్ ఓవర్ అమలు చేసే అవకాశం కల్పించింది. ఇక బౌలింగ్ విధానంలోనూ మార్పులు చేసింది. లాలాజలానికి సంబంధించి కఠినమైన చర్య తీసుకుంది. ఏదైనా జట్టు బంతిపై లాలాజలం ఉపయోగిస్తే, వెంటనే దానిని మార్చి కొత్త బంతిని వినియోగించాల్సి ఉంటుంది. ఇదే కాకుండా తక్షణమే ఆ జట్టుపై ఫెనాల్టీ కూడా విధించబడుతుంది.

అలాగే పరుగులు నిలిపివేసే నింధనల్లో మార్పులు తెచ్చింది. బ్యాట్స్‌మెన్ ఒక పరుగు తర్వాత ఓవర్ త్రో క్రమంలో బంతి బౌండరీకి చేరితే అప్పుడు 4 పరుగులు మాత్రమే స్కోరుకు జోడిస్తారు. ఐసిసి టి20 వరల్డ్ కప్-2024 సందర్భంగా కుదిరిన ఒప్పందం ప్రకారం ఈ నిబంధనను మార్చినట్లు బోర్డు తెలిపింది.

అంతకు ముందుకు బ్యాట్స్‌మెన్ చేసిన పరుగులు, బౌండరీ పరుగులు రెండూ స్కోర్ బోర్డుకు జోడించేవారు. దీనికి ఇప్పుడు స్వస్తి చెప్పారు. కాగా సికె నాయుడు పోటీల్లో పాయింట్ల పంపిణీకి సంబంధించి కూడా మార్పులు చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 98 ఓవర్లలో 398 పరుగులకు ఆలౌట్ అయితే అది 4 బ్యాటింగ్ పాయింట్లు పొందుతుంది. ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు 5 పెనాల్టీ పరుగులు పొందితే అప్పుడు స్కోరు 98 ఓవర్లలో 403 అవుతుంది. దీంతో మొత్తం 5 బ్యాటింగ్ పాయింట్లు పొందుతుంది.

అలాగే ముందుగా బ్యాటింగ్‌కు దిగిన జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 100.1 ఓవర్లలో 398 పరుగులకు ఆలౌట్ అయితే 4 బ్యాటింగ్ పాయింట్లు ఇస్తారు. ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు 5 పెనాల్టీ పరుగులు సాధిస్తే అప్పుడు స్కోరు 100.1 ఓవర్లలో 403 పరుగులు అవుతుంది. కానీ 5వ బ్యాటింగ్ పాయింట్ లభించదు. ఇటు వంటి కీలక మార్పులు చేయడంతో ఆటగాళ్లలో గుబులు రేకెత్తిస్తోంది.



# పాక్ ఘోర పరాజయం
## 147 యేళ్ల టెస్టు చరిత్రలో అత్యంత చెత్త రికార్డు

**న్యూఢిల్లీ:** టెస్టు క్రికెట్‌లో పాకిస్థాన్ జట్టు తమ ఓటముల పరంపరను కొనసాగిస్తోంది. ముల్తాన్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో ఇన్నింగ్స్‌లో 47 పరుగుల తేడాతో పాకిస్థాన్ ఘోర ఓటమిని చవిచూసింది. 267 పరుగుల వెనుకంజతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన పాకిస్థాన్ 220 పరుగులకే ఆలౌట్ అయింది. పాక్ రెండో ఇన్నింగ్స్‌లో అఘా సల్మాన్ 63 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇంగ్లండ్ బౌలర్లలో స్పిన్నర్ జాక్ లీచ్ 4 వికెట్లు పడగొట్టగా, అట్కిన్‌సన్ 2 వికెట్లు, కార్సే 2 వికెట్లు సాధించారు. కాగా ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 823 పరుగులకు భారీ స్కోరు చేసింది. ఇంగ్లీష్ బ్యాటర్లలో హ్యారీ బ్రూక్ 317 పరుగులుతో ట్రిపుల్ సెంచరీ చేసి మెరవగా, జో రూట్ 262 పరుగులతో డబుల్ సెంచరీ చేశాడు. ఇక ఈ మ్యాచ్‌లో ఘోర పరాజయాన్ని చవిచూసిన పాకిస్థాన్ అత్యంత చెత్త రికార్డును తమ పేరిట లిఖించుకుంది. టెస్టు చరిత్రలోనే తొలి ఇన్నింగ్స్‌లో 550 పరుగులకు పైగా చేసినప్పటికీ, ఆ మ్యాచ్‌లో ఇన్నింగ్స్ తేడాతో ఓడిపోయిన తొలి జట్టుగా పాక్ నిలిచింది. 147 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి. పాకిస్తాన్ కంటే ముందు ఏ జట్టూ కూడా మొదటి ఇన్నింగ్స్‌లో అంత భారీ స్కోర్ సాధించి ఆ మ్యాచ్‌ను కోల్పోలేదు. అదే విధంగా గత 40 నెలలుగా పాకిస్థాన్ కనీసం ఒక్క టెస్టు మ్యాచ్‌లో కూడా గెలవలేదు. చివరిగా 2021లో రావల్పిండి వేదికగా దక్షిణాఫ్రికాపై టెస్టు మ్యాచ్ విజయాన్ని పాక్ నమోదు చేసింది. అప్పటి నుండి 11 మ్యాచ్‌లు ఆడిన పాక్ జట్టు 2 డ్రాలు, 9 ఓటములతో ఘోరంగా విఫలమైంది. అంతేకాకుండా ఈ ఓటమితో వరల్డ్ టెస్టు క్రికెట్ పాయింట్ల పట్టికలో పాకిస్థాన్ చివరి స్థానానికి పడిపోయింది.

## ఆర్కిటిక్ ఓపెన్ వరల్డ్ టూర్ టోర్నీలో.. భారత్ బ్యాడ్మింటన్ స్టార్లు ఓటమి



**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్ తర్వాత బరిలోకి దిగిన తొలి టోర్నమెంట్‌లో భారత్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఓటమిపాలయ్యారు. భారత్ స్టార్ లక్ష్య సేన్‌తో పాటు, కిరణ్‌జార్జి, మాళవిక, ఉన్నతి హుడా, ఆద్యా-సతీశ్ కుమార్, రుతూపర్ణ-శ్వేతాపర్ణ ద్వయం పరాజయం చెందారు. ఆర్కిటిక్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-500 టోర్నమెంట్‌లో లక్ష్యసేన్ ప్రిక్వార్టర్ ఫైనల్లో వెనుదిరిగాడు. తొలి రౌండ్‌లో ప్రత్యర్థి డెన్మార్క్‌కు చెందిన రస్‌ముస్ గేమ్కే నుండి వాకోవర్ దొరకడంతో పాటు, లక్ష్యసేన్ నేరుగా ప్రికార్వర్టర్ ఫైనల్లో బరిలోకి దిగాడు. ఏడో సీడ్, చైనీస్ తైపీకి చెందిన చౌ టియెన్ చెన్‌తో జరిగిన పురుషుల సింగిల్స్ ప్రికార్వర్టర్ ఫైనల్లో లక్ష్యసేన్ 21-19, 18-21, 15-21తో ఓడిపోయాడు. మరో భారత్ ప్లేయర్ కిరణ్ జార్జి కథ కూడా ముగిసింది. ఐదో సీడ్, ఇండోనేషియాకు చెందిన జోనాథన్ క్రిస్టీతో జరిగిన మ్యాచ్‌లో కిరణ్ జార్జి 17-21, 8-21తో ఓటమి చవి చూశాడు

# విండీస్ మహిళల ఘన విజయం



## బెంబేలెత్తిన బంగ్లాదేశ్ టీమ్

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్ మహిళల ఆల్ రౌండ్ ప్రదర్శనకు బంగ్లాదేశ్ బెంబేలెత్తిపోయింది. దీంతో టి20 ప్రపంచ కప్‌లో భాగంగా దుబాయ్‌లో జరిగిన గ్రూప్ బి లీగ్ మ్యాచ్‌లో మాజీ ఛాంపియన్ వెస్టిండీస్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ నెగ్గిన కరీబియన్ జట్టు బౌలింగ్ ఎంచుకోగా, ముందుగా బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 103 పరుగులు చేసింది. కెప్టెన్ నిగర్ సుల్తానా 39 పరుగులు, 4 ఫోర్లు మాత్రమే చేసి రాణించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ స్పిన్నర్ కరిష్మా రమ్‌హరక్ (4-0-17-4) ఉచ్చులో బంగ్లా బ్యాటర్లంతా కుదేలయ్యారు.

అఫీ ప్లెచర్ 2 వికెట్లు తీసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన వెస్టిండీస్ 12.5 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 104 పరుగులు చేసి గెలుపొందింది. కెప్టెన్, ఓపెనర్ హెలీ మాథ్యూస్ 22 బంతోల్లో 34 పరుగులు, 6 ఫోర్లు, స్టెఫానీ టేలర్ 29 బంతుల్లో 27 పరుగులు చేసి తొలి వికెట్‌కు 7.3 ఓవర్లలో 52 పరుగులు జోడించి శుభారంభమిచ్చారు.

షెర్మయిన్ 16 బంతుల్లో 21 పరుగులు, డియాండ్రా డాటిన్ 7 బంతుల్లో 19 పరుగులతో నాటౌట్‌గాను మిగిలిన పనిని పూర్తి చేశారు. బాంగ్లా బౌలర్లలో నహీదా అక్తర్, మారుఫా అక్తర్ చెరో వికెట్ తీశారు.

### ఏసియన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో
# భారత్‌కు కాంస్యం



**న్యూఢిల్లీ:** ఏషియన్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ పురుషుల జట్టు కాంస్య పతకం దక్కించుకుంది. సెమీ ఫైనల్స్‌లో భారత్ 0-3 తేడాతో చైనీస్ తైపీ చేతిలో ఓటమిపాలైంది. ఆఖరి వరకు ఆసక్తికరంగా సాగిన పోరులో దిగ్గజ టేబుల్ టెన్నిస్ ఆటగాడు కమల్ 7-11, 10-12, 9-11తో ప్రపంచ నంబర్ 7 లిన్ యున్ జుపై ఓటమిచవి చూశాడు. ఆ తర్వాత జరిగిన గేమ్‌లో మానవ్ థక్కర్ 9-11, 11-8, 3-11, 11-13తో కావో చెంగ్ జుయిపై ఓడాడు. మూడో రౌండ్‌లో హర్మీత్ దేశాయ్ 6-11, 9-11, 7-11తో హువాం గ్ యన్ చెంగ్‌పై పరాజయంతో చైనీస్ తైపీ విజయం ఖరారైంది. ప్రతిష్టాత్మక టోర్నీలో భారత్ పురుషులు మహిళల జట్ల ప్రదర్శన పట్ల జాతీయ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది.

# టిక్‌టాక్‌లో లేఆఫ్‌లు..

**ముంబై, అక్టోబరు 11:** మొన్నటివరకు మాంద్యం భయాలతో లేఆఫ్‌లు ప్రకటించిన సంస్థలు ఇప్పుడు ఏఐను కారణంగా చూపి ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్నాయి. తాజాగా ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్‌టాక్ పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగించింది. ఏఐ సాంకేతికతను అందిపుచ్చు కోవడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది. మలేషియాతో పాటు ప్రపంచవ్యాప్తంగా తన సంస్థలో పనిచేస్తున్న 700 మందికిపైగా ఉద్యోగులను ఇంటికి పంపింది. ఇప్పటికే చాలా మందికి లేఆఫ్‌లకు సంబంధించిన ఇ-మెయిల్స్ అందినట్లు తెలుస్తోంది. ఉద్యోగులకు ఉద్వాసన పలికిన విషయాన్ని టిక్‌టాక్ ధృవీకరించింది. అయితే ఎంతమందిని తొలగించిందనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. కంపెనీ తన వ్యూహాత్మక చర్యలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. కంటెంట్ మోడరేషన్ కోసం గ్లోబల్ ఆపరేషన్ మోడల్‌ను బలోపేతం చేయడానికి చేపడుతున్న



ప్రక్రియలో భాగంగా ఈ నిర్ణయం కూడా ఒకటని టిక్‌టాక్ ప్రతినిధి తెలిపారు. ఈయేడాది మేలో ప్రపంచవ్యాప్తంగా ఉన్నవారిలో వెయ్యి మందికిపైగా ఉద్యోగులను టిక్‌టాక్ ఇంటికి పంపింది. కంటెంట్, మార్కెటింగ్ విభాగాల్లోనే ఈ తొలగింపులు జరిగాయి. త్వరలోనే మరో రౌండ్ ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ ఉన్నట్లు తెలిసింది. మరోవైపు టిక్‌టాక్ మాతృసంస్థ బైట్ డ్యాన్స్ ప్రపంచ వ్యాప్తంగా 200 కంటే ఎక్కువ నగరాల్లో 1,10,000 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు.

# టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా నోయల్ టాటా..

**ముంబై, అక్టోబరు 11:** టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా నోయల్ టాటా నియమితులయ్యారు. రతన్ టాటా తుదిశ్వాస విడిచిన నేపథ్యంలో ఆయన వారసుడిగా నోయల్ టాటాను ఎంపిక చేస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఈయన రతన్ టాటాకు వరుసకు సోదరుడు అవుతారు. సవతి తల్లి సిమోన్ టాటా కుమారుడు. ఆయన ఇప్పటికే టాటా గ్రూపులోని పలు కంపెనీల్లో వివిధ కీలక హోదాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ట్రెంట్, వోల్టాస్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్, టాటా ఇంటర్నేషనల్ కంపెనీలకు చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. టాటా స్టీల్, టైటాన్‌కు వైస్ చైర్మన్‌గానూ ఉన్నారు. శ్రీ రతన్ టాటా ట్రస్ట్ బోర్డులోనూ నోయల్ సభ్యుడిగా ఉన్నారు. టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌లో టాటా ట్రస్ట్స్‌కే అత్యధికంగా 66శాతం వాటా ఉంది. అందువల్ల టాటా ట్రస్ట్స్‌కు చైర్మన్ హోదాలో ఉన్న వ్యక్తి. గ్రూపు కంపెనీల కార్యకలాపాలు, వృద్ధి నిర్ణయాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఇప్పటివరకు టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా రతన్ టాటా ఉన్నారు. ఆయన మరణంతో టాటా ట్రస్ట్స్ చైర్మన్ పదవి ఖాళీ అయ్యింది. ఇప్పుడు ఈ బాధ్యతలను నోయల్ టాటాకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ పదవి విషయంలో తొలుత వేర్వేరు పేర్లు వినిపించినప్పటికీ నోయల్ టాటాకే పగ్గాలు అప్పగించడం విశేషం.



## కనిష్ట స్థాయికి రూపాయి విలువ

**ముంబై, అక్టోబరు 11:** దేశీయ కరెన్సీ రూపాయి విలువ జీవనకాల కనిష్ట స్థాయికి చేరింది. డాలరుతో రూపాయి మారకం విలువ శుక్రవారం తొలిసారి 84 స్థాయికి చేరింది. పెరుగుతున్న క్రూడాయిల్ ధరలు, ఈక్విటీ మార్కెట్ నుంచి విదేశీ ఇన్వెస్టర్లు తమ నిధులు తరలిస్తుండడం రూపాయి విలువపై ఒత్తిడి పెరుగుతోంది. దీంతో శుక్రవారం ఆల్‌టైమ్ కనిష్ట స్థాయి అయిన 84.05 స్థాయికి చేరింది. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ముడి చమురు ధరలు గరిష్ట స్థాయికి చేరాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 70 డాలర్ల స్థాయి నుంచి ఇటీవల కాలంలో దాదాపు 10శాతం మేర పెరిగింది. దీనికి తోడు అమెరికాలో వెలువడిన సిపిఐ డేటా కూడా మరో కారణంగా నిలిచింది. ఆశించిన స్థాయి కంటే అధికంగా నమోదు అవ్వడంతో ఫెడ్ వడ్డీ రేట్ల కోతపై నీలినీడలు కమ్ముకొన్నాయి. డిసెంబర్ నెలలో మరో 25 లేదా 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ కోత ఉండొచ్చన్న అంచనాలు క్షీణించాయి. దీనికి తోడు గడచిన కొన్ని రోజులుగా ఈక్విటీ మార్కెట్‌లో విదేశీ ఇన్వెస్టర్లు విక్రేతలుగా నిలుస్తుండడమూ మరో కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు.



# 42% పడిపోయిన ఇళ్ల అమ్మకాలు..

## వాణిజ్యం

**ముంబై, అక్టోబరు 11:** ప్రస్తుతం దేశంలోని కీలక మెట్రో నగరాల్లో రియాల్టీ బూమ్ తగ్గినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా 8 పట్టణాల్లో సగటున 5శాతం మేర విక్రయాలు తగ్గాయి. ఎనిమిది పట్టణాల్లో 96,544 యూనిట్ల విక్రయాలు జరిగినట్లు ఒక నివేదిక వెల్లడించింది. అయితే క్రితం యేడాది ఇదే కాలంలో విక్రయాలు లక్ష యూనిట్లకు పైగానే నమోదయ్యాయి. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ అమ్మకాలతో పాటు కొత్త ప్రాజెక్టుల లాంచ్ భారీగా క్షీణించాయని తాజా నివేదికల ప్రకారం వెల్లడైంది. వాస్తవానికి రెండవ త్రైమాసిక సమయంలో హైదరాబాద్‌లో కొత్త లాంచ్‌లు 54శాతం క్షీణించాయని వెల్లడైంది. ఈక్రమంలోనగరంలో ఇళ్ల అమ్మకాలు 42శాతం తగ్గాయని నివేదించింది. వాస్తవానికి దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో ఇది అత్యధిక క్షీణతగా చెప్పుకోవచ్చు. గత యేడాది ఇదే త్రైమాసిక సమయంలో హైదరాబాద్‌లో 25,370 కొత్త హౌసింగ్ లాంచ్‌లు నమోదు కాగా, ఈ యేడాది ఇది 11,601కి తగ్గినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇదే క్రమంలో అమ్మకాల గణాంకాలను పరిశీలిస్తే జులై-సెప్టెంబర్ మధ్య కాలంలో గత యేడాది 20,658 యూనిట్లు విక్రయించగా, ప్రస్తుత సంవత్సరం ఇదే కాలంలో అమ్మకాలు 12,082 యూనిట్లకు పడి పోయింది. ఈ పరిస్థితులకు అధిక సరఫరా, పెరిగిన ధరలతో పాటు వేగంగా నగరంలో జరుగుతున్న హైడ్రా కూల్చివేతలే కారణాలుగా రియాల్టీ నిపుణులు చెబుతున్నారు. ప్రధానంగా విపరీతంగా పెరిగిన కొత్త యూనిట్ల సరఫరా, వ్యాపారం మందగమనానికి దారితీసిందని కూడా వెల్లడించింది.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్ర వారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేశాయి. రెండవ త్రైమా సిక ఫలితాల్లో అంచనాలు అందు కోక పోవడంతో టిసిఎస్ షేర్లు 1.93శాతం నష్టంతో రూ.4,146 వద్ద ముగి సాయి. టాటా ట్రస్ట్ చైర్మన్‌గా నోయల్ టాటా నియా మకం నేపథ్యంలో ట్రెంట్ షేర్లు మూడు శాతం మేర రాణించి రూ.8,231 వద్ద స్థిరపడ్డాయి ఉదయం సెన్సెక్స్ 81,478.49 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. కాసేప టికి స్వల్ప లాభాల్లోకి వచ్చినప్పటికీ, తర్వాత నష్టాల్లోకి జారుకుంది. చివరికి సెన్సెక్స్ 230.05 పాయింట్ల నష్టంతో 81,381.36 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 34.20 పాయింట్ల నష్టంతో 24,964.25 పాయింట్ల వద్ద నిలిచింది.

డాలరుతోమారకంలో రూపాయి విలువ జీవనకాల కనిష్ట స్థాయి అయిన రూ.84.07 డాలర్లకు చేరింది. టిసిఎస్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐ సిఐ బ్యాంకు, మారుతి సుజుకి, పవర్ గ్రిడ్ కార్పొ రేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిశాయి. హెచ్‌సి ఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, జెఎస్ డబ్ల్యూ స్టీల్, హిందుస్థాన్ యూని లీవర్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంత ర్జాతీయ మార్కెట్లలోబ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర78.95 డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.